

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

భవిష్యత్ అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాల కోసం సద్వినియోగం చేసుకోవాల్సిన సహజ వనరుల్ని అవినీతి, అక్రమాస్తుల సంపాదన కోసం వైసీపీ ప్రభుత్వం చేసిన ప్రకృతి విధ్వంసం క్షమించరానిది. ల్యాండ్, శాండ్, వైన్,మైన్, గంజాయి, రెడ్ శాండిల్ మాఫియాలతో రాష్ట్ర సంపద రూ.3.56 లక్షల కోట్లు దోచుకుని భవిష్యత్ తరాలకు జగన్ రెడ్డి సహజ వనరుల్ని దూరం చేశారు. అధికారంలోకి వచ్చాక ఈ నాలుగున్నరేళ్లలో జరిగిన ప్రకృతి వినాశనం, సంపద ధ్వంసంపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. - నారా చంద్రబాబునాయుడు

స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్‌పై విచారణ నేటికి వాయిదా 2

శుద్ధ తిరుమల అంటే ఎర్రచందనం చెట్లు లేకుండా చేయటమా: బుచ్చి రాంప్రసాద్ 4

జగన్ పాలనలో దళితులపై పరాకాష్టకు చేరిన వేధింపులు: ఎంఎస్ రాజు 5

## పరిమిత ఓవర్ల క్రికెట్ రారాజు..

# కింగ్ కోహ్లీ



- సచిన్ రికార్డు బద్దలు
- 50 వన్డే సెంచరీలతో సరికొత్త రికార్డు
- వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగుల రికార్డ్ కూడా సొంతం

6

## పుష్కరం తర్వాత

# వరల్డ్ కప్ ఫైనల్‌కు భారత్



- న్యూజిలాండ్‌పై ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో 70 పరుగుల తేడాతో విజయం
- వన్డేల్లో 50 సెంచరీ చేసిన విరాట్ కోహ్లీ
- 7 వికెట్లు తీసిన షమీ
- వరుస మ్యాచ్‌ల్లో సెంచరీలు కొట్టిన శ్రేయస్ అయ్యర్
- మిచ్చెల్ వీరోచిత పోరాటం వృథా

7

## పులివెందుల్లో కదులుతున్న

# జగన్ పునాదులు: లోకేష్

- రోజుకో టీడీపీ ఇన్‌చార్జి అరెస్టు జగన్ భయానికి నిదర్శనం
- అక్రమ కేసులపై కాదు... సొంత ఊళ్లో ఎండుతున్న పంటలకు నీళ్లివ్వడంపై సీఎం దృష్టిపెట్టాలి
- పోలీసుల అండ లేకపోతే రాష్ట్రంలో వైసీపీ కనిపించదు
- కళ్ల ముందు కనిపిస్తున్న ఓటమితో జగన్‌లో ఫ్రస్టేషన్

2



## చంద్రబాబు ఆరోగ్యంపై

# హైకోర్టుకు నివేదిక

- ఐదు వారాలు కంట్లో చుక్కల మందు వేసుకోవాలి
- క్రమం తప్పకుండా కంటి పరీక్షలు అవసరం
- గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయి
- మధుమేహాన్ని అదుపులో ఉంచి.. జాగ్రత్తలు పాటించాలి



అమరావతి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరోగ్య సమాచారంపై న్యాయ వాదులు ఏపీ హైకోర్టుకు నివేదికను సమర్పించారు. చంద్రబాబుకు వైద్యులు చేసిన కంటి ఆపరేషన్, హెల్త్ కండిషన్ వివరాలను హైకోర్టుకు లాయర్లు తెలిపారు. వైద్యుల సూచనల నివేదికను మెమో ద్వారా కోర్టుకు లాయర్లు ఇచ్చారు.

- మిగతా 2లో..

## అధికారం కోల్పోగానే

# జగన్‌రెడ్డి రాష్ట్రం విడిచి పారిపోతాడు

### చట్టవిరుద్ధంగా పనిచేస్తున్న కొందరు పోలీసు అధికారులు ఎక్కడికి వెళ్తారు: బొండా

- తప్పుచేసిన ప్రతి పోలీస్ అధికారి టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే కోర్టుబోనులో నిలబడి, శిక్ష అనుభవించక తప్పదు
- 10 నెలల క్రితం పెట్టిన తప్పుడు కేసులో ఇప్పుడు బీటెక్ రవిని అరెస్ట్ చేయడం జగన్‌రెడ్డి ఓటమి భయానికి నిదర్శనం
- జగన్‌రెడ్డి తన నాలుగున్నరేళ్ల పాలనంతా రాజకీయ కక్షసాధింపులతోనే సరిపెట్టాడు



3

## పేదల ఇళ్లకై ఉద్యమించిన

# ఎమ్మెల్యే నిమ్మల అరెస్ట్

- మాజీ ఎమ్మెల్సీ అంగర కూడా..
- పోలీసులు, లబ్ధిదారులు మధ్య తోపులాట, వాగ్వాదం
- టిడ్కో గృహాల ఉద్యమంలో ఫలించిన ఎమ్మెల్యే నిమ్మల వ్యూహం

3

## నాలుగున్నరేళ్లలో సాగునీటి, వ్యవసాయ రంగాల్ని ముంచేసి..

# రైతుల గొంతు కోసిన కసాయి జగన్మోసపు రెడ్డి: దేవినేని

- టీడీపీ ప్రభుత్వంలో పాలనామోదం పొంది, నిర్మాణం ప్రారంభమైన సాగునీటి ప్రాజెక్టుల్ని చంద్రబాబుకి పేరొస్తుందన్న దుగ్ధతో ఆపేశాడు
- ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నాడు
- డీబీటీ స్కీమ్ ద్వారా లక్షలకోట్లు ప్రజలకు ఇచ్చానంటున్న జగన్‌రెడ్డి.. వాస్తవాలతో శ్వేతపత్రం విడుదల చేయగలడా?

4



# పులివెందుల్లో కదులుతున్న జగన్ పునాదులు: లోకేష్

- రోజుకో టీడీపీ ఇన్‌చార్జి అరెస్టు జగన్ భయానికి నిదర్శనం
- అక్రమ కేసులపై కాదు... సొంత ఊళ్లో ఎండుతున్న పంటలకు నీళ్లివ్వడంపై సీఎం దృష్టిపెట్టాలి
- పోలీసుల అండ లేకపోతే రాష్ట్రంలో వైసీపీ కనిపించదు
- కళ్ల ముందు కనిపిస్తున్న ఓటమితో జగన్‌లో ఫ్రస్టేషన్

అమరావతి: సీఎం జగన్‌కు కళ్ల ముందు తన దారుణ ఓటమి కనిపిస్తోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.జగన్ ప్రజా విశ్వాసం కోల్పోయాడని... చివరికి సొంత నియోజకవర్గం పులివెందులలో కూడా ప్రజలు అసంతృప్తితో ఉన్నారని లోకేష్ అన్నారు. కడప జిల్లాలో, పులివెందులలో జగన్ పునాదులు కదులుతున్నాయని... ఈ ఫ్రస్టేషన్లోనే జగన్ అక్రమ కేసులతో టీడీపీ నేతలను అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు.కడపజిల్లాలో ప్రొద్దుటూరు ఇన్‌చార్జి ప్రవీణ్ కుమార్‌రెడ్డి, పులివెందుల ఇన్‌చార్జి బీటెక్ రవిల అరెస్టుతోనే ప్రతిపక్షం అంటే జగన్ ఎంతగా భయపడుతున్నాడో అర్థం అవుతుందన్నారు. పులి వెందులలో టీడీపీ స్పీడు పెరగడంతో తనమార్కు అక్రమ కేసులతో భయపెట్టే చర్యలకు దిగాడని విమర్శించారు. రాష్ట్రంలో రోజుకో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి అరెస్టు జగన్‌లో మొదలైన అలజడికి నిదర్శ నం అని లోకేష్ అన్నారు. కడప జిల్లాలో, పులివెందులలో తీవ్ర వర్షాభావంతో రైతులు బాధలు పడుతుంటే... వారి సమస్యపై దృష్టిపెట్టని సీఎం... ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులే తనకు ప్రాధాన్యం అన్నట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సీఎం గా ఉండి సొంత నియోజకవర్గ రైతుల సమస్యలు తీర్చలేని జగన్... చివరికి పులివెందుల ప్రజల నమ్మకాన్ని కూడా కోల్పోయారని లోకేష్ అన్నారు. ప్రతిపక్ష నేతల కేసులపై రివ్యూలు పెట్టి మరీ అరెస్టులు చేయిస్తున్న జగన్... ముందు రైతాంగ సమస్యలపై దృష్టిపెట్టాలని సూచించారు.ఏ సీఎం అయినా సొంత జిల్లాలో తానుచేసిన అభివృద్ధిపనుల గురించో... కట్టిన ప్రాజెక్టుల గురించో... తెచ్చిన కంపెనీల గురించో చెప్పుకుంటారు.

కానీ జగన్ మాత్రం ఏ నియోజకవర్గంలో ఎన్ని అక్రమ కేసులు పెట్టానో మాత్రమే చెప్పుకోగలడు. ఎందుకంటే అతను సొంత జిల్లాకు కూడా ఏమీ చేయలేక పోయాడు అని లోకేష్ మండి పడ్డారు. తన సైకో చర్యలతో తనపార్టీకి తానే జగన్ రాజకీయ సమాధి కట్టుకున్నారని... ఈ అక్రమ కేసులు, బెదిరింపు రాజకీయాలు వైసీపీని బతికించలేవని లోకేష్ అన్నా రు. అక్రమ పద్ధతుల్లో సహకరిస్తున్న పోలీసులు లేకపోతే... రాష్ట్రంలో వైసీపీని పార్టీయే లేదన్నారు. జగన్ పెట్టే ప్రతి కేసు ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతి రేకత పెంచుతుంది తప్ప... ప్రజల పక్షాన తమ పోరాటాన్ని ఆపలేదని లోకేష్ స్పష్టం చేశారు.

## జీవోలను ఆన్ లైన్‌లో పెట్టకపోవడంతో ఆంతర్యం ఏమిటి?

- ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించిన న్యాయమూర్తి
- విచారణ 22కి వాయిదా

అమరావతి: ప్రభుత్వ జీవోలు ఆన్‌లైన్ లో పెట్టకపోవడంపై దాఖలైన పిటిషన్ పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. జీవోలను ఆన్ లైన్‌లో పెట్టకపోవడంతో ఆంతర్యం ఏంటని ప్రభుత్వ న్యాయవాదిని న్యాయమూర్తి ప్రశ్నించారు.కొన్ని జీవోలను మాత్రమే ఆన్‌లైన్‌లో పెట్టడం లేదని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. అయితే 70శాతం జీవోలను ఆన్ లైన్‌లో పెట్టడం లేదని న్యాయమూర్తి దృష్టికి పిటిషనర్ తరఫు న్యాయవాదులు ఉమేశ్‌చంద్ర, వై.బాలాజీ తీసుకువచ్చారు. దీనిపై వచ్చే బుధవారం(22వ తేదీ) విచారణ చేపడతామన్న న్యాయమూర్తి చెబుతూ విచారణ వాయిదా వేశారు.

## అక్రమ కేసులతో జగన్ క్షుద్ర రాజకీయం

### వైఎస్ ఆత్మ కూడా క్షోభిస్తుంది: సోమిరెడ్డి



అమరావతి: అక్రమ కేసులతో జగన్ చేస్తున్న క్షుద్ర రాజకీయానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆత్మ కూడా క్షోభిస్తుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. ఏపీ చరిత్రలో ఇప్పటి వరకు ఇంత నీచమైన రాజకీయాలు ఎవరూ చేయలేదు. రోజుకో అరెస్టుతో జగన్‌రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడు. రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు... ప్రతి పక్షాలతో రాజకీయంగానే పోరాడారు తప్ప...తప్పుడు కేసులతో వేధించలేదు. నేడు పులివెందుల ప్రజల్లో కూడా జగన్ రెడ్డిపై వ్యతిరేకత మొదలైంది. కడప జిల్లాలో టీడీపీ ఇన్‌చార్జులు ప్రవీణ్ రెడ్డి, బీటెక్ రవి అరెస్టులు జగన్ పిరికితనానికి అద్దంపడుతున్నాయని సోమిరెడ్డి ట్వీట్ చేశారు.

# స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్‌పై విచారణ నేటికి వాయిదా




అమరావతి: స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్ పై విచారణ ఈ నెల 16 (గురువారానికి)వ తేదీకి వాయిదా పడింది. సీఐడీ తరపున ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. మిగిలిన వాదనలు గురువారం మధ్యాహ్నం 2.30 గంటలకు వింటామంటూ విచారణను హైకోర్టు వాయిదా వేసింది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై బుధవారం ఉదయం హైకోర్టులో విచారణ జరిగింది. అయితే ఈ కేసులో అదనపు అఫిడవిట్ దాఖలు చేస్తామని కోర్టును సీఐడీ తరపు న్యాయవాది కోరారు. దీంతో, విచారణను హైకోర్టు మధ్యాహ్నానికి వాయిదా వేసింది. మధ్యాహ్నం 2.15 గంటల తర్వాత తదుపరి విచారణను చేపడతామని చెప్పింది. మధ్యాహ్నం కూడా వాదనలు పూర్తి కాకపోవడంతో విచారణ వాయిదా వేశారు.

### మాజీమంత్రి కొల్లు ముందస్తు బెయిల్‌పై విచారణ నేటికి వాయిదా

మద్యం కేసులో మాజీ మంత్రి, తెదేపా సీనియర్ నేత కొల్లు రవీంద్ర దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. విచారణను ఈ నెల 16కు వాయిదా వేస్తున్నట్లు ఉన్నత న్యాయస్థానం వెల్లడించింది. గత ప్రభుత్వ హయాంలో మద్యం కంపెనీలకు అనుచిత లబ్ధి చేకూరేలా నిర్ణయం తీసుకున్నారన్న ఆరోపణలతో... సీఐడీ అధికారులు కొల్లు రవీంద్రపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరుతూ... కొల్లు రవీంద్ర బుధవారం హైకోర్టులో పిటిషన్ వేశారు. దురుద్దేశ పూర్వకంగానే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తమపై తప్పుడు కేసులు పెడుతోందని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

### అసైన్డ్ భూములపై విచారణ రెండు వారాలు వాయిదా

అమరావతి అసైన్డ్ భూముల కుంభకోణంపై దాఖలైన 9 పిటిషన్లపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. మాజీమంత్రి నారాయణతో పాటు మరికొంత మంది దాఖలుచేసిన 9 క్వాష్, ముందస్తు బెయిల్ పిటిషన్లపై తదుపరి విచారణ హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.

### బండారు సతీమణి పిటిషన్‌పై విచారణ 27కి వాయిదా

మాజీ మంత్రి బండారు సత్యనారాయణ సతీమణి పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. తన భర్తను పోలీసులు అక్రమంగా నిర్బంధించారని బండారు సతీమణి హై కోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. సీసీ టీవీ ఫుటేజ్ కోర్టుకు సమర్పించడానికి పోలీసులు సమయం కోరటంతో హైకోర్టు విచారణ ఈనెల 27కి వాయిదా వేసింది.

## నా ఎస్సీలు అంటూనే.. రోజుకొక ఎస్సీ ప్రాణాలు తీయిస్తున్న జగన్!

### పోలీసుల వేధింపులకు దళిత యువకుడు మహేంద్ర బలవన్మరణం బాధాకరం: లోకేష్

అమరావతి: నా ఎస్సీలు అంటూనే జగన్ రోజుకొక ఎస్సీ ప్రాణాలు తీయిస్తున్నాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. దళిత ఎమ్మెల్యే నియోజకవర్గం, దళిత హెూం మంత్రి ఇలాఖాలో దళిత యువకుడు మహేంద్ర పోలీసులు వేధింపులు తాళలేక ఆత్మ హత్యకి పాల్పడటం రాష్ట్రంలో దళితులపై అధికార వైసీపీ సాగిస్తున్న దమనకాండకి మరో నిదర్శనమని విమర్శించారు. బాధితుడి పిన్ని,వైసీపీ జెడ్పీటీసీ విజయలక్ష్మి వైసీపీ పెద్దల్ని వేడుకున్నా కనికరించలేదు. మహేంద్రని కస్టడీలోకి తీసుకుని హింసించిన పోలీసులని విధులనుంచి తొలగించాలి. ఎస్సీలపై దాడులు అరికట్టాల్సిన ప్రభుత్వమే ప్రోత్సహిస్తుంటే..ఇంకో డాక్టర్ సుధాకర్,ఇంకోఓంప్రతాప్, మరో చీరాల కిరణ్‌కుమార్‌లాగే దళితులు బలవు తూనే ఉంటారని బుధవారం ఒకప్రకటనలో లోకేష్ పేర్కొన్నారు.

# చంద్రబాబు ఆరోగ్యంపై హైకోర్టుకు నివేదిక

(మొదటి పేజీ తరువాయి)

నివేదికలో ఏం చెప్పారంటే.. కుడి కంటికి వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించారు. చంద్రబాబు అనారోగ్యం నుంచి కోలుకు నేందుకు మందులు వాడాలి. ఐదు వారాలపాటు వైద్యులు ఐ చెకప్ కోసం షెడ్యూల్ ఇచ్చారు. కంటికి ఐదు వారాల పాటు ఇన్‌ట్రా ఆక్యులర్ ప్రెజర్ చెక్ చేసుకోవాలి. ఐదు వారాల పాటు చంద్రబాబు కంట్లో చుక్కల మందులు వేసుకోవాలి. గుండె సంబంధిత సమస్యతో చంద్రబాబు బాధపడుతున్నారు. గుండె పరిమాణంపెరిగింది. గుండెకు రక్తం సరఫరా చేసే రక్తనాళాల్లో సమస్యలున్నాయి. చంద్రబాబుకు తగినంత విశ్రాంతి అవసరం. మధుమేహన్ని అదుపులో ఉంచి.. జాగ్రత్తలు పాటించాలి. స్కిన్ ఎలర్జీకి సంబంధించి కూడా చంద్రబాబు తగిన జాగ్రత్తలు తీసు కోవాలి.బాబుకు ఎలర్జీ పెరిగిందని కూడా వైద్యులు పేర్కొన్నారు. చంద్రబాబు కాన్వాయ్‌లో,24గంటలపాటు అంబులెన్స్‌లో ట్రెయి న్డ్ డాక్టర్ ఉండాలని వైద్యులు సూచించారని న్యాయవాదులు నివేదికలో తెలిపారు.

### దస్తగిరి పిటిషన్‌పై విచారణ 20కి వాయిదా

హైదారాబాద్: మాజీ ఎంపీ వివేకా హత్యకేసులో నిందితుల జాబితా నుండి తన పేరు తొలగించాలంటూ అప్రూవర్‌గా మారిన దస్తగిరి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సీబీఐ కోర్టు ఈనెల 20కి వాయిదా వేసింది. వివేకా హత్యకేసులో నిందితుల జాబితా నుంచి తనను తొలగించి, సాక్షిగా పరిగణించాలని కోర్టును దస్తగిరి కోరారు. వాదనలకు దస్తగిరి తరఫు అడ్వొకేట్ సమయం కోరటంతో తదుపరి విచారణను సీబీఐ కోర్టు ఈనెల 20కి వాయిదా వేసింది.

# జగన్ ఎందుకు వద్దో చెప్పేందుకు ఈ ఫొటో చాలు!

**ఎక్స్ వేదికగా గంటా చురకలు**

విశాఖ: వై నాట్ 175, వై ఏపీ నీడ్స్ జగన్, నువ్వే మా నమ్మకం జగనన్న... అంటూ వైసీపీ ప్రచార స్లొగన్స్ తో ప్రజల ముందుకెళ్తుంటే టీడీపీ ముఖ్యనేత, విశాఖ నార్త్ టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు తన సోషల్ మీడియాలో జగన్‌ను ఉద్దేశించి ఓ ఆసక్తికరమైన పోస్ట్ షేర్ చేశారు. ఏపీ హేట్స్ జగన్.., వద్దు వద్దు ఈ జగన్, మళ్ళీ మాకొద్దు ఈ జగన్.. అని ప్రజలు ఎందుకంటున్నారో ఇప్పటికైనా అర్థమైందా జగన్ అంటూ తన ఎక్స్ మాధ్యమంలో వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి జగన్ చేసిన విధ్వంసాన్ని ఒక్క ఫొటోతోనే ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు.



చైతన్యరథం

# అధికారం కోల్పోగానే జగన్‌రెడ్డి రాష్ట్రం విడిచి పారిపోతాడు

## చట్టవిరుద్ధంగా పనిచేస్తున్న కొందరు పోలీసు అధికారులు ఎక్కడికి వెళ్తారు: బొండా

- తప్పుచేసిన ప్రతి పోలీస్ అధికారి టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే కోర్టుబోనులో నిలబడి, శిక్ష అనుభవించక తప్పదు
- 10 నెలల క్రితం పెట్టిన తప్పుడు కేసులో ఇప్పుడు బీటెక్ రవిని అరెస్ట్ చేయడం జగన్‌రెడ్డి ఓటమి భయానికి నిదర్శనం
- ప్రజలు, ప్రతిపక్షాలు, మీడియాపై కక్షసాధింపుల కోసమేనా జగన్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇచ్చింది?
- జగన్‌రెడ్డి తన నాలుగున్నరేళ్ల పాలనంతా రాజకీయ కక్షసాధింపులతోనే సరిపెట్టాడు



అమరావతి: ఓటమి భయంతోనే జగన్‌రెడ్డి తప్పుడు కేసులు, అక్రమ అరెస్టుల్ని నమ్ముకున్నాడని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. నాలుగున్నరేళ్ల పాలనా కాలాన్ని కేవలం రాజకీయ కక్షసాధింపులకే వెచ్చించిన ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతాడన్నారు. విజిలెన్స్, సీఐడీ, పోలీస్ విభాగాలను తన స్వార్థానికి, తన కక్ష సాధింపులకు వాడుకుంటూ, అభివృద్ధి సంక్షేమాలను పూర్తిగా విస్మరించాడని విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం విలేకరులతో బొండా మాట్లాడుతూ జగన్‌రెడ్డి పిచ్చిపట్టిన వాడిలా ప్రవర్తిస్తున్నాడనడానికి టీడీపీ నేతల అక్రమ అరెస్టులే నిదర్శనమన్నారు. 10నెలల క్రితం కేసుపెట్టడమేంటి... ఇప్పుడు కడపలో టీడీపీ నేత బీటెక్ రవిని అరెస్ట్ చేయడమేంటి? తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాల ప్రకారం నడుచుకుంటూ.. పాలకుల రాజకీయ కక్షసాధింపుల కోసం పనిచేస్తున్న ఏ అధికారిని.. ఏ విభాగాన్ని వదిలిపెట్టం. తప్పుడు పనులు చేసేవారికి సహకరిస్తూ తప్పుల మీద తప్పులు చేస్తున్న అధికారులందరూ కచ్చితంగా న్యాయస్థానాల్లో నిలబడతారు...జైళ్లలో శిక్ష అనుభవిస్తారు. ప్రలోభాలు.. పదవులు ఎరవేసి ఇప్పుడు అధికారులతో పనిచేయించుకుంటున్న జగన్‌రెడ్డి, అధికారం కోల్పోగానే రాష్ట్రం నుంచి పారిపోతాడు. అతని మాట విని రాజ్యాంగానికి విరుద్ధంగా..చట్ట వ్యతిరేకంగా పని చేసే అధికారులు ఎక్కడికి వెళ్తారు? చట్టాన్ని అతిక్రమించి జగన్‌రెడ్డి మెప్పుకోసం, అతను విసిరే ఎంగిలి మెతుకుల కోసం ఆశపడి హద్దులు మీరి పనిచేసే అధికారులు మాత్రం కచ్చితంగా భారీ మూల్యం చెల్లించుకుంటారు. జగన్‌రెడ్డి అధికారానికి..అక్రమ అరెస్టులకు టీడీపీ భయపడదు. తెలుగుదేశం నేతలమైన మేమంతా ఎప్పుడూ ప్రజలపక్షాన పోరాడుతూ... ప్రజల్లోనే ఉంటాం. తమ పోరాటాన్ని జగన్‌రెడ్డి తప్పుడు కేసులు, అక్రమఅరెస్ట్‌లతో అడ్డుకోలేడని బొండాస్పష్టం చేశారు.

టీడీపీ నేతల్లో జగన్‌రెడ్డి ఎవరిని వదిలిపెట్టాడు చెప్పండి? అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, యనమల రామకృష్ణుడు, కాలవ శ్రీనివాసులు, చినరాజప్ప, అయ్యన్నపాత్రుడు ఇలా అందరిపై తప్పుడు కేసులు పెట్టించాడు. సీఐడీ అధికారులు అర్ధరాత్రి గోడలుదూకి వెళ్లి మరీ అచ్చెన్నాయుడుని అరెస్ట్ చేశారు. ఈ విధంగా హద్దుదాటి వ్యవహరిస్తున్న ఏ పోలీస్ అధికారిని వదిలిపెట్టం. ఎస్సై నుంచి ఎస్పీ వరకు ఎవరినీ వదిలిపెట్టం. సీఐడీ అధికారులు..కొందరు పోలీస్‌అధికారులు జగన్‌రెడ్డి కిరాయి సైన్యంలా పనిచేస్తున్నారు. వైసీపీ మేనిఫెస్టోపై, జగన్‌రెడ్డి ఫోటోపై ప్రమాణం చేసి పోలీసులు విధుల్లో చేరారా.. లేక రాజ్యాంగంపై ప్రమాణం చేసి పోలీసులుగా చేరారా? సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పాడనో.. మరో రెడ్డి చెప్పాడనో ఇష్టానుసారం పనిచేస్తారా? తప్పుడు కేసుల్ని ఎలా ఎదుర్కోవాలో టీడీపీ నేతలకు తెలియదనుకుంటున్నారా? ఎంతమందిని ఇలా అరెస్ట్ చేస్తారని బొండా ప్రశ్నించారు.

### ఎన్నికలు ముగిసిన వెంటనే జగన్ రాష్ట్రం వదిలి పారిపోవడం ఖాయం

జగన్‌రెడ్డి సమయం అయిపోయింది. అతనికి ఇంక మిగిలింది మూడునెలలే అని గుర్తుంచుకోండి. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు ముగిసిన మరుక్షణం జగన్‌రెడ్డి పెట్టేబేడా సర్దుకొని తాడేపల్లి కొంపకు తాళమేసి రాష్ట్రం వదిలి పారిపోవడం ఖాయం. ఆ విషయం కొందరు పోలీసుఅధికారులు.. మరీ ముఖ్యంగా సీఐడీ విభాగం గుర్తుంచుకుంటే మంచిదని బొండా హితవు పలికారు.

### జగన్‌రెడ్డి ఎంతమందిని అడ్డుకుంటాడో చూస్తాం

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ సహా టీడీపీ ప్రధాన నేతలు రేపోమాపో కడపకు వెళ్లి బీటెక్ రవిని, ఆయన కుటుంబాన్ని పరామర్శిస్తారు. ప్రవీణ్‌కుమార్ రెడ్డిని, వారి కుటుంబాలను కూడా పరామర్శిస్తారు. ఎంతమందిని అడ్డుకుంటారో అడ్డుకోండి. ప్రజల్ని.. ప్రతిపక్షాలను.. మీడియాను భయపెట్టి, దొంగఓట్లతో ఎన్నికల్లో గెలవాలని జగన్‌రెడ్డి చూస్తున్నాడు. ఇలాంటి తప్పుడు కేసులు, అరెస్టులతో టీడీపీని అడ్డుకోలేడు. టీడీపీ సైన్యం 60 లక్షలకు పైగా ఉంది. మా కార్యకర్తలు అందరినీ అరెస్ట్ చేయిస్తావా జగన్‌రెడ్డి? ఈ ముఖ్యమంత్రి.. వైసీపీ వచ్చే ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని ఇప్పటికే అనేక సర్వేలు చెప్పాయని బొండా అన్నారు.

### జగన్ రెడ్డి కక్షసాధింపుల్లో పోలీసులు పావులుగా మారొద్దు

అవినీతి కేసుల్లో జగన్‌రెడ్డి అరెస్ట్ అయి 16నెలల జైల్లో ఉన్నాడు. అతను అవినీతి చేశాడని న్యాయస్థానాలు నమ్మాయి. రూ.43వేల కోట్ల జగన్‌రెడ్డి అక్రమార్జనను సీబీఐ ఈడీ నిగ్గుతేల్చాయి. అలాంటి వ్యక్తి సిగ్గులేకుండా అధికారం చేతిలో ఉందన్న అహంకారంతో ఏ తప్పూ చేయని చంద్రబాబునాయుడిని అన్యాయంగా 52రోజులు జైల్లో పెట్టాడు. న్యాయస్థానాలకు సమాధానం చెప్పలేక.. చివరకు మానాయకుడు తప్పు చేశాడని నిరూపించలేక ఈ జగన్‌రెడ్డి, అతని ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. రూ.300కోట్లు చంద్రబాబు తినేశాడని దుష్ప్రచారం చేయడం తప్ప.. ఆయన ఖాతాకు రూ.300లు వచ్చినట్టు కూడా నిరూపించలేకపోయాడు. లేని ఇన్నర్ రింగ్‌రోడ్‌పై కేసుపెట్టి దానిలో చంద్రబాబు, లోకేశ్‌ల పేరు చేర్చారు. ఫైబర్ నెట్.. మద్యం.. ఇసుక అంటూ రోజుకో తప్పుడు కేసు పెడుతున్నారు. జగన్‌రెడ్డికి ఊడిగం చేసే కొందరు మంత్రులు ఇంకా కేసులు పెడతాం అంటున్నారు. ఎన్ని కేసులు పెట్టినా మా వెంట్రుక కూడా పీకలేరని జగన్‌రెడ్డి అండ్ కో గుర్తుంచుకుంటే మంచిది. జగన్‌రెడ్డి పథకం ప్రకారం చేస్తున్న కుట్ర రాజకీయాల్లో పావులుగా మారి.. తమ జీవితాలు పాడుచేసుకోవద్దని కొందరు పోలీసు అధికారుల్ని హెచ్చరిస్తున్నాం. సెక్షన్ 307 సహా పలు సెక్షన్లు పెడుతున్న పోలీస్ అధికారులు కచ్చితంగా కోర్టలకు సమాధానం చెప్పాల్సిందే. అంగళ్లులో చంద్రబాబు నాయుడిపై హత్యాయత్నం చేసి.. తిరిగి ఆయనపైనే 307 కేసు పెడతారా? పెళ్లికి వెళ్లిన యనమల రామకృష్ణుడు, చినరాజప్పలపై హత్యాయత్నం కేసు పెడతారా? ప్రభుత్వాన్ని ప్రశ్నించిందని 70 ఏళ్ల ముసలావిడపై తప్పుడు కేసుపెడతారా? ఇదేనా జగన్‌రెడ్డి పాలన... ఇందుకేనా ఇతనికి ప్రజలు 151 సీట్లు ఇచ్చింది? రాష్ట్రంలో చట్టం.. లా అండ్ ఆర్డర్ అమల వుతున్నాయా? అసలు రూల్ ఆఫ్ లా అనేది ఎక్కడైనా అమలవుతుందా? చంద్రబాబునాయుడిపై... ఆయనకు మద్దతుగా నిలిచినవారిపై తప్పుడు కేసులు పెట్టించిన చిత్తూరు జిల్లా ఎస్పీ అసలు నిజమైన పోలీసు అధికారేనా? పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పిందే అక్కడ చట్టమా? ఏమనాలి ఇలాంటి వాళ్లని? మార్చి నెలలో జగన్‌రెడ్డి రాష్ట్రం వదిలిపోవడం... తాడేపల్లి ఆదేశాలు పాటించి తప్పు చేసిన పోలీస్ అధికారులు మూల్యం చెల్లించుకోవడం తథ్యం అని బొండా ఉమా హెచ్చరించారు.

# పేదల ఇళ్లకై ఉద్యమించిన ఎమ్మెల్యే నిమ్మల అరెస్ట్

- మాజీ ఎమ్మెల్సీ అంగర కూడా..
- పోలీసులు, లబ్ధిదారులు మధ్య తోపులాట, వాగ్వాదం
- టిడ్కో గృహాల ఉద్యమంలో ఫలించిన ఎమ్మెల్యే నిమ్మల వ్యూహం



పాలకొల్లు: పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు వ్యూహం ఫలించింది. టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు న్యాయం జరిగేందుకు ప్రభుత్వ కళ్ళు తెరిపిస్తామంటూ బుధవారం తలపెట్టిన పాలకొల్లు చూడు అనే నిరసన కార్యక్రమంలో వంటావార్పు బహిరంగ సభలు జరగకపోయినా వేలాది మంది లబ్ధిదారులైన పేదలు, మహిళలు, టీడీపీ, జనసేన శ్రేణులతో ఆందోళన కొనసాగింది. ఎమ్మెల్యే నిమ్మల, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పలువురు నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేశారు. పోలీసులు ఆందోళనకారుల మధ్య కుమ్ములాట, వాగ్వాదం వంటివి చోటు చేసుకున్నాయి. దాదాపు 5 గంటలసేపు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే నిమ్మల నిరసన కార్యక్రమాల్లో భాగంగా టిడ్కో ఇళ్ల సముదాయంలో తలపెట్టిన వంటావార్పు, బహిరంగ సభలకు వెళ్లేందుకు పూలపల్లి అంబేద్కర్ విగ్రహ సెంటర్‌కు రమ్మని పిలుపునివ్వడంతో ఎమ్మెల్యే ఇంటి వద్దకు, పూలపల్లి సెంటర్‌కు వేలాదిగా ఆందోళనకారులు తరలివచ్చారు. టిడ్కో గృహాల వద్దకు వెళ్లకుండా ఎమ్మెల్యే నిమ్మలను ఇంటి నుంచి బయటకు రాకుండా పోలీసులు పెద్ద ఎత్తున చుట్టుముట్టారు. పూలపల్లి సెంటర్‌తో పాటు పలు ప్రధాన రహదారుల వద్ద లబ్ధిదారులు రాకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికీ లెక్క చేయకుండా ఆందోళనకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎమ్మెల్యే నిమ్మల బయటికి రాగానే అరెస్ట్ చేద్దామని ఎదురు చూసిన పోలీసుల కళ్ళుగప్పి ఆయన పూలపల్లి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. విషయం తెలిసి ఉలిక్కిపడిన పోలీసులు ఆయన్ని పట్టుకునేందుకు పరుగులు తీశారు. అలాగే వేలాదిమంది కార్యకర్తలు పూలపల్లి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని నిమ్మలకు మద్దతు పలికారు. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నిమ్మల, జనసేన నాయకుడు సిద్ది రెడ్డి అప్పారావు లు పూలమాలలు వేశారు. టిడ్కో ఇళ్ల వద్దకు వెళ్లేందుకు వేలాది మందితో ఎమ్మెల్యే వెళ్లేందుకు సంసిద్ధులు అవుతుండగా పోలీసులు వలయంగా ఆయనను చుట్టేసి దిగ్బంధనం చేశారు. ఈ క్రమంలో తీవ్ర తోపులాట, వాగ్వాదంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారితీసింది. ఎట్టకేలకు రామానాయుడుని అదుపులో తీసుకొని పోలీస్ జీపు ఎక్కిస్తుండగా ఆయన కింద పడిపోయారు. అయినప్పటికీ పోలీసులు కార్యకర్తలను గెంటేసి ఆయనను బలవంతంగా ఈడ్చుకుంటూ అరెస్టు చేశారు. దీంతో మహిళలు పెద్దఎత్తున పోలీస్ జీప్ కు అడ్డు తగిలినప్పటికీ వారిని పక్కకు లాగేశారు. ఎమ్మెల్యే నిమ్మలను లంకలకోడేరు, కొమ్ముచిక్కాల, ఆలమూరు, మార్టేరు మీదుగా పెనుగొండ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌ను కొందరు అనుచరులు కూడా దారిలోనే పోలీసులు అడ్డగించి పట్టణ పోలీసుల స్టేషన్‌కు తరలించారు. దీంతో ఆయన స్టేషన్ లోనే కింద కూర్చుని నిరసన దీక్ష చేపట్టారు. ఎమ్మెల్యే నిమ్మల, మాజీ ఎమ్మెల్సీ అంగరను మధ్యాహ్నం వరకు పోలీస్ స్టేషన్లో ఉంచి విడిచిపెట్టారు.

ఈ తోపులాటలో పట్టణానికి చెందిన మురాల ధనలక్ష్మి లంకలకోడేరుకు చెందిన తాళ్లూరు విజయలక్ష్మి మహిళలకు గాయాలయ్యాయి. ఓ చిన్నారి కాలికి గాయం అయింది. ఆమెను వెంటనే పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆందోళన జరుగుతున్నంతసేపు లబ్ధిదారులు, టీడీపీ, జనసేన శ్రేణులు పార్టీ జెండాలు, జాతీయ జెండాలు చేత పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

### పితాని సంఘీభావం

పెనుగొండ పోలీస్ స్టేషన్లో ఉన్న ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడును మాజీ మంత్రి పితాని సత్యనారాయణ కలిసి సంఘీభావం తెలిపారు. పేదలు, మహిళల ఇళ్ల కోసం మీరు చేస్తున్న పోరాటానికి అండగా ఉంటాం అంటూ భరోసా ఇచ్చారు.



చైతన్యరథం

## నాలుగున్నరేళ్లలో సాగునీటి, వ్యవసాయ రంగాల్ని ముంచేసి..

# రైతుల గొంతు కోసిన కసాయి జగన్మోసపు రెడ్డి: దేవినేని

- టీడీపీ ప్రభుత్వంలో పాలనామోదం పొంది, నిర్మాణం ప్రారంభమైన సాగునీటి ప్రాజెక్టుల్ని చంద్రబాబుకి పేరొస్తుందన్న దుగ్ధతో ఆపేశాడు
- కరువు విలయతాండవం చేస్తుంటే తాడేపల్లి ప్యాలెస్‌లో తబలా వాయించుకుంటున్న జగన్‌రెడ్డి
- ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నాడు
- చంద్రబాబు ఇరిగేషన్ రంగానికి పెట్టిన రూ.68వేల కోట్ల లెక్కలన్నీ చెప్పడానికి మేము సిద్ధం
- ఇరిగేషన్‌కు జగన్ ఖర్చుపెట్టానంటున్న రూ.32 వేల కోట్ల లెక్కలు ప్రజలు ముందు ఉంచగలరా?
- డీబీటీ స్కీమ్ ద్వారా లక్షలకోట్లు ప్రజలకు ఇచ్చానంటున్న జగన్‌రెడ్డి.. వాస్తవాలతో శ్వేతపత్రం విడుదల చేయగలడా?

అమరావతి: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేతకానితనంతో రాష్ట్రంలో సాగునీటి, వ్యవసాయ రంగాల్ని సర్వనాశనం చేసి, రైతుల గొంతు కోశారని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. పల్నాడు జిల్లాలో వరికెపూడిశెల ఎత్తిపోతల పథకానికి చంద్రబాబునాయుడి హయాంలోనే పాలనాపరమైన అనుమతులిచ్చి, టెండర్లు పిలిచి, నిర్మాణ పనులకోసం ఏజెన్సీని కూడా నియమించారని, ఆ తరువాత 19హెక్టార్ల అటవీ భూమికి క్లియరెన్సులు పొంది, పథకం శంకుస్థాపన చేసేందుకు జగన్‌రెడ్డికి 53 నెలల సమయం పట్టిందని ధ్వజమెత్తారు. మరో నాలుగైదు నెలల్లో ఎన్నికలు వస్తుండటంతో ముఖ్యమంత్రి ఇప్పుడు మురిగిపోయిన టెంకాయలు కొడుతూ, ప్రజల చెవుల్లో పూలు పెడుతున్నాడని ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019డిసెంబర్లో ఉమ్మడి కడప జిల్లా జమ్మలమడుగులో ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేస్తూ జగన్‌రెడ్డి ఏం మాట్లాడాడో.. ఇప్పుడేం మాట్లాడుతున్నాడో ప్రజలు తెలుసు కోవాలన్నారు. (నాడు జగన్ రెడ్డి మాట్లాడిన వీడియోను దేవినేని విలేకరులకు చూపించారు) ఆ వీడియాలో జగన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలకు ఆరు నెలల ముందు టెంకాయలు కొడితే దాన్ని మోసమంటారు.. అదే అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే టెంకాయ కొడితే దాన్ని చిత్తశుద్ధి అంటారు. అదీ పాలనలో తేడా.. ఇలా చెప్పిన జగన్‌రెడ్డి ఇప్పుడు మూడు నెలల ముందు టెంకాయలు ఎందుకు కొడుతున్నాడో, ఎవర్ని మోసగించడానికి కొడుతున్నాడో చెప్పాలి. నాలుగున్న రేళ్లపాటు ఏమీ చేయకుండా.. ఆఖరి రోజుల్లో టెంకా యలు కొట్టడాన్ని మోసం అంటారన్న జగన్‌రెడ్డి.. ఇప్పుడు తాను చెప్పే దేవుడి స్క్రిప్ట్ ద్వారా తన మాటల్ని దేవుడు తనకే తగిలేలా చేశాడని తెలుసుకోవాలని దేవినేని చురకలు వేశారు.

### ఎవరు నమ్ముతారు జగన్‌రెడ్డి?

జగన్‌రెడ్డి తనకు చిత్తశుద్ధి ఉందని చెప్పుకోవడం ముమ్మాటికీ తన అసమర్థత.. మోసకారి తనాన్ని కప్పిపుచ్చుకోవడమే. చంద్రబాబునాయుడు వరికపూడిశెల ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులకు టెండర్లు పిలిచాడన్న అక్కసుతో జగన్‌రెడ్డి ఆ టెండర్లు రద్దుచేసి,ఆనాడు ఇచ్చిన పనులను రద్దుచేశాడు. ఇదేనా జగన్‌రెడ్డి చిత్తశుద్ధి. నవంబర్ 15న టెంకాయ కొట్టాడు. నాలుగైదు నెలల్లో తనపని.. తన ప్రభుత్వం పని అయిపోతోంది. వరికపూడిశెల పథకం ఎలా 6నెలల్లో పూర్తిచేస్తాడో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. జగన్‌రెడ్డి చెప్పే గాలి మాటలు ఎవరు నమ్ముతారు? గతంలోనే చంద్రబాబునాయుడు కేవలం రూ.298 కోట్లతో నిర్మాణ సంస్థను నియమిస్తే.. ఈనాడు జగన్‌రెడ్డి పెద్ద ఘనత సాధించినట్టు రూ.308 కోట్లకు అనుమతులు తెచ్చానని, పల్నాడు ప్రాంతాన్ని ఉద్ధరిస్తానని ప్రగల్భాలు పలుకుతున్నాడు. చంద్రబాబు నాయుడు అనుమతించిన ఏజెన్సీతో అధికారంలోకి రాగానే జగన్‌రెడ్డి పనులు చేయించి ఉంటే, కేవలం రెండున్నరేళ్లలోనే వరికపూడిశెల ప్రాజెక్ట్ పూర్తై.. పల్నాడు ప్రాంతానికి నీళ్లు వచ్చేవి. మాచర్ల, గురజాల, వినుకొండ నియోజకవర్గాలు సస్యశ్యామలమయ్యేవి. కేవలం చంద్రబాబుకి పేరు వస్తుందన్న దుగ్ధతోనే జగన్‌రెడ్డి మాచర్లలో టీడీపీ ప్రభుత్వం నిర్మించాలనుకున్న వరికపూడిశెల ఎత్తిపోతల పథకాన్ని గాల్లో పెట్టేశాడు. పల్నాడు కరువు నివారణ పథకానికి సంబంధించిన డీపీఆర్‌ల కోసం జగన్ ప్రభుత్వం.. రూ.3.5 కోట్లు చెల్లించకపోవడంతో ఏజెన్సీ పనులు ఆపేసిందని దేవినేని తెలిపారు.

### ముక్త్యాల ఎత్తిపోతల పథకాన్ని ముంచేసి, ప్రజలచెవుల్లో క్యాలీఫ్లవర్లు పెట్టాడు

పెళ్లిరోజు అనేది అందరికీ ఎంతో పవిత్రమైనది.. సంతోషకరమైనది. అలాంటి పెళ్లిరోజున జగన్ రెడ్డి గతంలో చంద్రబాబునాయుడు ప్రారంభించిన ముక్త్యాల ఎత్తిపోతల పథకానికి తన తండ్రి పేరు పెట్టుకొని పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇచ్చాడు. వైఎస్సార్ వేదాద్రి ఎత్తిపోతల పథకం పూర్తిచేస్తానని చెప్పి చివరకు పనులు చేసిన కాంట్రాక్ట్ సంస్థకు రూపాయి చెల్లించకుండా మొత్తం ప్రాజెక్ట్ ఆగిపోయేట్టు చేశాడు. నిర్మాణ సామగ్రిని.. నీటి పైపుల్ని.. ఇతర పరికరాల్ని వైసీపీ దొంగలు ఎత్తుకెళ్లే దుస్థితి కల్పించాడు. అదీ జగన్‌రెడ్డి చిత్తశుద్ధి. జగన్మోసపురెడ్డి.. ఎంత మోసకారో.. ఎంత దోపిడీదారో.. ఎంతగా ప్రజల్ని వంచిస్తాడో ప్రజలకు అర్థమైంది. (తన పెళ్లినాడు జగన్మోహన్‌రెడ్డి రైతులకు చెప్పిన మోసపు మాటల్ని వీడియో ద్వారా దేవినేని ఉమా విలేకరులకు చూపించారు) ఫిబ్రవరి, 2021 నాటికి ముక్త్యాల ఎత్తిపోతల పథకం ప్రాజెక్ట్ పూర్తిచేస్తానని చెప్పావు కదా.. జగన్‌రెడ్డి.. ఏమైంది ఆ ప్రాజెక్ట్? 2023, డిసెంబర్ వస్తున్నా నేటికీ ఎందుకు పూర్తిచేయలేదో చెప్పాలి. ఆ పథకం పూర్తైతే ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ,జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, వత్సవాయి ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరిగి ఉండేది. ముక్త్యాల ఎత్తిపోతల పథకానికి రూ.489కోట్లతో చంద్రబాబునాయుడి హయాంలోనే పాలనా పరమైన అనుమతులు ఇచ్చారు. నిర్మాణ సంస్థ(ఏజెన్సీ)ని నిర్ధారించి, కేవలం 12నెలల్లోనే పనులు పూర్తిచేయాలని కూడా చెప్పారు. టీడీపీ ప్రభుత్వంలో పనులు ప్రారంభమైతే.. ఏజెన్సీని వెళ్లగొట్టిన జగన్‌రెడ్డి 14 నెలలు డ్రామాలు నడిపించి, చివరకు తన పెళ్లిరోజున కొత్తగా మరలా శంకుస్థాపన చేసి కొబ్బరికాయలు కొట్టి నాడు జనం చెవుల్లో ఏకంగా క్యాలీఫ్లవర్లే పెట్టాడు. చివరకు ముక్త్యాల ఎత్తిపోతల పథకం మొత్తం ఎత్తిపోయేలా



చేసిన ఈ జగన్మోసపురెడ్డి.. ఇప్పుడు పల్నాడు రైతాంగాన్ని.. అక్కడి ప్రజల్ని ఉద్ధరిస్తానని ఎన్నికల ముందు కలరింగ్ ఇస్తున్నాడు. కేవలం పల్నాడు వాసుల్ని మోసగించడానికి.. అక్కడి వైసీపీ ఎమ్మెల్యేల అవినీతిని కప్పిపుచ్చడానికే నేడు జగన్‌రెడ్డి మాచర్ల సాక్షిగా ప్రజలకు పచ్చి అబద్ధాలు చెప్పాడని దేవినేని దుయ్యబట్టారు.

### రాష్ట్రప్రయోజనాల్ని.. పోలవరాన్నే తాకట్టు పెట్టేశాడు

ముఖ్యమంత్రి అయింది మొదలు నేటివరకు జగన్ రెడ్డి రాష్ట్రంలోని ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తి చేసి, ఒక్క ఎకరాకైనా అదనంగా నీళ్లిచ్చాడా? పోలవరం హెడ్‌వర్క్స్‌కు ఏకంగా సంవత్సరంపాటు హాలిడే ప్రకటించాడు. వంశధార-నాగావళి-గోదావరి అనుసంధాన పనులకు తిలోదకాలిచ్చాడు.గోదావరి-కృష్ణా-పెన్నా నదుల అనుసంధానానికి మంగళం పాడాడు. ఇదీ జగన్‌రెడ్డి రివర్స్ టెండరింగ్‌తో సాధించిన రివర్స్ పాలన. 31మంది ఎంపీలను చేతిలో పెట్టుకొని కూడా పోలవరం డీపీఆర్-2ను కేంద్ర ప్రభుత్వంతో ఆమోదింపచేయించుకోలేని అసమర్థుడు జగన్‌రెడ్డి. బాబాయ్ హత్యకేసు నుంచి తనను.. తన తమ్ముడు అవినాశ్ రెడ్డిని కాపాడుకోవడానికి ఏకంగా జగన్‌రెడ్డి పోలవరం ప్రాజెక్ట్‌ను తాకట్టు పెట్టేశాడు. రాష్ట్రవిభజన చట్టంలోని షెడ్యూల్-9, 10 ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన ఆస్తులు, ప్రత్యేకహోదా.. వెనుకబడిన జిల్లాలకు రావాల్సిన నిధులు...రైల్వేజోన్.. ఉక్కుపరిశ్రమ సహా అన్నీ వదులుకుని ఇప్పుడు తగుదనమ్మా అంటూ మరలా ప్రజల్ని కొత్తవిద్యలతో మోసగిస్తున్నాడని దేవినేని విమర్శించారు.

### చంద్రబాబుని చూసి నేర్చుకోవాలి

ప్రాజెక్టులు కట్టడమంటే, తాడేపల్లి కొంపలో కూర్చొని పబ్జీ ఆడుకోవడం.. క్రికెట్ మ్యాచులు చూడటం.. చంద్రబాబు ప్రజల్లోకి వస్తేటీవీలు పగలగొట్టడం కాదు. నీటిపారుదల రంగాన్ని ఎలా నిలబెట్టాలో.. రైతుల పొలాల్లో నీళ్లు ఎలా పారించాలో చంద్రబాబుని చూసి నేర్చుకో. నీ నియోజకవర్గానికి కూడా కృష్ణా నీళ్లు అందించిన భగీరథుడు చంద్రబాబు. అదీ పరిపాలనంటే. టీడీపీ ప్రభుత్వం.. 350 టీఎంసీలకు పైగా గోదావరి జలాలను ప్రకాశం బ్యారేజీకి.. అక్కడినుంచి ఆ నీటిని తెలుగుగంగ, గాలేరు-నగరిద్వారా, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల ద్వారా చిత్తూరు జిల్లా మదనపల్లి, పలమనేరు, కుప్పం వరకు తరలించింది. అలాంటి గొప్ప ప్రాజెక్టులు పనిచేయకుండా చేసిన సైంధవుడు జగన్ రెడ్డి. సొంతజిల్లాకు.. సొంత నియోజకవర్గానికి నీళ్లు ఇవ్వలేని జగన్‌రెడ్డి.. పల్నాడు ప్రాంతాన్ని ఉద్ధరిస్తానని చెబుతుంటే, అక్కడి ప్రజలు నవ్వుకుంటున్నారు. 5ఏళ్లలో సాగునీటి రంగానికి రూ.68 వేలకోట్లు ఖర్చుపెట్టిన చంద్రబాబు ఎక్కడ.. నాలుగేళ్లలో రూ.32వేల కోట్లు తన బినామీలకు.. తనకు కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లకు, విజయసాయి బినామీ కంపెనీలకు, పెద్దిరెడ్డి, అయోధ్యరామిరెడ్డి కంపెనీలకు దోచిపెట్టి సాగునీట ి రంగాన్ని పడుకోబెట్టిన జగన్‌రెడ్డి ఎక్కడ? రాష్ట్ర రైతాంగం గొంతుకోసిన కసాయి జగన్ రెడ్డి. నీటి నిర్వహణ అంటే ఏమిటో తెలియని అసమర్థుడు ఈ ముఖ్యమంత్రి. జగన్‌రెడ్డి చేతగానితనంతో రైతుల కళ్లల్లో నీళ్లకు బదులు రక్తం వస్తోందని దేవినేని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కరువు విలయతాండవం చేస్తుంటే జగన్‌రెడ్డి తాడేపల్లిలో తబలా వాయించుకుంటున్నాడు

అధికారంలోకి వచ్చాక పోలవరం సహా అనేక ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తవుతాయి అంటే తేదీలు మార్చడం తప్ప.. జగన్‌రెడ్డి, జలవనరులశాఖ మంత్రులు చేసింది శూన్యం. ఇరిగేషన్ మంత్రి ఇరిటేషన్ మంత్రిగా మారాడు. పవన్ కల్యాణ్, లోకేశ్, చంద్రబాబుని తిట్టడం తప్ప.. అతనికి సాగునీరు విలువ ఏమిటో తెలియదు. వ్యవసాయశాఖమంత్రి కాకాణి,ఎలుకలు తిన్న కోర్టు ఫైల్స్ చుట్టూ తిరుగుతూ, టీడీపీ నేతలపై పడి ఏడుస్తున్నాడు. రాష్ట్రంలో 440 మండలాల్లో కరువు విలయతాండవం చేస్తుంటే, జగన్‌రెడ్డి తాడేపల్లిలో తబలా వాయించుకుంటున్నాడు. పబ్జీ ఆడుకుంటూ.. ప్రతిపక్షనేతలపై తప్పుడు కేసులు పెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నాడు. అనంతపురం రైతుల ఆవేదన..కర్నూలు రైతుల కడుపు మంట.. కడప రైతుల కష్టం ఏదీ జగన్‌రెడ్డికి కనిపించడం లేదు. బీటెక్ రవిపై తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేయించడం మాత్రం జగన్‌కు బాగా గుర్తుంటుంది. జగన్‌రెడ్డికి ఊడిగం చేస్తున్న డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఐపీఎస్ అధికారులు రఘురామిరెడ్డి, పీ.ఎస్.ఆర్ ఆంజనేయులు ఖాకీ యూనిఫామ్ తీసేసి వైసీపీ కండువాలు వేసుకోవాలి. చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డికి సిగ్గుందా? దొంగబంగారం కేసులో ఉన్న ధనుంజయరెడ్డి, అతని బంధువులపై కేసులు పెట్టలేని రాజేంద్రనాథ్ రెడ్డి.. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టాడు. రింగ్ లేదు..రోడ్డు లేదు..దాని పై చంద్రబాబుమీద కేసు పెడతారా? ఇసుకను ఉచితంగా ఇచ్చాడని కేసు పెడతారా? ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ లో తప్పు జరిగిందని అక్రమ కేసు పెడతారా? కేసులు పెట్టడం.. కాసులు కొట్టేయడం తప్ప జగన్ రెడ్డికి, అతని మోచేతి నీళ్లు తాగే మీకు పరిపాలన.. ప్రజాస్వామ్యరక్షణ ఏం తెలుస్తుంది? జగన్ రెడ్డి గొప్పులు చెబుతున్న డీబీటీ స్కీమ్ లోని గుట్టుమట్లు బయటకు వస్తే బుగ్గన.. ఆర్థికశాఖ అధికారులు జైలుకెళ్లడం ఖాయం. డీబీటీ స్కీమ్ తాలూకా పూర్తి వాస్తవాలతో శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము, ధైర్యం జగన్ రెడ్డికి.. చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డికి ఉన్నాయా? ఇరిగేషన్ రంగానికి చంద్రబాబునాయుడు ఖర్చుపెట్టిన .68 వేలకోట్లకు లెక్కలు చెప్తాను.. తాను ప్రజలకు ఇచ్చానంటున్న లక్షల కోట్ల సొమ్ము లెక్కలు..ఇరిగేషన్ రంగానికి ఖర్చుపెట్టానంటున్న రూ.32వేలకోట్ల లెక్కలు జగన్ రెడ్డి ప్రజల ముందు ఉంచగలడా అని దేవినేని ఉమ నిలదీశారు.

# శుద్ధ తిరుమల అంటే ఎర్రచందనం చెట్లు లేకుండా చేయటమా: బుచ్చి రాంప్రసాద్

అమరావతి: నాలుగున్నరేళ్ల నుంచి టీటీడీ ప్రతిష్ట మంటగలిపిన వైసీపీ ప్రభుత్వం శుద్ధ తిరుమల అంటూ కొత్త కార్యక్రమం చేపట్టడం విడ్డూరంగా ఉందని టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ విమర్శించారు. శుద్ధ తిరుమల అంటే తిరుపతి, పరిసర ప్రాంతాల్లో ఉన్న ఎర్రచందనం లేకుండా చేయటమేనా అని బుధవారం ఒక ప్రకటనలో బుచ్చి రాంప్రసాద్ ప్రశ్నించారు. చిత్తూరు జిల్లాలో వైసీపీ నేతలు ఎర్ర చందనం స్మగ్లింగ్‌తో వేల కోట్లు దోచుకుంటున్నారు. సీఎం జగన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి అండదండలతో ఎర్రచందనం మాఫియా రెచ్చిపోతోంది. వైసీపీ నేతలు నాలుగున్నరేళ్ల నుంచి లక్షల కోట్ల విలువైన ఎర్ర చందనం విదేశాలకు తరలిస్తున్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనుసన్నల్లో చిత్తూరు జిల్లా శేషాచలం అడవుల్లో ఎర్రచందనాన్ని సముద్ర మార్గాన విదేశాలకు తరలిస్తున్నారు. ఎర్ర చందనం మాఫియాతో వైసీపీకి సంబంధాలున్నాయి. ఎర్ర చందనం స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డి.. వైసీపీ అధినేత జగన్ సన్నిహితుడన్నది బహిరంగ రహస్యమే. ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన చిత్తూరు జిల్లా వైకాపా నేత విజయానందరెడ్డికి నెల్లూరు రీజనల్ ఆర్టీసీ చైర్మన్ పదవిని కట్టబెట్టారు. తెరవెనుక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతోనే ఎర్రచందనం స్మగ్లర్లు రెచ్చిపోతున్నారు. వైసీపీ మాఫియాకు అడ్డుకట్ట వేయకపోతే మొత్తం రాష్ట్రాన్నే కొల్లగొట్టేస్తారని బుచ్చి రాంప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు.



# కళ్లు తెరువు.. కరువు చూడు జగన్: లోకేష్

అమరావతి: జగన్ రెడ్డి కళ్లు తెరిచి రాష్ట్రంలో విలయతాండవం చేస్తున్న కరువును చూడాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. రాష్ట్రంలో 70శాతం పొలాలు ఎండిపోయాయి. కరువు దెబ్బకు 24 లక్షల ఎకరాల్లో విత్తనాలు వేయలేదు. రాయలసీమ తీవ్ర కరవుతో అల్లాడుతోంది. జగన్ నీటి నిర్వహణ చర్యలు పరిస్థితిని దిగజార్చాయి. పోలవరం ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురవుతోందని లోకేష్ ట్వీట్ చేశారు.

# బీసీలు ఏకమవుదాం - బీసీల వ్యతిరేక ప్రభుత్వాన్ని తరిమి కొడదాం

- జనాభాకు తగ్గ విధులు, నిధులు దక్కించుకున్నపుడే బీసీలకు నిజమైన స్వతంత్రం
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల మూకుమ్మడి నినాదం
- జగన్‌రెడ్డి పాలనలో బీసీలకు తీవ్రమైన అన్యాయం
- రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్




మచిలీపట్నం (చైతన్యరథం): జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని బీసీలు పరిస్థితులు పూర్తిగా దిగజారి పోయాయని బీసీలకు వైసీపీ ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని అన్ని పార్టీల నేతలు ముక్తకంఠంతో నినదించారు. ప్రజాస్వామ్య దేశంలో సగానికి పైగా జనాభా కలిగిన బీసీలు ఇంకా రెండో శ్రేణి ప్రజలుగా మాత్రమే ఉండడం అత్యంత బాధాకరమని నేతలు ముక్తాయించారు. కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణ అధ్యక్షతన నిర్వహించిన అఖిలపక్ష బీసీ రౌండ్ టేబుల్ సమావేశం మచిలీపట్నం రెవిన్యూ భవనంలో నిర్వహించారు. మాజీమంత్రి కొల్లు రవీంద్ర, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, బీజేపీ పోలన అశోక్ కుమార్, కాంగ్రెస్ సంజీవ రెడ్డి, సిపిఐ తాతయ్య మరియు బీసీ కులసంఘాల నాయకులూ ప్రసంగించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... రౌండ్ టేబుల్ సభల ఏర్పాటు లక్ష్యాన్ని వివరించారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో రూపకల్పలో బీసీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడమే లక్ష్యంగా ఈ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేదల్ని ధనికుల్ని చేయడమే ధ్యేయంగా రాబోయే మేనిఫెస్టోలో బీసీలకు పెద్దపీట వేస్తాం. చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కచ్చితంగా ఉండలన్నారు. సమావేశంలో బీసీ కుల సంఘాల నేతలు చేసిన సూచనల పది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.

**సమావేశంలో నిర్ణయించిన తీర్మానాలు :**

- సమగ్ర జనగణన జరగాలి. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. జనాభా దమాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలి. చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి.
- గత నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం మళ్లించిన బీసీ సబ్ ప్లాన్ నిధులను తిరిగి ఇవ్వాలి.
- బీసీ కార్పొరేషన్లకు దమాషా ప్రకారం నిధులు కేటాయించి, స్వయం ఉపాధి కల్పించాలి.
- స్థానిక సంస్థల్లో కుదించిన రిజర్వేషన్లను పునరుద్ధరించి 34% రిజర్వేషన్ కల్పించాలి.
- ఆదరణ సహా రద్దు చేసిన 30 బీసీ పథకాలను పునరుద్ధరించాలి.
- విదేశీ విద్య, స్కిల్ డెవలప్మెంట్, స్టడీ సర్కిల్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి విద్యా పథకాలను పునరుద్ధరించాలి.
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలా బీసీలపై దాడుల నియంత్రణకు అట్రాసిటీ చట్టం కావాలి.
- చట్టసభల్లో ప్రాధాన్యం లభించని బీసీ కులాలన్నింటికీ రాజకీయ ప్రధాన్యం కల్పించాలి.
- కులవృత్తులపై ఆధారపడిన వారికి ఆదరణ లాంటి పథకాలతో యాంత్రిక పరికరాలను సబ్సిడీతో అందించాలి. వారి ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పాటు అందించాలి.
- నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తొలిప్రాధాన్యం ఇవ్వాలని తీర్మానించడం జరిగిందని కొల్లు రవీంద్ర వివరించారు.
- బీసీల కులగణన చేయాలని గతంలో తీర్మానం చేస్తే ఇప్పటి వరకు ప్రభుత్వం పట్టించుకోలేదు.

ఇప్పుడు కులగణన పేరుతో కుటిల రాజకీయానికి తెరలేపింది. నాలుగున్నరేళ్ల పాటు ఎందుకు నోరెత్తలేదో సమాధానం చెప్పడం లేదు. జనాభాకు తగ్గ బడ్జెట్, జనాభాకు తగ్గ అవకాశాలు, జనాభాకు తగ్గ ప్రభుత్వ సాయం దక్కించుకునేలా మన బీసీలంతా ఏకమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

**రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ..**

దశాబ్దాలుగా ఓటర్లుగా మాత్రమే మిగిలిపోయిన బీసీలకు అన్న ఎన్టీఆర్ రాజ్యాధికారం కల్పించారని రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. వెనకబడిన బీసీలు చదువుకుంటే బాగుపడతారనే లక్ష్యంతో ఎన్టీఆర్ రెసిడెన్షియల్ స్కూల్స్ తెచ్చారు. రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం అన్ని రకాల్నాగా బీసీలను అణగదొక్కుతోంది. దశాబ్దాల క్రితం నాటి పరిస్థితులు, దుస్థితికి బీసీలను నెట్టేసి తిరిగి ఓటర్లుగా చూసే పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు వ్యక్తం చేశారు.

కుతంత్రాలు, కుల తంత్రాలను తట్టుకుని ఐక్యంగా నిలబడినపుడే బీసీలు ఎదిగే అవకాశం లభిస్తుందన్నారు. తెలుగుదేశం జనసేన కలిసి ఏపీ ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తుంది. బీసీలు టీడీపీతోనే ఉన్నారు. ప్రతి బీసీ కులాలకు సముచిత స్థానం కల్పిస్తాం. ప్రతి చిన్న కులానికి కూడా రాజకీయ ప్రాధాన్యం కల్పించే ప్రయత్నం చేస్తామని సత్యప్రసాద్ హామీ ఇచ్చారు.

---

# జగన్ పాలనలో దళితులపై పరాకాష్టకు చేరిన వేధింపులు: ఎంఎస్ రాజు

- పోలీసుల కర్కశత్వానికి మరో దళిత యువకుడు బలి
- దళిత హెూం మంత్రి సొంత నియోజకవర్గంలోనే దళితులకు రక్షణ లేదు

అమరావతి: రాష్ట్రంలో దళితులపై వైకాపా అరాచకాలు పరాకాష్టకు చేరాయని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళితులపై దాడి జరగని రోజు లేదని బుధవారం ఒక ప్రకటనలో రాజు దుయ్యబట్టారు. అసాంఘిక శక్తులు మొదలుకొని పోలీసులు వరకు అనునిత్యం ఏదో ఒక రూపంలో దళితులపై దాడులు చేస్తూనే ఉన్నారు. తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు నియోజకవర్గం, దొమ్మేరుకు చెందిన దళిత యువకుడు బొంత మహేంద్రను పోలీసులు అకారణంగా అరెస్ట్ చేసి దాడికి పాల్పడ్డారు. పోలీసుల వేధింపులు తట్టుకోలేక మహేంద్ర పురుగుల మందు తాగి ఆత్మహత్యకు చేసుకున్నాడు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. దళితులంటే వైసీపీ నాయకులకు, పోలీసులకు లెక్కలేకుండా పోయింది. దీనంతటికీ సీఎం జగన్‌రెడ్డి ఉదాసీన వైఖరే కారణం. దళితులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అఘాయిత్యాలు, అరాచకాలు నిత్యకృత్యంగా మారినా చర్యలు శూన్యం. మొన్న నందిగామలో శ్యామ్ పై జగన్ సామాజికర్గానిక చెందిన యువకులు మూత్ర విసర్జన చేసి అవమానించారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుకు బెయిల్ ఇప్పించి పార్టీ సభలు, సమావేశాల్లో జగన్ తన పక్కనే తిప్పుకుంటున్నారు. సీఎం సొంత నియోజకవర్గ కేంద్రంలోనే



దళిత మహిళ నాగమ్మ పై అత్యాచారం చేసి హత్య చేసినా చర్యలు లేవు. తాడేపల్లిలోని సీఎం నివాసానికి కూతవేటు దూరంలో దళిత యువతిపై గ్యాంగ్ రేప్ జరిగిన ఘటనలో అసలు నిందితుడు వెంకట్ రెడ్డిని ఇంతవరకు అరెస్టు చేయలేదని రాజు విమర్శించారు.

హెూం మంత్రి సొంత నియోజకవర్గంలో దళిత యువకుడిపై పోలీసులు వేధింపులకు పాల్పడతారా? హెూం మంత్రి దళితురాలైనప్పటికీ దళితులకు ఒరిగింది ఏమిటి? మహేంద్రను అకారణంగా అదుపులోకి తీసుకుని వేధిస్తున్నారని, విడిపించాలని మహేంద్ర కుటుంబ సభ్యులు వైసీపీ పెద్దలను ప్రాధేయపడినా కనికరించలేదు. వైకాపా దళిత మంత్రులు ఉన్నది జగన్‌రెడ్డికి బాకా ఊదడానికా? లేక ప్రజలను రక్షించడానికా? జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 28 మంది దళితులను పొట్టన బెట్టుకున్నారు. ఆరు వేల మంది దళితుల పై దాడులకు పాల్పడ్డారు. దళితులు నా మేనమామలు అని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక దళితులపైనే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. విదేశీ విద్య, ఎన్టీయార్ స్టడీ సర్కిల్స్, బెస్ట్ అవలబుల్ స్కూల్స్ వంటివాటిని రద్దు చేసి దళితులు విద్యా పరంగా ఎదగకుండా అడ్డుకున్నారు. మరో వైపు సంక్షేమ పథకాలను నిలిపేసి వారికి ద్రోహం చేశారు. సెంటు పట్టా భూమి పేరుతో దళితుల అసైన్డ్ భూములను లాక్కున్నారు. వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారు. కార్పొరేషన్ రుణాలను రద్దు చేసి దళిత యువతకు ఉపాధి లేకుండా చేశారు. దళిత నియోజకవర్గాల మధ్య ఉన్న రాజధాని అమరావతిని నిర్వీర్యం చేశారు. జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి చనిపోయినవారిలో 12 మంది దళితులే. ప్రభుత్వ సలహాదారులు, రాజ్యసభ సభ్యుల నియామకంలో దళితులకు అన్యాయం చేశారు. సలహాదారులుగా దళితులు పనికిరారంటూ అసెంబ్లీ సాక్షిగా దళిత జాతిని జగన్ అవమానించారు. దళితులను అన్ని విధాల వేధిస్తున్న జగన్‌రెడ్డికి దళితులు బుద్ధి చెప్పాలని రాజు పిలుపు ఇచ్చారు.

---

## ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుంచి తప్పించడం సరికాదు

**ప్రభుత్వంపై మండిపడ్డ మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు**



అనకాపల్లి (చైతన్యరథం): ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై టీడీపీ నేత, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్‌కు ఉపాధ్యాయులంటే పడకపోవడం వలన వారిని ఎన్నికల విధుల నుంచి తప్పించారని మండిపడ్డారు. అనుభవం ఉన్న ఉపాధ్యాయులను బీఎల్వోలుగా నియమించాలని డిమాండ్ చేశారు. “సచివాలయాల్లో వెల్ఫేర్ చూస్తూ, బూత్ లెవెల్ ఆఫీసర్లుగా ఉన్న ఉద్యోగులను ఎన్నికల విధుల నుంచి తప్పించాలి. ఈ బీఎల్ఓలు ఓటర్లను ప్రలోభపెడుతున్నారు, వీరిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం. 80 సంవత్సరాలు దాటిన ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి. ఓకే ఇంటిలో ఉంటున్న కుటుంబ సభ్యులందరికీ ఒక పోలింగ్ బూతులోనే ఓటు వేసే అవకాశం ఇవ్వాలి. స్వాతంత్రం వచ్చిన దగ్గర నుంచి ఉపాధ్యాయులు ఎన్నికలను నిర్వహిస్తున్నారు. సీఎం జగన్‌కు ఉపాధ్యాయులంటే పడకపోవడం వలన వారిని ఎన్నికల విధుల నుంచి తప్పించారు. అనుభవం ఉన్న ఉపాధ్యాయులను బీఎల్వోలుగా నియమించాలని అయ్యన్నపాత్రుడు అన్నారు.

## కక్ష సాధింపులతోనే బీటెక్ రవి అక్రమ అరెస్ట్: బీద రవిచంద్ర

అమరావతి: జగన్ రెడ్డి కి ఓటమి భయం వెంటాడుతోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అన్నారు. సొంత నియోజకవర్గం పులివెందుల లో టీడీపీ బలపడుతుండటం, అదే సమయంలో తనపై ప్రజా వ్యతిరేకత పెరగడాన్ని జగన్ ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. జగన్ సొంత నియోజక వర్గం పులివెందులలో బీటెక్ రవి చురుగ్గా వ్యవహరిస్తున్నారని వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేస్తోంది. అరెస్ట్ చేస్తున్నారో... కిడ్నాప్ చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి తెచ్చారు. వచ్చింది పోలీసులో, కిడ్నాపర్లో తేల్చుకోలేని దుస్థితి రాష్ట్రంలో నడుస్తోంది. అరెస్ట్ చేశారా...కిడ్నాప్ చేశారా తెలీక బీటెక్ రవి కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై ఎస్పీ, డీఎస్పీ లకు ఫోన్ లు చేస్తే స్పందన కరువైంది. బీటెక్ రవి పై 10 నెలల కిందట నమోదు అయిన బెయిలబుల్ కేసు ఇప్పుడు నాన్ బెయిలబుల్ కేసు గా మారడం వెనుక ఎవరి ప్రోద్బలం ఉందో పోలీసులు బహిరంగపర్చాలి. టీడీపీ కార్యక్రమాలకు వెళ్లకుండా అడ్డుకోవడం, ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయడం, వాటిని నాన్ బెయిలబుల్ కేసులు గా మార్చి అరెస్ట్ చేయడం పోలీసులకు సర్వ సాధారణం అయిపోయింది. బీటెక్ రవి అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నాను. ఆయన పై పోలీసులు నమోదు చేసిన నాన్ బెయిలబుల్ కేసులను ఎత్తివేయాలని బీద రవిచంద్ర డిమాండ్ చేశారు.

# పరిమిత ఓవర్ల క్రికెట్ రారాజు...

# కింగ్ కోహ్లీ



**సచిన్ రికార్డు బద్దలు**

**50 వన్డే సెంచరీలతో సరికొత్త రికార్డు**

**వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగుల రికార్డ్ కూడా సొంతం**

ముంబయి: పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఎప్పటికీతానే రారాజును అని మరోసారి నిరూపించుకున్నాడు కింగ్ కోహ్లీ. న్యూజీలాండ్‌లో జరిగిన 2023 వరల్డ్ కప్ సెమీఫైనల్ మ్యాచ్‌లో 50వ సెంచరీ సాధించి మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న రికార్డును తిరగ రాశాడు. సెంచరీల్లో అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్న విరాట్ కోహ్లీ ఒకే వరల్డ్ కప్ సింగిల్‌లో అత్యధికంగా అర్ధ శతకాలు సాధించిన క్రికెటర్‌గా కూడా రికార్డులకు కెక్కాడు. అంతేకాదు ఒక వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా కూడా గతంలో సచిన్ పేరిట ఉన్న 673 పరుగుల రికార్డునూ దాటేశాడు. న్యూజీలాండ్‌తో మ్యాచ్‌లో 113 బంతుల్లో తొమ్మిది ఫోర్లు, రెండు సిక్స్‌లతో 117 పరుగులు చేయడం ద్వారా ఈ వరల్డ్ కప్‌లో ఇప్పటివరకు అత్యధికంగా 711 పరుగులు సాధించాడు.

## విరాట్‌ను ఊరించిన రికార్డు

2008లో వన్డే క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన తర్వాత 14 మ్యాచ్‌ల అనంతరం విరాట్ కోహ్లీ శ్రీలంకతో ఆడిన మ్యాచ్‌లో మొదటి సెంచరీ సాధించాడు. ఇందు కోసం 15 నెలల సమయం తీసుకున్నాడు. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. 2020వరకు ఫామ్ కోల్పోవడం అంటే ఏంటో కోహ్లీకి తెలియదు. మంచినీళ్లు తాగినంత సులువుగా అర్ధసెంచరీలు, సెంచరీలు చేసుకుంటూ పోయాడు. చాలా వేగంగా 8 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా అవతరించిన తర్వాత వరుసగా తొమ్మిది వేలు, పది వేలు, 11 వేలు, 12 వేలు, 13 వేల పరుగులను ప్రపంచ క్రికెటర్లలో అందరి కంటే వేగంగా పూర్తిచేశాడు. కానీ 2020 నుండి విరాట్‌కు గడ్డు రోజులు ప్రారంభయ్యాయి. అప్పటి వరకు సునాయసంగా సెంచరీలు చేసిన కోహ్లీకి రెండున్నరేళ్ల పాటు ఒక్క సెంచరీ కూడా రాలేదు. వన్డే మ్యాచ్‌ల్లోనూ పెద్దగా రాణించలేదు. అన్ని ఫార్మాట్లలో కెప్టెన్సీ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఇక టీమ్ నుండి కూడా విరాట్‌కు ఉద్వాసన పలుకుతారనే వార్తలూ వినిపించాయి. కానీ ఆ సమయంలో పడి లేచిన కెరటంలా మరలా విజృంభించాడు కోహ్లీ. తిరిగి ఫామ్ తెచ్చుకున్న కోహ్లీ వరల్డ్ కప్ 2023లో తన ప్రతాపాన్ని మళ్లీ చూపాడు. ప్రత్యర్థుకు మళ్లీ భయాన్ని పరిచయం చేశాడు. ప్రస్తుత వరల్డ్‌కప్‌లో ఆస్ట్రేలియాతో ఆడిన మొదటి మ్యాచ్‌లోనే 85 పరుగులకు వచ్చి సెంచరీని మిస్ చేసుకున్నాడు. ఆ తర్వాత బంగ్లాదేశ్‌తో ఆడిన మ్యాచ్‌లో సెంచరీ సాధించి సచిన్ రికార్డును సమయం చేయడానికి ఒక అడుగు దూరంలో నిలిచాడు. ఆ తర్వాత శ్రీలంక, న్యూజిలాండ్‌లతో జరిగిన మ్యాచ్‌ల్లో నూ సెంచరీల వరకు వచ్చి ఆగిపోయాడు. దీంతో సచిన్ రికార్డు మూడు సార్లు విరాట్‌ను ఊరించింది. ఆ తర్వాత దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ కొట్టి సచిన్ రికార్డును సమయం చేశాడు. నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అర్ధ సెంచరీతోనే వెనుదిరిగినప్పటికీ న్యూజీలాండ్‌తో సెమీస్ మ్యాచ్‌లో సెంచరీ పూర్తి చేసి చరిత్రను తిరగరాశాడు.

## సంతోషంగా ఉంది: సచిన్



విరాట్ కోహ్లీ తన రికార్డును బద్దలు కొట్టడం పట్ల తనకు సంతోషంగా ఉందని సచిన్ టెండూల్కర్ పేర్కొన్నాడు. వాంఖేడే స్టేడియంలో విరాట్ విన్యాసాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన సచిన్ టెండూల్కర్ అనంతరం ట్వీట్‌లో తన ఆనందాన్ని పంచుకున్నారు. కోహ్లీ తొలిసారి తనను కలిసినప్పటి జ్ఞాపకాలను సచిన్ గుర్తు చేసుకుంటూ "తొలిసారి నిన్ను ఇండియన్ డ్రస్సింగ్ రూమ్‌లో కలిసినప్పుడు... తోటి ఆటగాళ్లు నిన్ను ఆటపట్టిస్తూ నీ చేత నా కాళ్లకు నమస్కారం పెట్టించారు. అప్పుడు నాకు కూడా నవ్వు ఆగలేదు. కానీ తరువాత నీ అంకిత భావం.. క్రీడానైపుణ్యంతో నా హృదయాన్ని తాకావు. ఆ యువకుడు 'విరాట్' ప్లేయర్‌గా ఎదిగినందుకు చాలా సంతోషంగా ఉంది" అని సచిన్ ట్వీట్ చేశారు. ఈ వరల్డ్ కప్‌లో మూడుసార్లు సెంచరీకి దగ్గరగా వచ్చి మిస్ చేసుకున్న కోహ్లీ బుధవారం నాడు మాత్రం 90 పరుగులకు చేరుకున్న తర్వాత కాస్త జాగ్రత్తగానే ఆడాడు. వేగంగానే ఒక్కో పరుగు మాత్రమే తీశాడు. సెంచరీ పూర్తయిన అనంతరం తన్మయత్వానికి లోనయ్యాడు. వెనువెంటనే తనకు ఎదురుగా గ్యాలరీలో ఉన్న సచిన్ టెండూల్కర్‌ను చూస్తూ గౌరవపూర్వకంగా అభివాదం చేశాడు. ఇది గమనించిన సచిన్ కూడా సంతోషంగా లేచి నిలబడి చప్పట్లు కొడుతూ విరాట్‌ను అభినందించాడు.

## రికార్డులకు మారుపేరు విరాట్

భారత క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ 23 ఏళ్ల కేరీర్‌లో ఎన్నో మైలురాళ్లను అధిగమించారు. ఆయన రికార్డును అందుకోవడం ఎవ్వరికీ సాధ్యం కాని పని అని అందరూ భావించారు. కానీ ఆయన్ను ఆరాధించే శిష్యుడిగా కోహ్లీ ఆ రికార్డులను బద్దలు కొట్టాడు. సచిన్ 452 ఇన్నింగ్స్‌లో వన్డేల్లో 49 సెంచరీలు సాధిస్తే కోహ్లీ మాత్రం 279 ఇన్నింగ్స్‌లోనే 50 సెంచరీలను సాధించాడు. వన్డేల్లో వేగంగా పరుగులు చేసే ఆటగాడిగానూ కోహ్లీ రికార్డులకు ఎక్కాడు. సచిన్ సగటు 44.83గా ఉండగా కోహ్లీ అందరికంటే ఎక్కువగా 58.69 సగటుతో ఉన్నాడు. వన్డేల్లో అత్యధిక పరుగులు సాధించిన క్రికెటర్‌గా ప్రపంచంలో కోహ్లీ మూడో స్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం 13,794 పరుగుల మీద ఉన్న కోహ్లీ రెండో స్థానంలో ఉన్న శ్రీలంక బ్యాటర్ సంగక్కర కన్నా 440 పరుగుల వెనుక మాత్రమే ఉన్నారు. ఇంకొద్ది రోజుల్లోనే కోహ్లీ రెండో స్థానానికి చేరుకుంటాడు. ఇక మొదటి స్థానంలో సచిన్ టెండూల్కర్ 18,426 పరుగులతో ఉన్నాడు. వన్డేల్లో ఛేజింగ్‌లో ఎక్కువ సెంచరీలు రికార్డు కూడా కోహ్లీ పేరునే ఉంది. వన్డేల్లో భారత గడ్డపై ఎక్కువ సెంచరీలు చేసిన రికార్డు కూడా కోహ్లీ సొంతం. వన్డేల్లో మాత్రమే కాదు టీ20 క్రికెట్‌లోనూ అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో అత్యధిక పరుగులు సాధించిన రికార్డు విరాట్ పేరు మీదే ఉంది. నాలుగు వేల ఎనిమిది పరుగులతో మొదటి స్థానంలో ఉన్నాడు. ఇక ఐపిఎల్‌లోనూ విరాట్‌దే రికార్డు. ఐపిఎల్ మొత్తం మీద అత్యధిక పరుగులు సాధించిన క్రికెటర్‌గానే కాక ఒక ఎడిషన్‌లో అత్యధిక పరుగులు సాధించిన రికార్డు కూడా విరాట్ కోహ్లీ పేరుపైనే ఉంది. ఈ విధంగా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో రారాజుగా విరాట్ కోహ్లీ అవతరించారు.

### ఒక వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగులు

| | |
|---|---|
| 711 – | విరాట్ కోహ్లీ(2023) |
| 673 – | సచిన్ టెండూల్కర్ (2003) |
| 659 – | మాథ్యూ హేడెన్(2007) |
| 648 – | రోహిత్ శర్మ(2019) |
| 647 – | డేవిడ్ వార్నర్(2019) |

### ఒక వరల్డ్‌కప్‌లో అత్యధిక అర్ధసెంచరీలు

| | |
|---|---|
| 8 – | విరాట్ కోహ్లీ(2023) |
| 7 – | సచిన్ టెండూల్కర్(2003) |
| 7 – | షకీబ్ అల్ హాసన్(2019) |
| 6 – | రోహిత్ శర్మ(2019) |
| 6 – | డేవిడ్ వార్నర్(2019) |

### వన్డేల్లో అత్యధిక సెంచరీలు

| సెంచరీలు | ఇన్నింగ్స్ | ప్లేయర్ |
|---|---|---|
| 50 | 279 | విరాట్ కోహ్లీ |
| 49 | 452 | సచిన్ టెండూల్కర్ |
| 31 | 253 | రోహిత్ శర్మ |
| 30 | 365 | రికీ పాంటింగ్ |
| 28 | 433 | సనత్ జయసూర్య |

### విరాట్ కోహ్లీ ఏ దేశంపై ఎన్ని సెంచరీలు

| | |
|---|---|
| శ్రీలంకపై | 10 |
| వెస్టిండీస్‌పై | 9 |
| ఆస్ట్రేలియాపై | 8 |
| న్యూజిలాండ్‌పై | 6 |
| బంగ్లాదేశ్‌పై | 5 |
| దక్షిణాఫ్రికాపై | 5 |
| ఇంగ్లాండ్‌పై | 3 |
| పాకిస్థాన్‌పై | 3 |
| జింబాబ్వేపై | 1 |

# పుష్కరం తర్వాత
# వరల్డ్ కప్ ఫైనల్‌కు భారత్



ముంబయి: వరల్డ్‌కప్ 2023లో వరుస విజయాలతో జోరుమీదున్న భారత్ క్రికెట్ టీమ్ సెమీ ఫైనల్లోనూ విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. బుధవారం ఇక్కడి వాంఖేడ్ స్టేడియంలో ఉత్కంఠగా జరిగిన మ్యాచ్‌లో న్యూజీలాండ్‌ను 70 పరుగుల తేడాతో ఓడించింది. గత రెండు వరల్డ్‌కప్‌లలో సెమీ ఫైనల్లోనే న్యూజీలాండ్ చేతిలో ఓడిన భారత్ ఈసారి మాత్రం ప్రతీకారం తీర్చుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 397 పరుగుల భారీ స్కోర్‌ను నమోదు చేయగా భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చివరల్లో తడబడిన కివీస్ 48.5 ఓవర్లలో 327 పరుగులకు ఆలౌట్ అయ్యింది. డారెల్ మిచ్చెల్ వీరోచిత పోరాటం చేసి 134 పరుగులు చేసినప్పటికీ భారీ స్కోర్ చేధించలేక కివీస్ ఆలౌట్ అయ్యింది. భారత జట్టులో బ్యాటింగ్‌లో విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్‌లు సెంచరీలు చేయగా బౌలింగ్‌లో మహ్మద్ షమీ ఏడు వికెట్లు తీసి కివీస్ ఓటమికి ప్రధాన కారకుడు అయ్యాడు. 2011లో భారత్‌లో జరిగిన వరల్డ్‌కప్‌లో ఫైనల్‌కు చేరి టైటిల్ విజేతగా నిలిచిన భారత్ 12 ఏళ్ల తర్వాత మళ్లీ ఫైనల్‌కు చేరుకుంది. నేడు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరగనున్న సెమీఫైనల్ మ్యాచ్‌లో విజేతతో వచ్చే ఆదివారం జరగబోయే ఫైనల్ మ్యాచ్‌లో భారత్ తలపడుతుంది.

398 భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు రంగంలోకి దిగిన కివీస్ కూడా ధాటిగానే ఇన్నింగ్స్ ప్రారంభించింది. అయితే షమీ వరుస ఓవర్లలో రెండు వికెట్లు తీసి కివీస్‌కు బ్రేకులు వేశాడు. డెవిన్ కాన్‌వే, రచిన్ రవీంద్ర చెరి 13 పరుగులకే పెవిలియన్ చేరుకున్నారు. ఆ తర్వాత కెప్టెన్ విలియమ్‌సన్, మిచ్చెల్ ఇన్నింగ్స్‌ను సరిదిద్దుతూనే వేగంగా పరుగులు రాబట్టారు. మిచ్చెల్ సెంచరీ పూర్తి చేసుకోగా విలియమ్‌సన్ అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. తిరిగి బౌలింగ్‌కు వచ్చిన షమీ మరోసారి కివీస్‌ను దెబ్బకొట్టాడు. ముందు విలియమ్‌సన్‌ను ఔట్ చేశాడు. ఆ తర్వాత వెనువెంటనే టామ్ లాథమ్‌ను ఔట్ చేశాడు. మిచ్చెల్ మాత్రం నిలకడగా ఆడుతూ రన్‌రేట్‌ను పెంచే ప్రయత్నం చేశాడు. కానీ ఆ తర్వాత వరుసగా వికెట్లు పడిపోవడంతో రన్‌రేట్ బాగా పెరిగిపోయింది. మిచ్చెల్‌ను కూడా షమీ అవుట్ చేయడంతో కివీస్ ఓటమి పూర్తిగా ఖరారు అయ్యింది.

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ భారీ స్కోర్‌ను నమోదు చేసింది. టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ అంతా రాణించడం, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ సెంచరీలు చేయడంతో భారత్ నాలుగు వికెట్ల నష్టానికి 397 పరుగుల భారీ స్కోర్‌ను నమోదు చేసింది. ఓపెనర్లు రోహిత్ శర్మ, శుబ్‌మన్‌గిల్ శుభారాన్నిచ్చారు. కెప్టెన్ రోహిత్ శర్మ మొదటి బాల్ నుంచే దూకుడుగా ఆడడం ప్రారంభించాడు. వరుస సిక్సర్లు, ఫోర్లతో చెలరేగిపోయాడు. దీంతో మొదటి ఐదు ఓవర్లలోనే 50 పరుగుల దాకా వచ్చాయి. కివీస్ పేసర్లు ట్రెంట్ బౌల్ట్, సౌథీని రోహిత్ శర్మ టార్గెట్ చేయడంతో వెంటనే స్పిన్నర్ శాంటర్న్‌ను కివీస్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ తెచ్చాడు. రోహిత్ శర్మ శాంటర్న్‌కు బాదేశాడు. రోహిత్ శర్మ 47 పరుగుల వద్ద సౌథీ బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించగా కేన్ విలయమ్‌సన్ అద్భుత క్యాచ్‌తో వెనుదిరగాడు. రోహిత్ ఉన్నంత సేపు ఆచితూచి ఆడిన శుబ్‌మన్ గిల్ ఆ తర్వాత చెలరేగి ఆడాడు. గిల్‌కు కోహ్లీ తోడయ్యాడు. ఇద్దరూ కలిసి పరుగుల బోర్డును పరిగెత్తించారు. మొదటి పది ఓవర్లకు భారత్ ఒక వికెట్ నష్టానిని 84 పరుగులు చేసింది. దూకుడిగా ఆడిన శుభ్‌మన్ గిల్ 41 బంతుల్లో ఏడు ఫోర్లు, ఒక సిక్స్‌తో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈలోపు కోహ్లీ కూడా వేగంగా పరుగులు రాబట్టడం ప్రారంభించాడు. 79 పరుగుల వద్ద శుబ్‌మన్ గిల్ రిటైర్డ్ హర్ట్‌గా పెవిలియన్‌కు వెళ్లాడు. అతడి కాళ్ల నరాలు పట్టేయడంతో మైదనాన్ని వీడాల్సి వచ్చింది. ఆ తర్వాత కోహ్లీకి శ్రేయస్ అయ్యర్ తోడయ్యాడు. ఇద్దరూ కలిసి స్కోర్‌బోర్డును పరుగులెత్తించారు. ఈలోపు కోహ్లీ తోపాటు శ్రేయస్ అయ్యర్ కూడా అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. వేగంగా ఆడిన కోహ్లీ సెంచరీ వైపు దూసుకెళ్లాడు. కోహ్లీ తన వన్డే కేరీర్‌లో 50వ సెంచరీ సాధించి సచిన్ పేరిట ఉన్న రికార్డును తిరగరాశాడు. మరోవైపు శ్రేయస్ అయ్యర్ దూకుడగా ఆడుతున్నాడు. 117 పరుగుల వద్ద కోహ్లీ భారీ షాట్‌కు ప్రయత్నించి టిమ్ సౌథీ బౌలింగ్‌లో కాన్‌వేకు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన కేఎల్ రాహుల్ కూడా దూకుడుగా ఆడాడు. శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ కలిసి జట్టు స్కోర్‌ను 350 పరుగులు దాటించాడు. శ్రేయస్ అయ్యర్ కూడా సెంచరీ పూర్తి చేసుకొని భారీ షాట్‌కు ప్రయత్నించి ట్రెంట్ బౌల్ట్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. శ్రేయస్ 70 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఎనిమిది సిక్స్‌లతో 105 పరుగులు చేశాడు. సూర్యకుమార్ యాదవ్ ఒక పరుగు చేసి అవుటయ్యాడు. కెఎల్ రాహుల్ ఐదు ఫోర్లు, రెండు సిక్స్‌లతో 39 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.





### నాల్గొవసారి వరల్డ్‌కప్ ఫైనల్‌కు భారత్

న్యూజీలాండ్‌పై విజయంతో ఫైనల్ చేరిన భారత్ వరల్డ్‌కప్ చరిత్రలో ఇలా టైటిల్ పోరుకు చేరుకోవడం ఇది నాల్గొవసారి. ఇందులో రెండుసార్లు భారత్ టైటిల్ నెగ్గింది. మొదటిసారిగా 1983లో కపిల్‌దేవ్ నేతృత్వం లో భారత్ సేన చారిత్రాత్మక విజయాలను నమోదు చేసి వరల్డ్‌కప్‌ను కైవసం చేసుకుంది. ఆతర్వాత 1987, 1996లలో సెమీఫైనల్ వరకు మాత్రమే రాగలిగింది. ఆ తర్వాత 2003 సౌరవ్ గంగూలీ నేతృత్వంలో భారత్ జట్టు ఫైనల్ వరకు చేరింది. కానీ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఘోరంగాఓడిపోయింది. కానీ 2011లో మాత్రం మహేంద్రసింగ్ ధోని నేతృత్వంలో భారత్ జట్టు రెండోసారి వరల్డ్‌కప్‌ను సొంతం చేసుకుంది. ఫైనల్లో శ్రీలంకను ఓడించి టైటిల్‌ను సాధించింది. ఆ తర్వాత 2015, 2019లలోనూ భారత్ సెమీ ఫైనల్‌కు చేరుకుంది. ఈ రెండుసార్లు న్యూజీలాండ్ చేతిలోనే ఓడిపోయింది. కానీ ఈసారి మాత్రం చరిత్రను తిరగరాసి న్యూజీలాండ్‌పై ప్రతీకారం తీర్చుకొని ఫైనల్‌కు చేరుకుంది.

# సీఎం జగన్ వెన్నులో వణుకు మొదలైంది

## ప్రభుత్వాన్ని ఓడించేందుకు జనసేన, టీడీపీ లక్ష్యం

మంత్రాలయం (చైతన్యరథం): టీడీపీ, జనసేన కలయిక వల్ల సీఎం జగన్ వెన్నులో వణుకు మొదలైందని టీడీపీ మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. మంగళవారం టీడీపీ మండల కన్వీనర్ పన్నగ వెంకటేశ్ నివాసం వద్ద టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిక్కారెడ్డితో పాటు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బి.లక్ష్మన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లో జగన్ ప్రభుత్వాన్ని ఓడించేందుకు జనసేన, టీడీపీ సమన్వయంతో ముందుకు వెళు న్నట్లు తెలిపారు. టీడీపీ విధి విధానాలు, జనసేన విధానా లకు అనుగుణంగా ప్రజల్లోకి తీసుకెళ్లి జగన్ ప్రభుత్వం చేస్తున్న మోసా లను ప్రజలకు వివరించడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో ఆయా పార్టీల నాయకులు పన్నగ వెంకటేశ్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బూదూరు మల్లికార్జునరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి ఎల్లారెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, విజయరామిరెడ్డి, అశోక్ రెడ్డి, అండే హనుమంతు, నక్కి వెంకటేశ్, నాగరాజు, మేకల నరసింహులు, బెస్త ఈరన్న, యేబు, రాగన్న పాల్గొన్నారు.



## నాటి చంద్రబాబు ముందుచూపే..

# నేటి మా ఉన్నతికి కారణం

## యువత మనోగతం

తాజా వార్తల ప్రకారం ఉన్నత చదువుల కోసం 2022-23లో అమెరికా వెళ్లిన భారతీయ విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్య 35 శాతంకుపైగా భారీగా పెరిగింది. వీరిలో ఎక్కువగా తెలుగువారే. అందులోనూ కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో ఎంఎస్ చదువు కోసం వెళ్లినవారే. ఇది గత 25 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో వెల్లివిరిసిన ఒక విప్లవానికి పొరాకాష్ట.

గత పాతికేళ్లుగా అమెరికాలోనే కాక తెలుగు విద్యార్థులు ఉమ్మడి ఆంధ్ర, పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడులతో పాటు పలు ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ కోర్సుల్లో బీటెక్, ఎంటెక్ చదివి ఐటీ రంగంలో మంచి వేతనాలతో కూడిన ఉద్యోగాలు సంపాదించి ఒక బృహత్తరమైన సామాజిక, ఆర్థిక మార్పుకు బలమైన పునాదులు వేశారు.

ఈ విప్లవంలో భాగంగా పలువురు యువతీ యువకులు మంచి ఉద్యోగాలు సాధించి పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాల్లో పెను మార్పులు సృష్టించారు. దీంతోపాటు పలువురు మహిళలు ఆర్థికంగా సాధికారతను సాధించి.. దీంతోపాటు వచ్చిన స్వతంత్ర నిర్ణయాత్మక శక్తితో తమ వ్యక్తిగత జీవితాలను తామే తీర్చిదిద్దుకుంటూ శతాబ్దాలుగా సమాజాన్ని పీడిస్తున్న లింగ వివక్షతకు అడ్డుకట్ట వేయగలిగారు. తల్లిదండ్రులు సూచించిన యువకుడిని తలవంచుకొని కల్యాణమాడే స్థితి నుంచి తమకు నచ్చినవాడిని తామే ఎంచుకునే స్థితికి ఎదగటం సామాజికంగా చిన్న విషయం కాదు.

ఈ విధమైన సామాజిక, ఆర్థిక మార్పులకు శ్రీకారం చుట్టింది గత పాతికేళ్లుగా ఐటీ రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పు.. తద్వారా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోగలిగిన తెలుగు యువతీ యువకులు.

**చంద్రబాబు విజన్**

ఆర్థిక వ్యవస్థ ప్రపంచీకరణ నేపథ్యంలో అన్ని దేశాల్లో వివిధ రంగాల ఉత్పాదక సామర్థ్యం (ప్రొడక్టివిటి) ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ఈ కీలక సామర్థ్యాన్ని పెంచటానికి సమాచార సాంకేతిక విజ్ఞానం ఒక బృహత్తరమైన సాధకంగా రూపొందింది. దీని కారణంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజి వాడకం అనివార్యమైంది. ఈ నేపథ్యంలో.. అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో ఎంతో ముందుచూపుతో ఐటీ విప్లవానికి తెరతీశారు నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు.

ఇటీవల రజతోత్సవం (సిల్వర్ జుబ్లి) జరుపుకున్న హైదరాబాద్ లోని హైటెక్ సిటీ చంద్రబాబు ముందుచూపుకు సజీవ సాక్షాత్కారం. ఆర్థిక శాస్త్రం చదివిన రాజకీయవేత్త అయిన చంద్రబాబు.. గ్లోబలైజేషన్ నేపథ్యంలో ఐటి ప్రాముఖ్యత, దానివలన యువతకు లభించనున్న అవకాశాలను ఎంతో ముందుచూపుతో గ్రహించి నిర్మించారు హైటెక్ సిటీ. దాని నిర్మాణానికి ఆయన నడుం కట్టినప్పుడు.. కంప్యూటర్లు కూడు పెడతాయా? అని పలువురు తేలిగ్గా మాట్లాడారు. అలంటివారందరికి నేడు కనువిప్పు కలిగింది.

మన అదృష్టమో ఏమో గాని.. గ్లోబలైజేషన్, సంస్కరణలు మొదలైన టైమ్ లోనే చంద్రబాబు సీఎం అయ్యారు. గ్లోబల్ అవసరాలకు తగ్గట్టుగా ఫ్లై ఓవర్ల కాన్సెప్ట్ తెచ్చారు. ఇన్ ఫ్రా డెవలప్ అయితే కంపెనీలు వస్తాయి.. కంపెనీలు వస్తే ఉద్యోగాలు వస్తాయి. మరి ఉద్యోగాలు చేయడానికి మనోళ్లు రెడీగా ఉండాలిగా.. ఆ క్వాలిఫికేషన్స్ ఉండాలిగా.. ఇలా ఇవన్నీ ఆలోచించిన చంద్రబాబు ముందు ఇంజనీరింగ్ కాలేజీలు పెంచారు. అలా ఎడ్యుకేషన్ లో ఫౌండేషన్ వేసేశారు. అమెరికా వెళ్లి బిల్ గేట్స్ తో సహా ఐటీ కంపెనీల అధినేతలను కలవడానికి స్వయంగా వెళ్లి అమెరికా రోడ్లపై తిరిగారు. టైమ్ ఇవ్వడం కుదరదన్న బిల్ గేట్స్.. ఐదు నిముషాలు టైమ్ ఇచ్చి.. తీరా చంద్రబాబు కలిశాక గంట సేపు మాట్లాడేశారు. ఎందుకంటే చంద్రబాబు ప్రజంటేషన్ తో బిల్ గేట్స్ కి కాన్ఫిడెన్స్ వచ్చేసింది. అలా ఐటీ కంపెనీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్ అయ్యేలా అప్పట్లోనే చంద్రబాబు పని మొదలెట్టేశారు. చాలామంది తల్లిదండ్రులు చంద్రబాబు చెప్పిన మాటలతోనే ఇంప్రెస్ అయి.. పిల్లలను ఇంజనీరింగ్ చేయించడమే కాక అమెరికాకు పంపి ఎం.ఎస్ చేయించారు. పిల్లలను పంపడానికి ఆ రోజుల్లో పేరెంట్స్ పొలాలను అమ్మారు. కాని నేడు ఆ పిల్లలే డబ్బులు పంపితే మళ్లీ ఆస్తులను కొంటున్నారు. అదే ఫైనాన్షియల్ సర్కిల్ అంటే. దీనిన చంద్రబాబు ముందే ఊహించగలిగారు కాబట్టే ఆయనను విజనరీ అంటారు.

2014లో రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్ర క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. దాని పునర్ నిర్మాణం చంద్రబాబు వల్లనే సాధ్యమౌతుందనుకుని ఆయనను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు ప్రజలు. ఏదో చేస్తారనే సీఎంను చేశారు ప్రజలు. దానికి తగ్గట్టే అమరావతిని ప్లాన్ చేశారు. డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ తరహాలో భూములు ఇస్తే పెట్టుబడులు పెట్టేలా .. వారి నుంచి వచ్చే డెవలప్ మెంట్ ఫీజు నుంచే రాజధానిని కట్టేలా వర్కవుట్ చేశారు. ఈ మోడల్ చూసి బిజినెస్ సర్కిల్స్ ఆశ్చర్యపోయాయి. కాకపోతే అది ఎగ్జిక్యూషన్ అవుతున్న సమయంలో అధికారం పోవటంతో అన్నీ ఆగిపోయాయి. హైదరాబాద్ తెలంగాణకు ఒక సోర్స్ ఆఫ్ ఇన్ కమ్ లా ఎలా ఉందో.. ఇప్పటికి అమరావతి కూడా ఏపీకి అలాగే ఉండేది. చాలామంది ఆంధ్రులు హైదరాబాద్ రాగానే బిల్డింగులు, కంపెనీలు చూసి ఇలా మనవైపు ఎప్పుడు అవుతుందో.. అదే చంద్రబాబు కంటిన్యూ అయి ఉంటే ఇంత కాకపోయినా ఎంతో కొంత అయి ఉండేది అని బాధపడకుండా ఉండరు.

సగటు రాజకీయ నాయకుడు నేడు తన పబ్బం గడుపుకోవాలని మాత్రమే ఆలోచిస్తాడు. చంద్రబాబు వంటి దార్శనికుడు నేటితోపాటు ప్రజలు, యువత రేపటి గురించి కూడా ఆలోచించి తదనుగుణంగా చర్యలు చేపడతారు. అట్టి విజన్ వలన ఎంతో లాభించింది మా తరం. నాలుగైదు తరాల్లో రాగలిగిన మార్పును చంద్రబాబు కేవలం ఒక తరంలోనే సాధించి చూపెట్టారు. నిరాశ, నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్న యువతకు ఉజ్వల భవిష్యత్తును ఆవిష్కరింపజేశారు. ఈ విప్లవాత్మక మార్పులకు ఆద్యుడైన నారా చంద్రబాబునాయుడును తెలుగు యువత ఎన్నటికి మరువలేదు. అట్టివారిలో మేమిద్దరం కూడా!

శ్రీహర్ష నల్లూరు,
ఆర్కే

# బాబు వస్తేనే జాబు

యువతంటే మార్పును ఆశించే నవతరం. అవకాశాలను అందిపుచ్చుకొని భవితకు బాటలు వేసుకునే శక్తి. తలుచుకుంటే ఏదైనా సాధించే ఆత్మవిశ్వాసం వారి సొంతం. కానీ నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని యువశక్తి నిర్వీర్యమైపోతోంది. వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో ఉపాధి, ఉద్యోగాలు లేక కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతుంటే మరికొంత మంది గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి చెడు వ్యసనాలకు బానిసై తమ విలువైన జీవితాన్ని పాడుచేసుకుంటున్నారు. వీటన్నింటికీ కారణం వైసీపీ అసమర్థ, అవినీతి, అరాచక పాలనే.

**ఎన్నికల ముందు నోటిఫికేషన్ పేరుతో జగన్‌రెడ్డి డ్రామాలు**

ఎన్నికలకు ముందు 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అన్న జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పి నిరుద్యోగుల్ని నిలువునా ముంచారు. జగన్ రెడ్డి అసమర్థ, అవినీతి, దోపిడి పాలన వల్లే రాష్ట్రానికి కంపెనీలు, పెట్టుబడులురాక యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ పాపం జగన్ రెడ్డి ప్రభుత్వానిదే. డిగ్రీ, పీజీ, బీటెక్, ఎంటెక్ వంటి కోర్సులు చదివి కొంత హమాలీ పనులు, పొలం పనులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. లక్షకుపైగా ఎస్సీ,ఎస్టీ,బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీలున్నా.. ఈ ప్రభుత్వం భర్తీ చేయకుండా అవర్గాల యువతకు ద్రోహం చేసింది. టీడీపీ 5 ఏళ్ల పాలనలో రెండు సార్లు డీఎస్సీ నిర్వహించి 18 వేలకు పైగా ఉద్యోగాలు ఇవ్వటం జరిగింది. కానీ ప్రతి ఏటా డీఎస్సీ జరుపుతామని చెప్పిన జగన్?? ?నాలుగున్నరేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. రాష్ట్రంలో సుమారు 20 వేలకు పైగా పోలీసు ఉద్యోగాలు ఖాళీలున్నా పూర్తి స్థాయిలో భర్తీ చేయటం లేదు. ఎన్నికల ముందు గ్రూప్-2 ఉద్యోగాల పేరుతో యువతను వంచించేందుకు జగన్‌రెడ్డి సిద్ధమయ్యారు. టీడీపీ హయాంలో రెండు గ్రూప్-2 నోటిఫికేషన్లు ఇవ్వటం జరిగింది. కానీ జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్లలో కనీసం ఒక్క గ్రూప్ 2 పోస్టు భర్తీ చేయకుండా ఇప్పుడు ఎన్నికల ముందు నోటిఫికేషన్‌తో నిరుద్యోగుల్ని మోసం చేస్తున్నారు. నవంబర్ చివరిలో నోటిఫికేషన్ ఇస్తామంటున్నారు, గ్రూప్-2 నోటిఫికేషన్‌ను పూర్తిచేయాలంటే ఆరు నెలల సమయం కావాలి. నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత సుమారు మూడు నెలలకు ప్రిలిమ్స్ నిర్వహిస్తారు. అనంతరం 20 రోజుల్లో ఫలితాలు ఇచ్చినా, ఆ తర్వాత మెయిన్స్ నిర్వహణకు రెండు నుంచి మూడు నెలల సమయం పడుతుంది. అంటే మొత్తంగా ఆరు నుంచి 8 నెలల సమయం కావాలి. దీంతో ఈ ప్రభుత్వంలో కేవలం ప్రిలిమ్స్ పరీక్షలు మాత్రమే జరుగుతాయని స్పష్టమవుతోంది. మెయిన్స్ నిర్వహించేలోగా సార్వత్రిక ఎన్నికలు అయిపోతాయి, ఆ తర్వాత ఏర్పాటయ్యే ప్రభుత్వమే మెయిన్స్ నిర్వహించి ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ తెలిసి కేవలం ఓట్ల కోసం ఎన్నికల ముందు జగన్‌రెడ్డి నోటిఫికేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారు.

**జగన్ రెడ్డి కమీషన్ల కక్కుర్తితో తరలిపోయిన కంపెనీలు, పరిశ్రమలు**

టీడీపీ పాలనలో పరిశ్రమల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే కాక రూ. 15 లక్షల కోట్ల పెట్టుబడులతో 34 లక్షల మంది యువతకు ఉపాధి, ఉద్యోగాలకు ప్రణాళికలు సిద్ధం చేసింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టుబడులు తీసుకురాగపోగా కమీషన్ల కోసం ఉన్న కంపెనీలను తరిమేసి యువత భవిష్యత్‌ను నాశనం చేసింది. జగన్ రెడ్డి, వైసీపీ నేతల కమీకషన్ల కక్కుర్తి వల్ల రాష్ట్రంలోని కంపెనీలు, పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోతున్నాయి. అమర్ రాజా బ్యాటరీస్, కియా అనుబంధ సంస్థలు, జాకీ పరిశ్రమ, ఏషియన్ పేపర్ మిల్స్ వంటి అనేక పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. చంద్రబాబు నాయుడి పాలనలో రూ.15 వేల కోట్ల పెట్టుబడుల ద్వారా 32 లక్షల మందికి ఉద్యోగాల కల్పనతో ఎ.వో.యూలు కుదుర్చుకున్నారు. ఇందులో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీలో గ్రౌండ్ అయ్యాయి. వీటి ద్వారా 5.13 లక్షల మందికి ఉద్యోగాలు, ఉపాధి లభించాయి. లోకేష్ ఐటి శాఖా మంత్రి అయ్యే నాటికి రాష్ట్రంలో ఐటి ఉద్యోగుల సంఖ్య కేవలం 5 వేల మంది మాత్రమే. ఐటి ఉద్యోగులు సంఖ్యను 34 వేలకు పెంచిన ఘనత లోకేశ్‌దే. జగన్ రెడ్డి సీఎం అయిన తర్వాత పరిశ్రమలపై దాడులతో పెట్టుబడులు ఆగిపోయాయి. మరో వైపు వైసీపీ పాలనలో ఐటీ రంగం పూర్తిగా కుప్పకూలిపోయింది. ఐటీ, సాఫ్ట్వేర్ ఎగుమతుల్లో ఏపీ పరిస్థితి అట్టడుగు స్థానానికి పడిపోయినట్టు రాజ్యసభలో (23.12.2022) కేంద్రం వెల్లడించింది. ఆ గణాంకాల ప్రకారం దక్షిణాదిన ఎస్టీపీఐ రిజిస్టర్డ్ యూనిట్ల ద్వారా గత మూడేళ్లలో చేసిన సాఫ్ట్వేర్ ఎగుమతుల్లో రాష్ట్రం అట్టడుగు స్థానంలో ఉంది. కర్నాటక మొదటి స్థానం, మహారాష్ట్ర ద్వితీయ స్థానం, తెలంగాణ మూడోస్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో వరుసగా తమిళనాడు, కేరళ, ఒడిసా రాష్ట్రాలు నిలిచాయి. ఆపై ఆంధ్రప్రదేశ్ ఏడవ స్థానానికి అట్టడుగుకు జారిపోయింది. సెజ్ల కింద నమోదైన యూనిట్ల నుంచి చేసిన సాఫ్ట్వేర్ ఎగుమతుల్లో కూడా గత మూడేళ్లలో ఎగుమతులతో ఆంధ్రప్రదేశ్ అథమ స్థానంలోనే ఉంది. అదానీ డాటా సెంటర్ రూ.70వేలకోట్లు, రిలయన్స్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ రూ.15వేలకోట్లు, లులూ గ్రూప్, రూ.2వేల కోట్లు, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, మెడ్ టెక్ జోన్, సింగపూర్ స్టార్టప్ సంస్థలు రూ.50వేలకోట్లు, హెచ్ సిఎల్, ఐబిఎం, ఫిన్ టెక్, హెచ్ఎస్ బిసి, విశాఖ రుషికొండ ఐటి సెజ్ లో 14కంపెనీలు, గన్నవరం మేథా టవర్స్‌లో ఐటి కంపెనీలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి.

**నాడు హోదాతో ఉద్యోగాల విప్లవం... నేడు కేసుల మాఫీ కోసం తాకట్టు**

నాడు హోదాతోనే ఉద్యోగాల విప్లవం అన్న జగన్ నేడు హోదాను కేసుల మాఫీకే తాకట్టు పెట్టారు. వైసీపీ ఎంపీలు ప్రధాని కాళ్లకు మొక్కటం తప్ప ఏనాడైనా పార్లమెంట్‌లో హోదా గురించి కేంద్రాన్ని ప్రశ్నించారా? మరోవైపు వేలాది మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తొలగించి వాళ్ల కుటుంబాలను రోడ్డున పడేశారు. ఏపీపీఎస్సీని అక్రమాలకు నిలయంగా మార్చి అనర్హులకు ఉద్యోగాలు కట్టబెట్టి వ్యవస్థ ప్రతిష్ట మంటగలుపుతున్నారు. టీడీపీ హయాంలో ప్రతి నెలా 6 లక్షల మందికి నిరుద్యోగ భృతి ఇస్తే వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పోరేషన్లు, సబ్సిడితో బ్యాంకు రుణాల ద్వారా చంద్రబాబునాయుడు నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పిస్తే జగన్ రెడ్డి వాటిని రద్దు చేసి నిరుద్యోగుల పొట్టకొట్టారు. రాష్ట్రాన్ని గంజాయి, హెరాయిన్, డ్రగ్స్, నాసికరం మద్యంకి నిలయంగా మార్చి యువతను నిర్వీర్యం చేస్తున్నారు. చంద్రబాబునాయుడు విద్యార్థి, యువతకు అన్ని విధాల అండగా నిలిస్తే.. జగన్ రెడ్డి మాత్రం తన అవినీతి, అరాచక పాలనతో విద్యార్థి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసి యువత భవిష్యత్‌ని ప్రశ్నార్థకం చేశారు. యువతకు టీడీపీ బలమైన హామీ ఇస్తోంది. టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే యేటా ప్రతి జనవరిలో జాబ్ కేలండర్ విడుదల చేస్తాం. 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా టీడీపీ-జనసేన ప్రభుత్వం పనిచేస్తుంది. ఉద్యోగాలు వచ్చేదాకా నిరుద్యోగ యువతకు భృతిగా నెలకు రూ.3 వేలు అందించటం జరుగుతుంది. రాష్ట్రంలో యువత, నిరుద్యోగులు బాబు వస్తేనే జాబు వస్తుందన్న విషయం గమనించాలి. యువత భవిత కోసం, ప్రజల బతుకు కోసం... రాష్ట్ర భవిష్యత్ కోసం వచ్చే ఎన్నికల్లో వైసీపీ పాలనకు చరమగీతంపాడి టీడీపీ-జనసేన ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

శ్రీరామ్ చినబాబు, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు

# మహా నియంతలే నేలమట్టం అయ్యారు.. పిల్ల ఫాసిస్టు ఎంత?

నియంత లెవ్వరూ ఎప్పుడు విజేతలు కాలేరు, తిరుగులేని ప్రజాభిమానంతో అధికారం చేపట్టిన ఇండోనేషియా ఒకప్పటి ఉగాండా మాజీ అధ్యక్షుడు ఈ డీ అమీన్, లిభియా మాజీ అధ్యక్షుడు కల్నన్ గడాఫీ మొదలైన వారికి చివరి రోజులు ఎలాగడిచాయో కళ్ళ ముందు కనిపిస్తున్న సజీవ సాక్ష్యాలు,కావునా అధికారం వుందని జగన్ రెడ్డి మిడిచిపడవద్దు, అన్నిరోజులు మీవి కావన్న వాస్తవాన్ని తెలుసుకోవాలి , మీకు రోజులు దగ్గర పడ్డాయి. ఎదో ఒక రోజు ఈ పరిస్తితి రాబోతుందని ఊహించుకోండి. జగన్ రెడ్డి రాక్షస సంస్కృతి రోజు, రోజుకి విషమిస్తుంది. మూల్యం చెల్లించక తప్పదు. అధికారం శాశ్వతం కాదు. నాకు తిరుగు లేదు, ఎదురులేదు అనుకొని విర్రవీగిన నియంతలు ఎందరో కాలగర్భంలో కలిసిపోయారు. ప్రజానీకం తిరగబడితే మహ నియంతలే నేలమట్టం అయిన విషయం గుర్తించండి.అధికారమదంతో కన్నుమిన్ను గానకుండా అందరిపై అక్రమ కేసులు పెట్టి సునాకానందం పొందుతున్నారు. అరాచకుడు పాలకుడై ప్రజాస్వామ్యాన్ని నుగ్గు,నుగ్గు చేస్తున్నాడు. చట్టం, న్యాయం, ధర్మం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగంతో నాకు సంభంధంలేదు. నేను చేసిందే చట్టం, నేను చెప్పిందే వేదం,నేను రాసిందే రాజ్యాంగం అన్న విధంగా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలకు వలువలు ఊడపెరకడంలో జగన్ రెడ్డి ప్రతిభ వెలిగిపోతుంది. ఆంధ్రప్రదేశ్‌లో పౌరజీవనం పెను చీకటిలో మగ్గుతుంది. రాజ్యాంగం ప్రభోధిస్తున్న విలువలు కనుమ రుగు అయ్యాయి. పౌర హక్కులకు రక్షకులుగా పనిచేయాల్సిన పోలీసులు అధికార పార్టీ నాయకుల సేవలో తరిస్తున్నారు. పౌరుల పీక నులమడం నరహంతక, నియంతల నైజం, ఆంధ్రప్రదేశ్ లో నేరగాళ్ల వర్గంగా పోలీసు వ్యవస్థ అప్రదిష్ట మూటగట్టుకొన్నది. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ ఏపీ పోలీసుల నిఘంటువులో మరుగున పడిపోయింది. రాష్ట్రంలో ఎంపిక చేసిన కొందరు పోలీసులే రాష్ట్రాన్ని పాలిస్తున్నారు.

నిత్యం ప్రతిపక్ష నాయకులుపై కేసులు పెట్టడం, జైలుకు పంపడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారు జగన్ రెడ్డి. ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతలను ప్రజల మధ్య లేకుండా చేయ్యాలనే దురాలోచనతో వ్యవహరిస్తున్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి ఈ చర్యలకు దిగడమంటే కోట్లాది రూపాయలను ఉచితాల కింద నాలుగున్నరేళ్లుగా పంపకం చేస్తున్నా జగన్ రెడ్డికి గెలుపు మీద నమ్మకం లేకపోవడంతో అడ్డదారిలో అధికారంలోకి రావాలని చూస్తున్నారు. పులివెందులలో తన రాజకీయ ప్రత్యర్థి బీటెక్ రవిని జగన్ రెడ్డి అరెస్ట్ చేయించడం పిరికి పంద చర్య అని చెప్పాలి. ప్రధానంగా ముఖ్యమంత్రికి పులివెందులలో కూడా ఓటమి ఫోబియా పట్టుకున్నది. ఎప్పుడో పది నెలల నాడు జరిగిన చిన్న కేసుకు సంబంధించి దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగిన చందంగా బిటెక్ రవిని అరెస్టు చెయ్యడం సిగ్గుచేటు.జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రారంభించే ముందు జనవరి 25న కడప చేరుకుని దేవుని కడప లోని వేంకటేశ్వరస్వామి ఆలయం, పెద్ద దర్గా, మరియాపురం చర్చిల్లో పార్థనలు చేసేందుకు వచ్చిన లోకేశ్‌కు స్వాగతం పలికేందుకు బీటెక్ రవి పార్టీ కార్యకర్తలతో కలసి అక్కడకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు, ఎయిర్‌పోర్టు సిబ్బంది అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వాగ్వాదం జరిగింది. అప్పట్లో బీటెక్ రవిపై వల్లూరు పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ 324 కింద కేసు నమోదు చేసి పది నెలలు దాటింది. ఎప్పుడో పది నెలల కిందట పోలీసులను అడ్డుకున్నారంటూ పెట్టిన కేసును.దానిని ఇప్పుడు నాన్ బెయిలబుల్‌గా మార్చారు. పది నెలలుగా బీటెక్ రవి అందుబాటులో లేరని ఇప్పుడు అరెస్టుచేశాం అంటూ పోలీసులు మాట్లాడటం సిగ్గు చేటు. ఎన్నికల నాటికి రాజకీయ ప్రత్యర్థులు అందరినీ అరెస్ట్ చేసి జైళ్లలో పెట్టి మళ్ళీ అధికారంలోకి రావాలన్న దుర్బుద్ధితో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు. తానొక పెద్ద పోటుగాడినని చెప్పుకొనే జగన్ రెడ్డి చివరికి ఒక ఎమ్మెల్సీగా వున్న బీటెక్ రవిని అరెస్టు చేసి, రాజకీయంగా అణచివేసి ఎన్నికల్లో గెలవాలి అనుకోవడం జగన్ రెడ్డి అసమర్థతకు నిదర్శనం. నిజంగా జగన్ రెడ్డికి పులివెందులలో ప్రజాబలం ఉంటే ప్రజాస్వామ్య బద్దంగా రవిపై గెలవాలి. అంతే తప్ప పోలీసులను అడ్డం పెట్టుకొని,ప్రత్యర్థిని అక్రమ అరెస్టు చేయించి ఎన్నికల్లో గెలవాలి అనుకోవడం జగన్ చేతకానితనానికి నిదర్శనం. కావునా అధికారం ఉందని ఎగిరెగిరి పడవద్దు. మహా,మహా నియంతలే కాలగర్భంలో కలిసిపోయారు. ఇప్పటి కైనా సెల్ఫ్ గోల్ కొట్టుకోవడం మానుకొని ఈ నాలుగైదు నెలలు అయినా ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన చేయాలని ప్రజలు కోరుకొంటున్నారు.

పులివెందులలో వైఎస్ జగన్‌కు బీటెక్ రవి గట్టిగా సవాలుగా మారారు. జగన్‌కు కంట్లో నలుసుగా మారారు. అప్పటి నుంచి రవి పై గురి పెట్టారు. ఈ క్రమంలోనే బీటెక్ రవిని అక్రమ అరెస్టు చెయ్యడం జరిగింది. ఎప్పుడో టీడీపీ ప్రభుత్వ హయాంలో పులివెందులలో జరిగిన ఓ కేసులో చెన్నై ఎయిర్‌పోర్టులో ఆయనను అరెస్టు చేసారు. అప్పటినుంచి బీటెక్ రవి కూడా దూకుడు పెంచారు. ఇటీవల పులివెందులలో కార్పొరేట్ స్థాయిలో టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ వైసీపీ నుంచి టీడీపీలోకి పలువురిని చేర్చుకోవడంతో జగన్ కి దిక్కు తోచక సొంత జిల్లాలో పాత కేసులు తిరగదోడి మరీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిలను అరెస్టు చేయిస్తున్నారు. ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డిని హత్యాయత్నం కేసులో అరెస్టు చేసిన మరుసటి రోజే బీటెక్ రవిని అరెస్టు చేశారు. కావునా మీరు అధికారంలో వున్నారు కనుక పోలీసులు సెల్యూట్ చేస్తారు,.అధికారులు చేతులు కట్టుకొని మీరు చెప్పినట్లు తలలు ఊపుతారు, కొందరు అధికారులు మీరు వేసే బిస్కెట్లకు ఆహా,ఒహా అంటూ భజన చేస్తారు. కానీ ప్రతి పక్షం ఆలావుండదు.ప్రజల పక్షాన నిలుస్తుంది. మీ దోపిడినీ,మీ వైపల్యాలను,మీ అసమర్ధతను, చేతకాని నిలదీస్తుంది. ప్రజా సమస్యలపై పోరాడుతుంది. ప్రతిపక్షం మీ జేబు సంస్థ కాదు.ప్రతిపక్షం మీకు భజన చెయ్యాలనుకోవడం మీ బ్రమ అవుతుంది. ప్రతి పక్షాలు నోరెత్తకూడదు, సభలు,సమావేశాలు పెట్టుకోకూడదు, సామాజిక మాధ్యమాల్లో తమని ఎవరు విమర్శించకూడదు అనే ఉన్మాదం జగన్ రెడ్డి పాలనలో వికృత రూపం దాలుస్తుంది.ప్రతిపక్ష నాయకులు జనంలోకి వెళ్ళి ప్రభుత్వ పాపాలను, చేతకానితనాన్ని జనానికి వివరిస్తే తన కుర్చీ కిందకి నీళ్ళు వస్తాయని జగన్ రెడ్డి టారెత్తి పోతు ప్రత్యర్థులపైకి జగన్ రెడ్డి పోలీసులను ఉసిగొల్పుతున్నారు.

ఇది ప్రజాస్వామ్యమా? లేక రాచరికమా? పోలీసులు వున్నది ఎవరికోసం? జగన్ రాక్షస పాలనకు ఎన్నాళ్ళు పోలీసులు సహకరిస్తారు? తాడేపల్లి ప్యాలెస్ ఆడమన్నట్లు పోలీసులు ఎన్నాళ్ళు ఆడతారు?ఎన్నికలు వస్తున్నా అక్రమ కేసులకు ముగింపు పలకరా? రాష్ట్రంలో రాజ్యాంగం కల్పించిన హక్కులన్నీ అధికార పార్టీకే ఉంటాయా? ప్రతిపక్షాలకు మాత్రం ఎలాంటి హక్కులుండవా? పోలీసులు అంభెద్కర్ రచించిన రాజ్యాంగంపై ప్రమాణం చేశారా?లేక జగన్ రెడ్డి రాజ్యాంగంపై ప్రమాణం చేశారా? పోలీసులు ప్రజలకు సేవకులు తప్ప యజమానులు కారు. వాళ్ళ చేతుల్లో ఆయుధాలు ఉండాలి కానీ అత్యంత అరుదుగా మాత్రమే ఉపయోగించాలి. సామాజిక సంస్కర్తలుగా వారు విధులు నిర్వర్తించాలి అంటూ ఆదర్శ రాజ్యాన్ని మహాత్మాగాంధీ ఊహించారు. కానీ ఇప్పుడు జరుగుతున్నది ఏమిటి? అధికార పక్షానికి రక్షకులుగా,ప్రజల,ప్రతిపక్ష భక్షకులుగా బిరుదులు అందుకొంటున్నారు పోలీసులు. ప్రభుత్వాలు వస్తూ పోతుంటాయి. ఆంధ్రప్రదేశ్ పోలీసుల పనితీరే వేరుగా వుంది. చట్టాన్ని రక్షించడానికి అధికారం ఇస్తే పోలీసులు చట్టాన్ని తమచేతుల్లోకి తీసుకొని పాలక పక్షానికి ఊడిగం చేస్తున్నారు. న్యాయస్థానాలు సైతం వ్యవస్థీ కృత నేరగాళ్లుగా చివాట్లు పెడుతున్నా పోలీసులు అలంకరించుకొన్న అసమాన కీర్తి కిరీటాలను తొలగించుకోవడానికి ఇష్టపడటం లేదు. మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామని మీకు గుర్తుందా అని సాక్షాత్తు రాష్ట్ర న్యాయస్థానమే నిల దీసింది .ఐపిఎస్ అంటే ఇండియన్ పోలీస్ సర్వీస్–కానీ జగన్ అధికారంలోకి వచ్చాక ఐపీఎస్‌లు వైసిపి పొలిటికల్ సర్వీస్‌గా మారిపోయింది.రాజ్యాంగ నిర్మాతలు నిర్దేశించిన కర్తవ్యాలను సంపూర్ణంగా నిర్వర్తించాల్సిన పోలీసులు జగన్ అప్పగించిన బాధ్యతలను సంపూర్ణంగా నిర్వర్తిస్తున్నారు.

అధికారపార్టీ నాయకులు ఎలా చెబితే అలా కేసులు నమోదు చేస్తూ పాలకులకు పాలేర్లుగా పనిచేస్తున్నారు పోలీసులు.మానవ హక్కుల భక్షకులుగా మారి అధికార పార్టీ పట్ల అపారస్వామి భక్తి ప్రదర్శిస్తున్నారు. ముఖ్యమంత్రికి నచ్చని వాళ్ళని అక్రమ అరెస్టులు చేసి చితకబాదడానికే పోలీసులకు లాఠీలు ఇచ్చినట్లుగా,అధికార పార్టీ నాయకులపై ఈగ వాల కుండా కాపలా కాయడానికే, ప్రతి పక్షాన్ని అణచి వెయ్యడానికే పోలీసులు ఖాకీ బట్టలు వేసుకొన్నట్లుగా వ్యవహరిస్తున్నారు? ఏపీని ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలుతున్నజగన్ రెడ్డి తనను ప్రశ్నించిన, విమర్శించిన వారిపైకి ఖాకీలను ఉసిగొల్పికక్ష తీర్చుకోవంలో ఘన చరిత్ర సాధించారు.ముఖ్యమంత్రి మెప్పు పొందడానికి కొందరు పోలీసులు కూడా ఇష్టాను సారం వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు ఎన్ని అరాచకాలను పాల్పడినా వారిపై ఎలాంటి చర్యలూ వుండవు. ప్రతిపక్షాలు ఏ నిరసన కార్యక్రమం తలపెట్టినా అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ప్రతి పక్ష నాయకుడు చంద్రబాబుఇంటి పై దాడి చెయ్యడానికి వెళ్లిన వారిపై, తెలుగుదేశం పార్టీ ఆఫీసుపై దాడిచేసి ధ్వంసం చేసిన వారిపై ఇంత చర్యలు లేవు. అధికార పక్షంలో ఉన్న వాళ్ళు కళ్ళుపీకినా, కుళ్ళబొడిచినా, కాళ్ళువిరిచి కత్తులతో పొడిచినా, శిరోమండలాలు చేసినా,హత్యలు చేసినా పట్టించుకొనే దిక్కులేదు. అధికార పార్టీనేతల ఆదేశాలతో నిందితులను బాధితులుగా, బాధితులను నిందితులుగా మారుస్తున్నారు. కొందరు పోలీసుల అరాచకం హద్దులు దాటింది. ఏది ఏమైనా జగన్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి చట్టాన్ని చేతుల్లోకి తీసుకొనిపై వారి ఆదేశానుసారం పోలీసులు ప్రత్యేక అజెండా అమలు పరుస్తున్నారు. రాష్ట్రంలో ఎంపిక చేసిన కొందరు పోలీసులే రాష్ట్రాన్ని పాలిస్తున్నారు. కావునా ప్రజానీకం తిరగబడితే మహ నియంతలే నేలమట్టం అయిన విషయం గుర్తించండి. అధికారమదంతో కన్నుమిన్ను గానకుండా ఎగిరెగిరి పడుతున్న పిల్ల ఫాసిస్టులు ఎంత?

# వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధం: కోండ్రు

**వైసీపీ ప్రభుత్వం పాలనలో ఎస్సీ ఎస్టీ బీసీ లకు తీవ్ర అన్యాయం - టీడీపీ జనసేన కూటమితో వైసీపీ కోటలు బద్దలవ్వడం ఖాయం**



రాజాం చైతన్యరథం: వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ అన్నారు. రాజాం శ్యాంపురం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో టీడీపీ జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ, జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై ప్రణాళికను సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ భవిష్యత్తులో టీడీపీ జనసేన కూటమితో వైసీపీ కోటలు బద్దలవ్వడం ఖాయం అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం లో రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలుచేస్తూ అయిదుగురు రెడ్లతో రాష్ట్రాన్ని పాలిస్తూ ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు దాడులు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

రాష్ట్రంలో ఎక్కడ చూసినా దాడులు, దౌర్జన్యాలకు వైసీపీ నేతలు తెగబడుతున్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్ మెంట్, విదేశీ విద్య విద్యా పథకాలు దూరం చేశారు. సంక్షేమ పథకాలు రద్దు చేశారు. సీఎం జగన్ రూ.10 ఇచ్చి 100 రూపాయలు లాక్కోవడం సంక్షేమమా? ప్రజల జేబులు కొల్లగొట్టి బిచ్చగాళ్లని చేసి, పది ఇచ్చా పండగ చేసుకోండి అంటున్నారు. ఇదేనా సంక్షేమం? మద్య నిషేధం పోయి, మద్యం ఆదాయంపైనే పథకాలు అంటున్నారు. ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. అడుగడుగునా సంక్షేమాన్ని, అభివృద్ధిని దూరం చేసి ఉద్దరించానని చెప్పుకుంటున్నారు. రాజాం నియోజకవర్గం వర్గంలో వైసీపీ నేతలు దేనికోసం బస్సుయాత్ర చేపడుతున్నారు. వీళ్ళు చేసిన అభివృద్ధి సంక్షేమం ఎదని ప్రశ్నించారు.కనీసం రోడ్లు మరమ్మత్తులు చెయ్యలేని ఈ దయనీయ స్థితిలో ఉన్న వైసీపీ ప్రభుత్వం సామాజిక సాధికారిక బస్సుయాత్ర చెయ్యడం సిగ్గుచేటన్నారు. ఇరు పార్టీ నాయకులు మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలన అంతమొందించాలంటే మన అధినాయకులు తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించి సమన్వయంతో పనిచేసి రానున్న ఎన్నికల్లో వైసీపీని గద్దించాలని అన్నారు.

ఎన్ని రాజు మాట్లాడుతూ వైసీపీ చేస్తున్న అక్రమాలపై జనసేన తేదేపా కూటమితో ప్రజాక్షేత్రంలో వైసీపీ అరాచకాలను ప్రస్నిస్తామన్నారు. యు.పి రాజు మాట్లాడుతూ నియంత ప్రభుత్వం కు మరోకొద్ది రోజుల్లో పాలనకు



చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం పరిశీలకులు సూరాడ చంద్రమోహన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొట్టా చిట్టిబాబు, టౌన్ అధ్యక్షులు నంది సూర్య ప్రకాష్ రావు,కిమిడి అశోక్ కుమార్, పిన్నింటి మోహన్ రావు, గురవాన నారాయణరావు, గట్టి భాను, దూబ ధర్మారావు,టంకాల కన్నం నాయుడు,సాసపు రమేష్ కుమార్, జరజాన నీలయ్య, ఉరిటి సురేంద్ర, ముగడ శ్రీను వాసరావు, కర్మెన మహేష్, నారాయణరావు, జడ్డు ఉషారాణి, లచ్చుభుక్త ధనలక్ష్మి, ఎల్ కృష్ణమూర్తి, వల్లూరు గణేష్, బెజ్జిపురపు రవి,మరిపి జగన్ మోహన్ రావు తదితర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, జనసై నికులు కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు**

**సఖినేటిపల్లి (చైతన్యరథం):** ఓటర్ జాబితా పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ 2 లో అంతర్వేదిపాలెం యూనిట్ 8, క్లస్టర్ 3 లో ఉయ్యూరివారిమెరక యూనిట్ 9నందు జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా గొల్లపల్లి సూర్యారావు, పరిశీలకులు చిటికెల రామ్మోహన్ రావు లు పాల్గొని ఇంటి ఇంటికి తిరుగుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఓటర్ల లిస్టులు తప్పుడు తడకలుగా ఉన్నాయని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ ఓటును తాము పరిశీలించుకోవలసిన అవసరం ఉందని అన్నారు. ఇటీవల చేపట్టిన హౌస్ సర్వేలో తొలగించాల్సిన ఓట్లు గుర్తించినప్పటికీ ఓటర్ లిస్టులో కేవలం కొన్ని ఓట్లు మాత్రమే తొలగించి సుమారు 80% ఓట్లను వాటర్ లిస్టులో ఉంచ్చారని ఈ ఓట్లు ద్వారా దొంగ ఓట్లు వేసుకుని మరోసారి గెలుపొం దాలని ఈ జగన్మోహన్ రెడ్డి కుట్ర పన్నుతున్నాడని గొల్లపల్లి అన్నారు. రాజోలు నియోజవర్గంలో హౌస్ సర్వేలో తొలగించవలసిన ఓట్లు సుమారు ఎనిమిది వేల ఓట్లు ఉండగా కేవలం 2683 కోట్లు మాత్రమే తొలగించడం జరిగిందని ఇంకా సుమారుగా 5 వేల ఓట్లు ఓటర్ లిస్టులో పదిలంగా ఉన్నాయని వాటిని వెంటనే ఎన్నికల అధికారులు తొలగించాలని సూచించారు రాజోలు నియోజకవర్గం లో ఒకే ఓటు రెండు ఓటర్



ఐడీలతో నమోదు అవగా వాటిని 2500 ఓట్లు ఉన్నట్లుగా గుర్తించామని వాటిని కూడా తొలగించాలని ఎన్నికల అధికారులకు సూచించారు. ఒకే డోర్ నెంబర్ లో 10 ఓట్లు కంటే ఎక్కువ ఉన్నటువంటి గృహాలను రాజోలు నియోజక వర్గంలో 80 ఉన్నాయని వాటిని కూడా గుర్తించడం జరిగిందని వీటి అన్నిటిపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని వీటి ఫిర్యాదును స్వీకరించి వీటిపై పూర్తి విచారణ జరిపి అధికారులు తొలగించ వలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఇటువంటి దుర్మార్గాలు ఎన్నో చేస్తూ అధికారమే లక్ష్యంగా పనిచేస్తుందని వాలంటరీ వ్యవస్థ వల్ల ఎవరు ఓటు ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని అనేక అవకతవకలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారని ప్రజలంతా కూడా అప్రమత్తంగా ఉండి తమ ఓటును తాము కాపాడుకోవలసిందిగా మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు కోరారు. ఇప్పటికే రాజోలు నియోజకవర్గంలో సుమారు సంవత్సన్నర కాలంగా వాటర్ వెరిఫికేషన్ పై 256 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పని చేస్తున్నారని వాటిని పూర్తిగా గుర్తించడం జరిగిం దని ఎన్ని సార్లు పిటిషన్ ఇచ్చిన అధికారులు తొలగించటం లేదని ఈ అధికారులపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై ఎన్నికల కమిషన్ బాధ్యతగా వ్యవహరించాలని గొల్లపల్లి సూచించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం లో ఉయ్యూరువారి మెరక అంతర్వేది పాలెం సందర్శించిన గొల్లపల్లి ప్రజల స్పందన చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రజలు ఎదురొచ్చి రేపు రాబోయే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని చంద్రబాబు నాయుడు మరలా ముఖ్యమంత్రి అవుతారని ప్రజలు ఎదురొచ్చి చెప్పడం ఆశ్చర్యానికి కలిగిందని ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని గొల్లపల్లి అన్నారు. ఈ దుర్మార్గుడు ప్రభుత్వంలో ప్రజలు విసిగిపోయారని ఇతడు ఒక అసమర్ధ నాయకుడిగా ప్రజలు జమ చేశారని ఇతని వల్ల అప్పులు తప్ప రాష్ట్రానికి దొరికింది ఏదీ లేదని గొల్లపల్లి అన్నారు.

## తెలుగుదేశం, జనసేన ఒక్కటే ..!

**- మాలేపాటి, అళహరి**

**కావలి(చైతన్యరథం):** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొన్న తెలుగుదేశం జనసేన పార్టీలవారు ఒకరిని ఒకరు పరిచయం చేసుకున్నారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర మరియు ఇరు పార్టీల నేతలు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన నాయకులు కష్టపడే యువత కలిసి ఉమ్మడిగా పనిచేసి ప్రజలకు జగన్మోహన్ రెడ్డి అరాచక, దుర్మార్గపు పాలన నుంచి ప్రజలకు ఉపసంహరణ కలిగించాలని పేర్కొన్నారు. త్వరలో కమిటీ సమావేశాలు నిర్వహిస్తామని, ఇరు పార్టీల నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జిల ఆదేశానుసారం ఒక ప్రక్రియ ప్రకారం పార్టీ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, జనసేన ఇంచార్జ్ అళహరి సుధాకర్ మాట్లాడుతూ... 24/7 నాయకులందరూ ఇరు పార్టీల వారికి అందుబాటులో ఉంటామని, ఎన్నికల వ్యవస్థ తీరు పూర్తిగా మారిపోవడంతో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, అనుభవజ్ఞులైన నాయకులు, కష్టపడే యువత కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. అన్నదమ్ములవలె పనిచేసి కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన పార్టీల జెండాను కలిపి ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా "తెలుగుదేశం ం జనసేన పార్టీల ఐక్యత వర్థిల్లాలి" అంటూ నినాదాలు మారుమ్రోగాయి




# నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం

**- శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో..**

**విశాఖ ఉత్తర (చైతన్యరథం):** విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశం-జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గంటా మాట్లాడుతూ.. తెలుగుదేశం జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఆత్మీయ సమావేశం రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీల సంయుక్తంగా చేపట్టబోయే కార్యాచరణకు ముందస్తు సమావేశముగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఇరు పార్టీల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి అనంతరం వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి తద్వారా క్షేత్రస్థాయిలో జనసేన తెలుగుదేశం పార్టీల కలయికతో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీల మేనిఫెస్టోలను ప్రజలకు వివరించి చైతన్యపరిచే విధంగా కార్యక్రమాలు రూపొందించుటకు, ప్రణాళిక తయారు చేయుటకు, సమావేశాలు నిర్వహించాలని అన్నారు. జగన్మోహన్ రెడ్డి తన పరిపాలన మొదలుపెట్టిన దగ్గర నుంచి నేటి వరకు కేవలం కక్షపూరితంగా పరిపాలన కొనసాగిందే తప్ప ఎటువంటి అభివృద్ధి సంక్షేమం జరగలేదని అన్నారు. కేవలం తానొక నవరత్నాలు అనే పథకాలను తయారు చేసి వాటి ద్వారా ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని చెప్పి, మాట చెప్పి మడం తిప్పే విధంగా కేవలం ప్రజలను మోసగించుటకు అసత్యాలు చెప్పి, ఈరోజు నవరత్నాలు సంక్షేమ పథకాలను 98.5% పూర్తి చేశారని చెప్పడం జరిగింది. అయితే తాను చెప్పిన సంక్షేమ పథకాలలో ఒక్క పైసా ఏ పథకం కూడా అమలు కాకుండానే 98.5% పూర్తయింది అని చెప్పడం తగదన్నారు. ఇకపై ప్రజలు జగన్ చెప్పే మోసపూరిత మాటలు నమ్మడానికి సిద్ధంగా లేరని ప్రజలందరూ తెలుసుకున్నారు అని ఈ సందర్భంగా తెలిపారు. కావున తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీలు సంయుక్తంగా అహర్నిశలు కృషి చేసి 175 నియోజకవర్గాల్లో ఏ పార్టీ అయినా తెలుగుదేశం పార్టీ అయినా జనసేన పార్టీ అయినా అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థులను గెలుపుకు కృషిచేసి 175 నియోజకవర్గాల్లో అత్యధిక మెజారిటీతో తెలుగుదేశం జనసేన పార్టీల సంయుక్త అభ్యర్థులు గెలిపించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇన్చార్జి ఉషా కిరణ్ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, సంగు వెంకటేశ్వరరావు, జనసేన డాక్టర్ సెల్ అధ్యక్షులు బొడ్డేపల్లి రఘు, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకులు రాజన రమేష్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నజీర్ , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి లోడగల కృష్ణ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మరియు నియోజకవర్గ జనసేన పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# పేదవాడి జీవితాలతో వైసీపీ ప్రభుత్వం చెలగాటం

**- టిడ్కో లబ్ధిదారులను మోసం చేసిన ప్రభుత్వం**
**- ఆగ్రహం వ్యక్తం చేసిన గుడివాడ టీడీపీ నేత వెనిగండ్ల రాము**

**గుడివాడ (చైతన్యరథం):** పేదవాడి జీవితాలతో వైసీపీ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని నియోజకవర్గ టీడీపీ నేత వెనిగండ్ల రాము ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో పేదలకు సొంత ఇంటి కల సహకారం చేసేందుకు టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టం జరిగిందని, దాదాపు 80 శాతం పూర్తియిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించకుండా మౌలిక వసతులు కల్పించకుండా ముప్పతిప్పలు పెడుతోందన్నారు. టీడ్కో లబ్ధిదారులకు బ్యాంకులు బహిరంగ స్వాదీన నోటీసులు ఇవ్వడాన్ని రాము తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే కొడాలి నాని తన స్వార్థం కోసం సీఎం జగన్ రెడ్డి కాళ్ళు పట్టుకొని, మౌలిక వసతులు పూర్తికాని ప్లాట్లను పేదలకు ఇచ్చి ప్రారంభోత్సవాలు చేయించాడని, అనంతరం వాటి వైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. సీఎం సభ నిర్వహణ పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనం దోపిడీ జరిగిందన్నారు. సీఎం కార్యక్రమం కోసం కేవలం మజ్జిగ పంపణీకు 18 లక్షలు విడుదల చేశారంటే ఏవిధంగా నిధులు దుర్వినియోగం జరిగాయో అర్థం చేసుకోవాలన్నారు. టిడ్కో గృహాలలో ఉంటున్న పేదలకు సకాంలో రుణాలు మంజూరు కాక, మౌలిక వసతులు లేకపోవడంతో లబ్ధిదారుల ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయన్నారు. ప్రభుత్వం చేతకానితనం కారణంగా...... చెయ్యని అప్పుకు, లబ్ధిదారులు వడ్డీ కట్టాల్సిన దుస్థితి వచ్చిందన్నారు.

**గుడివాడలో రౌడీల పాలన సాగుతుంది: పంద్రాజు సాంబశివరావు**

పేదవాడి సొంత ఇంటి కలను అడ్డంపెట్టుకుని వైసీపీ ప్రభుత్వం



రాజకీయాలు చేస్తోందని పంద్రాజు సాంబశివరావు మండిపడ్డారు. జగనన్న ప్రభుత్వం పేదలను నట్టేట ముంచిందని దుయ్యబట్టారు. టిడ్కో ఇళ్ల విషయంలో పేదల పక్షాన మా నాయకుడు వెనిగండ్ల రాముతో కలిసి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

గుడివాడలో గడ్డం గ్యాంగ్ అరాచకాలు పెర్చిమీరిపోయాయని విమర్శించారు. కేబుల్ ఆపరేటర్ ను ఎమ్మెల్యే కొడాలి నాని అనుచరులు బెదిరించిన తీరు చూస్తే గుడివాడకు గన్ కల్చర్ వచ్చేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గుడివాడలో రౌడీల పాలన సాగుతుందని పంద్రాజు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొంబాయి శీను, మైనార్టీ నాయకులు, షేక్ ఇబ్రహీం, టిడిపి నాయకులు గడ్డం ప్రకాష్ దాస్, ఇమ్మానుయేల్, శంకరం పాడు సర్పంచ్ కైలా సుబ్బారావు, రామాపురం మాజీ సర్పంచ్ అందుగుల యేసు పాదం ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో 499 రోజులుగా పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్

**- టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో..**

**జగ్గయ్యపేట (చైతన్యరథం):** పట్టణంలో టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో నిర్విరామంగా 499 రోజులుగా అన్నా క్యాంటీన్‌లో అన్నదాన మహా యజ్ఞం కొనసాగుతుంది. ఈ అన్న క్యాంటీన్లో 499వ రోజు నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరుపేదలకు, అన్న క్యాంటీన్లో 1000 మంది కడుపునిండా భోజనం చేశారు. టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వితరణతో అన్న క్యాంటీన్లో




అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మైనేని రాధాకృష్ణ, ఇనపనూర్తి రాజు,అన్నెపాక దుర్గా మహేశ్వరరావు, దేవులపల్లి రామస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈమని నాగేశ్వరరావు (చిట్టి), నరెడ్ల జయ రెడ్డి,షేక్ షరీఫ్,షేక్ అక్బర్, సర్వేపల్లి శ్రీనివాస్,సూరా సతీష్,షేక్ నాగుల్ మీరా,షేక్ రహీమ్,కుంభ కోటి,వేట వెంకయ్య,మరియు ఎస్.ఎల్టి.స్టాప్ పాల్గొన్నారు.

## పచ్చని చెట్టుపై గొడ్డలి వేటుకు..

# పరిటాల శ్రీరామ్ వినూత్న సమాధానం

- ఫ్యాక్షన్, రాజకీయ కక్షల ముగింపుకు సరికొత్త ప్రయత్నం
- రాజకీయాలకతీతంగా మొక్కలు పంచుతూ కొత్త ఆలోచనకు శ్రీకారం
- పరిటాల రవి స్ఫూర్తితో మొక్కల పెంపకానికి అడుగులు



**రాప్తాడు (చైతన్యరథం):** దశాబ్ద కాలం క్రితం కనుమరుగైన చెట్లు నరికే విషసంస్కృతికి మళ్లీ బీజం పడుతున్న తరుణంలో.. ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ చొరవ చూపారు. ఫ్యాక్షన్, రాజకీయ కక్షలకు ముగింపు పలికేలా... ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వినూత్నంగా ఆలోచించారు. ఎక్కడైతే రాజకీయ కక్షల కోసం పచ్చని చెట్లను నరుకుతున్నారో.. మళ్లీ అక్కడే పచ్చదనం కనిపించాలి.. ఒక్క చెట్టు నరికితే.. అక్కడ వంద మొక్కలు నాటాలన్న సంకల్పంతో మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టారు. ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి మండలంలో ఇటీవల కొందరు వైసీపీ నాయకులు రాజకీయ కక్షలతో చీనీ చెట్లు నరికారు. దీనిపై పోలీసులు కూడా పెద్దగా చర్యలు తీసుకోలేదు. దీంతో శ్రీరామ్ స్పందిస్తూ తప్పు చేసిన వారిని శిక్షించడం కాదు.. వారిలో మార్పు రావాలన్న ఉద్దేశ్యంతో తాడిమర్రి మండలంలో 10వేల మొక్కల పెంపకానికి ఏర్పాట్లు చేశారు. కార్తీక సోమవారం సందర్భంగా చిల్లవారిపల్లిలో లాంఛనంగా ప్రారంభించిన శ్రీరామ్.. బుధవారం పిన్నదరి పంచాయతీలోని పూలఓబయ్యపల్లి, పిన్నదరి గ్రామాల్లో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఇటీవల చెట్లు నరికి వేసిన సంఘటనలో బాధితులుగా ఉన్న వారిని శ్రీరామ్ పరామర్శించి.. వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. నరికిన చెట్ల స్థానంలో ఒక్క చెట్టుకు పది చీనీ మొక్కలు నాటేలా ప్రోత్సహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి రెండు మొక్కలు అందజేసి.. వాటి ప్రధాన్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ఉద్యాన పంటలు సాగు చేస్తారని.. రాజకీయ కక్షలతో అలాంటి వాటిని నరికి వేస్తే.. ఆ ప్రభావం ఆ రైతు కుటుంబానిపై పడుతుందన్నారు. వారి పిల్లల చదువులు, పెళ్లిళ్లకు, ఇతర అవసరాలకు ఉపయోగపడాల్సిన చెట్లను నరకడం అంటే వారి జీవితాల్ని ఇబ్బంది పెట్టడమేనన్నారు. గతంలో ఈ సంస్కృతి యల్లనూరు, పుట్లూరు, పులివెందుల ప్రాంతాల్లో ఉండేదని.. ఇప్పుడు తాడిమర్రి మండంలో కనిపించడం బాధ కల్గించిందన్నారు. ఇలాంటి ఘటనల్లో పోలీసులు కూడా సరైన చర్యలు తీసుకోలేదన్నారు. తాడిమర్రి మండలంలో ఇలా కలుషితమైన మనుషుల మనసుల్లో మార్పు కోసం.. ఈ మొక్కల పెంపకాన్ని చెపట్టినట్టు వివరించారు. రైతును బాధ పెట్టే ఇలాంటి పనులు చేస్తే సమాజాన్ని మొత్తం బాధపెట్టినట్టేనన్నారు. ఇది టీడీపీతో సహా ఏ పార్టీ వారు చేసినా తప్పేనని.. దీనిని నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి విష సంస్కృతి ఒకరి నుంచి మరొకరికి పాకకుండా మార్పు కోసం రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అప్పట్లో ఫ్యాక్షన్ నిర్మూలన కోసం పరిటాల రవీంద్ర రెండు వర్గాలను రాజీ చేయడం అలాగే చింతతో నిశ్చింత వంటి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. అప్పటి కలెక్టర్ సోమేష్ కుమార్ ఆధ్వర్యంలో వేలాది మొక్కలు పంపిణీ చేస్తే.. అవి మహా వృక్షాలై రైతులకు లాభాన్నిచ్చాయన్నారు. అదే స్ఫూర్తితో తాము కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రజలు, రైతులు దీని గురించి తెలుసుకుని చుట్టు పక్కల వారికి చెప్పాలన్నారు. అలాగే పిల్లల్లో కూడా అవగాహన రావాలని పాఠశాలలకు కూడా ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్తామన్నారు. తాము చేస్తున్న ఈ చిరు ప్రయత్నానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. పరిటాల శ్రీరామ్ చేపట్టిన ఈ కార్యక్రమంపై నియోజకవర్గంలో చర్చకు దారి తీయడం గమనార్హం.

## వరికపూడిసెల ప్రాజెక్టు గురించి జగన్ చెప్పే మాటలన్నీ పచ్చి అబద్ధాలే..!



- జీవి ఆంజనేయులు, డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు

**వినుకొండ (చైతన్యరథం):** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో బుధవారం పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జి చదలవాడ అరవింద్ బాబు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ... నాలుగున్నర యేళ్ల తర్వాత సీఎం జగన్ కి వరికపూడిసెల ప్రాజెక్టు గుర్తొచ్చిందని, గతంలో అనేక సభల్లో ఆరు నెలల ముందు శంకుస్థాపన చేసే ఏ ప్రాజెక్టుని కూడా నమ్మకండి అని జగన్మోహన్ రెడ్డి తెలిపారన్నారు. రాష్ట్రంలో మరో నాలుగు నెలల్లో ఎన్నికల కోడ్ రాబోతోందని ఎన్నికల సమయంలో కేవలం ఎన్నికల కోసమే వరికే పూడిసెల ప్రాజెక్టు శంకుస్థాపన సీఎం జగన్ మోహన్ రెడ్డికి గుర్తొచ్చిందని, గడిచిన నాలుగు సంవత్సరాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి పల్నాడు రైతులను నిలువునా మోసం చేయడానికి ఈ యొక్క శంకుస్థాపన చేస్తున్నారని తెలిపారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ఇదే ప్రాజెక్టుని శంకుస్థాపన చేసి వదిలేసారని తరువాత టీడీపీ ప్రభుత్వంలో యొక్క ప్రాజెక్టు కోసం 340 కోట్లు విడుదల చేస్తే కనీసం ఒక్క రూపాయి కూడా ప్రాజెక్టు కోసం ఖర్చు పెట్టలేదని ధ్వజమెత్తారు.

ఈ దేశంలో మోసగాళ్లలో నెంబర్ వన్ గా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గా ప్రజలు గుర్తించారని వరికపూడిసెల ప్రాజెక్టు గురించి చెప్పే అన్ని మాటలు పచ్చి అబద్దాలేనాని రాష్ట్రంలో పంటలు నిలువునా ఎండిపోతున్న కనీసం ముఖ్యమంత్రి ఎటువంటి చలనం లేకుండా ఉన్నారని అన్నారు. పల్నాడు జిల్లాలో జలవనరుల శాఖ మంత్రి ఉండి కూడా ప్రయోజనం లేదని నష్టపోయిన పంటలకు ఎటువంటి పరామర్శ లేకుండా కేవలం మాటల మంత్రి గానే మిగిలి పోయారని ఇప్పటికైనా మంత్రి అంబటి రాంబాబు మంత్రి పదవికి రాజీనామా చేయాలని తెలిపారు.

నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జి చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ..

వరికేపూడిసెలని పూర్తి చేస్తాము అని సీఎం జగన్ పెద్ద డ్రామా ఆడుతున్నారని, సీఎం జగన్ ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. మూడు రాజధానులు అని ఒక్కటి కూడా కట్టలేదని, అవినీతి, అక్రమాలు చేయడంలో వైసీపీ నేతలు ముందుండారన్నారు.నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 200 ఎకరాలు కబ్జా చేసి, ఎకరం ఐదు కోట్ల చొప్పున గోపిరెడ్డి అమ్ముకున్నాడన్నారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి రఫీ, నాయకులు పాల్గొన్నారు.

## వేగుళ్ళను కలసిన తెలుగుశక్తి రాష్ట్ర అధ్యక్షులు బి.వి రామ్

**మండపేట (చైతన్యరథం):** తెలుగుశక్తి రాష్ట్ర అధ్యక్షులు బి.వి రామ్ చేపడుతున్న ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజున మండపేట పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సంధర్బంగా తెలుగుశక్తి ఇటీవల విడుదల చేసిన "తెలుగువీర లేవరా బాబుకోసం కదలిరా" ఆడియో ఆవిష్కరణ పోస్టర్ ను ఎమ్మెల్యే కు చూపించారు. ఈ సంధర్బంగా జరిగిన మీడియా సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు శక్తి ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరిచేందుకు బి.వి.రామ్ చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపచేయాలంటే అది కేవలం చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యమవుతుందని ప్రతీ ఒక్కరూ జనసేన టిడిపి కూటమికి రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**బి.వి రామ్ మాట్లాడుతూ..** రాబోయే ఎన్నికలలో జనసేన టిడిపి కూటమి ఖచ్చితంగా విజయం సాధిస్తుందనే భయంతో అధికార వైసిపి కొట్టుమిట్టాడుతోందని వ్యాఖ్యానించారు. ఎవరైతే తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేస్తారని భావిస్తున్నారో వారి ఓట్లను అధికార వైసిపి తొలగిస్తోందని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తమై తమ ఓటు హక్కు ఉందో లేదో తనిఖీ చేసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికలలో 175 కు 175 నియోజక వర్గాలలోను జనసేన టిడిపి కూటమి కచ్చితంగా విజయం సాధించి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవైపు



రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అంతకంతకు పెరిగి పోతుందని అయినప్పటికీ ఉపాధి అవకాశాలు కల్పించేం దుకు వైయస్ జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 వేల మంది మహిళలు అదృశ్యమైనప్పటికీ ఈ ప్రభుత్వానికి పట్టడం లేదని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లోనే మళ్లీ జగన్ ఎందుకు ముఖ్యమంత్రి కాకూడదు అంటూ ఒక కొత్త కార్యక్ర మాన్ని ప్రజల్లోకి తీసుకెళుతున్నారని కానీ ప్రజలందరూ వైయస్ జగన్ ప్రభుత్వాన్ని రెండోసారి అధికారంలోకి రావాలని కోరుకో వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, మండపేట పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, రాష్ట టి.ఎన్.టి. యు.సి అధికార ప్రతినిధి వాదా ప్రసాదరావు, రాష్ట్ర తెలుగు యువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొప్పిశెట్టి వాసు,ఐ.టి.డి.పి అధ్యక్షు లు మేడపాటి రవీంద్రా రెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాధం, దొమ్మేటి శ్రీను, పాలచర్ల శిరీష్, పాల్గొన్నారు.

## టీడీపీ మినీ మ్యానిఫెస్టో పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం

- పథకాల అమలులో నిబంధనలు.. వివక్ష లేదు
- టీడీపీ మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

**విజయవాడ (చైతన్యరథం):** నిబంధనలు లేవు, వివక్షకు తావు లేకుండా టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహానాడు వేదికగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని విజయవాడ టీడీపీ మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య హామీ ఇచ్చారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం 42వ డివిజన్ పరిధిలోని 38వ బూత్ ఇన్ ఛార్జ్ అందే మేరీ ఆధ్వర్యలో ప్రియదర్శిని కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మినీ మ్యానిఫెస్టోలో రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహాశక్తి, యువగళం, అన్నదాత సుఖీభవ,



ఇంటింటికీ తాగునీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ వంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. టీడీపీ మినీ మ్యానిఫెస్టో పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం ఏర్పడిందన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ– జనసేన ఉమ్మడిగా వచ్చే ఎన్నికల్లో పోటీ చేసి వైసీపీకి బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సీతా చంద్రశేఖర్, డివిజన్ తెలుగు మహిళ సభ్యులూ దేవి,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అండదండలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న వైసీపీ ప్రభుత్వం



పామర్రు (చైతన్యరథం): అధికార పార్టీ మెప్పు కోసం కొందరు పోలీసు అధికారులు శృతి మించి వ్యవహరించడంతో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని పామర్రు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా ఆరోపించారు.

పామర్రు టౌన్ నాలుగు రోడ్ల కూడలిలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ శత జయంతి ఉత్సవాల పురస్కరించుకొని విగ్రహ కమిటీ ఏర్పాటు చేసిన బ్యానర్‌లను పోలీసు వారి సహకారంతో పంచాయతీ సిబ్బంది తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న కుమార్ రాజా తిరిగి అదే స్థానంలో అన్న ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ శత జయంతి ఉత్సవాల బ్యానర్లని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విగ్రహం చుట్టూ ఉన్న బ్యానర్లు ఎవరికి ఇబ్బంది లేకుండా ఉన్నప్పటికీ పోలీసు వారు తొలగించడం తీవ్ర ఆక్షేపనీయమన్నారు.

వైసీపీ వారు సాధికారక బస్సు యాత్ర పేరుతో పచ్చటి చెట్లను, కొట్టివేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిజేసి కార్యక్రమం నిర్వహిస్తే ఈ పోలీసు వారు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. అదే సమయంలో పోలీసు వారు గుడివాడ డివిజన్లోని నందివాడ పోలీస్ స్టేషన్ కు కుమార్ రాజాని తరలించడం జరిగింది.

## ఇచ్చిన హామీలెన్ని.. కట్టిన సాగునీటి ప్రాజెక్టులెన్ని జగన్ ?

**- వరికపూడిశెల ఎత్తిపోతలకు జగన్ ఉత్తుత్తి శంకుస్థాపన**
**- మండిపడ్డ మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**

**చిలకలూరిపేట (చైతన్యరథం):** మళ్లీ మళ్లీ శంకుస్థాపనలు, వాయిదాల మీద వాయిదాలతో మభ్యపెట్టే ప్రచారాలు తప్ప చేతల్లో చిత్తశుద్ధిలేని జగన్ పాలనలో... అసలు ఇచ్చిన హామీలెన్ని? కట్టిన ప్రాజెక్టులెన్నో చెప్పాలని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. తన తండ్రి తలపెట్టిన జలయజ్ఞానాన్ని పూర్తి చేస్తానని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా అటకెక్కించిన ఘనుడు జగన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. నాలుగున్నరేళ్లలో రెండంటే 2 ప్రాజెక్టులే పూర్తి చేసిన ఈ ముఖ్యమంత్రిని ఇంకా ఎలా నమ్మాలో వైకాపా వాళ్లే చెప్పాలని ప్రత్తిపాటి ప్రశ్నించారు. చిలకలూరిపేటలోని నివాసంలో బుధవారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. పల్నాడు ప్రాంతంలో వరికపూడిశెల ప్రాజెక్టుకు జగన్ మూడోసారి ఉత్తుత్తి శంకుస్థాపన చేయడం కూడా దానికి నిదర్శనంగా కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడు ప్రాంతం నాలుగు దశాబ్దాల కలపై ఇన్నిసార్లు మోసం చేయడానికి మీకు మనసెలా ఒప్పుతోంది జగన్ అని ప్రశ్నించారు. ఇదే జగన్ ప్రతిపక్షంలో ఉండగా "అధికారంలోకి వచ్చిన 6నెలల్లో టెంకాయ కొడితే అభివృద్ధి అంటారు, ఎన్నికలకు ఇంకా 6 నెలలు ఉండగా శంకుస్థాపనలు చేస్తే దానిని మోసం అంటారు" అన్నారు. ఇప్పుడు జగన్ చేస్తున్న వాటిని ఎలా అర్థం చేసుకోవాలో కూడా ఆయనే చెప్పాలని చురకలు వేశారు. వరికపూడిశెల ప్రాజెక్టుకి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే 2019 ఫిబ్రవరి 6న రూ. 340 కోట్లతో పాలనా అనుమతులు కూడా ఇచ్చిన విషయాన్నీ ఈ సందర్భంగా ప్రత్తిపాటి గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టుకు అప్పుడే టెండర్లు పిలవగా మెగా సంస్థ పనులు దక్కించుకున్న విషయం తెలియదా అని ప్రశ్నించారు. అలాంటి ప్రాజెక్టును నాలుగున్నరేళ్లుగా గాలికి వదిలేసి, ఇప్పుడు ఎన్నికలు 6 నెలలు ఉన్నాయనగా మళ్లీ టెంకాయ కొట్టడం సిగ్గుచేటన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాం అయిదేళ్లలో రూ.68, 293.94 కోట్లతో రాష్ట్రం మొత్తం మీద 62 ప్రాజెక్టులు చేపట్టి 23 ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి 32.02 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించామని, 7లక్షల ఎకరాలకు కొత్తగా నీరు అందించామని వెల్లడించారు. రాష్ట్రం మొత్తం మీద ఉన్న 62 నదులను ఒక ప్రణాళిక ప్రకారం అనుసంధానం



చేసి కరవు అన్న మాటే లేకుండా చేయాలని కృషి చేశాం. అలాంటి పరిస్థితుల నుంచి సాగునీటి రంగాన్ని జగన్ పూర్తిగా నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏటా సాగునీటి రంగంపై రూ.13,600 ఖర్చు చేస్తే, జగన్ వచ్చాక ఆ మొత్తం ఏడాడిది రూ. 6,411 కోట్లకు తెగ్గోశారు. ఈ గణాంకాలు చాలవా సాగునీటి రంగంపై జగన్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో చెప్పడానికి అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఇంతకు మించి ఏం చెప్పాలి జగన్‌రెడ్డి ఉత్తరకుమార ప్రగల్భాల గురించి, సాగునీటి రంగానికి పట్టించిన దుస్థితి గురించి అని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు.

## చంద్రబాబుకు అండగా ఉందాం.. రాష్ట్రాన్ని కాపాడుకుందాం..!

**- గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం**

**గన్నవరం (చైతన్యరథం):** చంద్రబాబునాయుడుకు అండగా ఉండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. బుధవారం ఉదయం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలతో బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి భవిష్యత్తు గ్యారంటీ బాండ్‌లను గ్రామ ప్రజలకు అందజేసి రాబోయే ఐదు సంవత్సరాల్లో ప్రతి కుటుంబానికి టీడీపీ తరపున జరిగే సంక్షేమాన్ని గణాంకాల రూపంలో వివరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ.. బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీలో భాగంగా మహిళా శక్తి పథకం ద్వారా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు మధ్య ఉన్న మహిళలకు నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18,000



లు ఐదు సంవత్సరాలలో రూ.90,000 లు అదేవిధంగా తల్లికి వందనం పేరుతో ప్రతి తల్లికి ఏడాదికి రూ.1,500 లు దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేయున్నామని, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20,000 లు పెట్టుబడి కి సహాయంగా అంద చేయనున్నామని తెలిపారు.

బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీలో సూపర్ సిక్స్ పథకాలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు గ్రామాల్లో మరింత లోతుగా తీసుకెళ్లి ప్రతి ఒక్కరికి తెలియజేయాలి అన్నారు.

## ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**- బాపట్ల టిడిపి ఇన్చార్జ్ నరేంద్ర వర్మ**

**బాపట్ల (చైతన్యరథం):** కొత్తగా విడుదలైన ఓటర్ల జాబితాలో ఇంచుమించు 2000 పైన చనిపోయిన వారి ఓటు, 2000 కు పైగా డుప్లికేట్ ఓట్లు , జీరో డోర్ నెంబర్ మీద వున్న ఓట్లు, ఒకే ఇంటి డోర్ నెంబర్ మీద 10 కంటే ఎక్కువ ఉన్న ఓట్లు ఉన్నాయని బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ నరేంద్ర వర్మ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాతో సమావేశమై ఓటర్ల జాబితా తయారీలో జరిగిన అవకతవకలపై చర్చించి, చనిపోయిన వారి ఓట్లను ,డుప్లికేటే ఓట్లు, జీరో డోర్ నెంబర్ ఓట్లు ,ఒకటే డోర్ నెంబర్ మీద ఉన్న ఓట్లు మీద విచారణ జరిపి వాటిని తొలగించాల్సిందిగా మనవి చేసారు.



ఈ సమావేశం లో బాపట్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు , సీనియర్ నాయకులు ఫరీద్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న చరితారెడ్డి



**పాణ్యం (చైతన్యరథం):** మండల టౌన్ చెంచు కాలని ,నూలు మిల్లు కాలని లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రెండవ రోజు బాబు -ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మరియు రచ్చబండ (ప్రజా వేదిక) కార్యక్రమం నిర్వహించి కాలనీలో ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకుంటూ, పథకాల గురించి ప్రజలకు పాణ్యం మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జయరామి రెడ్డి,మాజీ జెడ్పీటీసీ నారాయణమ్మ,మండల నాయకులు కౌలురు ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, రమణ మూర్తి,లాయర్ బాబు,ఎంపీటిసి రంగ రమేష్, సుభాన్,ఖాదర్ బాషా,కుమర్ రెడ్డి,బాషా, సురేంద్ర, ఇప్ప సుధాకర్,బీటెక్ పుల్లా రెడ్డి, నెరవాడ అమరసింహారెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దానం, ఆలమూరు గోవింద్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,కొండజూటురు మాజీ సర్పంచ్ నారాయణ,కేశవ్,బలపనురు శివ శంకర్ రెడ్డి,కొత్తూరు సుబ్బారెడ్డి,మద్దూరు మనోహర్ రెడ్డి, గొరుకల్లు రవి,సురేంద్ర, ఈశ్వర్ రెడ్డి, వడుగండ్ల మోహన్, తమ రాజు పల్లె దుబాయ్ శీను, టీడీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయి

**- ఆరు పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు**
**- మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి**

**కరప,(చైతన్యరథం) :** నియంత ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి తెలిపారు. బుధవారం కరప మండలం వేములవాడ పంచాయతీ పరిధిలోని సిరిగలపల్లిలంక గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ - జనసేన నాయకులతో కల్సి నిర్వహించారు. ఇంటింటా కరపత్రాలు పంచారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ, వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కోరారు. అనంతరం రచ్చబండలో వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో ఆరు పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. మహిళలకు మహాశక్తి, బీసీలకు రక్షణ చట్టం, రైతులకు అన్నదాత, నిరుద్యోగులకు యువగళం ద్వారా ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. తెదేపా హయాంలో పేదల ఆదాయాన్ని రెట్టింపు చేసేలా కార్యాచరణ ఉంటుందని,



యువగళం నిధి ద్వారా నిరుద్యోగులకు భృతి అందిస్తామన్నారు. ఇంటింటికీ రక్షిత మంచినీరు అందిస్తామని, ప్రతి రైతుకు ఏటా రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. మహిళలకు తల్లికి వందనం, ఆడబిడ్డ నిధితోపాటు దీపం పేరుతో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. జగన్ అధికార దుర్వినియోగం, కక్ష సాధిం పులతో ప్రతి పక్షాల గొంతులు నొక్కుతున్నారన్నారు. టీడీపీ- జనసేన కూటమి 2024 ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని, ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు.

# తెదేపా-జనసేన కలయిక రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు

## – ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్




**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం రావణకాష్టంగా మారిందని, రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి వెళ్ళిందని, తెదేపా-జనసేన కలయికతో రాష్ట్ర భవిష్యత్తుకు మళ్ళీ పునాదులు పడ్డాయని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. గురునానక్ రోడ్డులోని హెరిటల్ ఫ్రైడ్ మాధవలో తూర్పు నియోజకవర్గ తెదేపా-జనసేన పార్టీల సమన్వయ కమిటీ సభ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ అశోక్బాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఇరుపార్టీల వారు ఒకరికి ఒకరు పరిచయం చేసుకుని తదుపరి ఉమ్మడి కార్యాచరణపై చర్చించుకున్నారు.

తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**ఈ సమావేశంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ..** విజయవాడ తూర్పు నియోజకవర్గంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయి, చిన్నప్పుడు ఎరువులు లాగే ఎడ్లబండ్లకు ఉన్న ఎద్దులు ఎక్కడ గడ్డి కనబడితే అక్కడ ఆగి అవి ఆ గడ్డి ఆకలికోసం తినేవి, కాని విజయవాడ తూర్పు నియోజకవర్గంలో వైకాపాకు చెందిన నియోజకవర్గ ఇన్చార్జి స్థాయి నుంచి క్రింది స్థాయి నాయకుడు వరకు ఎక్కడ ఇసుక కనబడితే అక్కడ ఆగిపోయి దానిద్వారా ఎన్ని లక్షలు తిందామా అని ఆలోచనలు చేసి లక్షలాది రూపాయలు అక్రమ సంపద పెంచుకుంటున్నారు. 15వ డివిజన్ కార్పొరేటర్ పేద వారు చిన్న చిన్న బళ్ళు పెట్టుకుని కుటుంబాలు పోషించుకునే ప్రాంతాన్ని కాళీ చేసి ఆ ఇరిగేషన్ స్థలాన్ని ఆక్రమించి షెడ్లు నిర్మించి వాటిని అద్దెకు ఇచ్చుకుని డబ్బుల గడిస్తున్నారని, పేదల నోటికాడ కూడు లాక్కునే స్థితికి వైకాపా నాయకులు ఉన్నారని, వారికి రోజువారి భోజనం కూడా దొరకడం లేదా? అని గద్దె రామమోహన్ ప్రశ్నించారు. మరో వైకాపా కార్పొరేటర్ కట్టలమీద పేదల ఇళ్ళు తొలగించి అక్కడ విలాసవంతమైన హెరిటల్స్ నిర్మించి అక్రమంగా డబ్బుల సంపాదించేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. రాజధానిగా అమరావతిని ప్రకటించిన తరువాత అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడ నగరాన్ని అనేక రకాలుగా అభివృద్ధి చేశారు. అనేక ఫ్లై ఓవర్లు నిర్మించారు, కార్పొరేషన్ అప్పుల్లో ఉంటే 010 పద్దు ద్వారా సిబ్బంది జీతాలు అందించారు. అలాగే 5 సంవత్సరాల పాలనలో ప్రతి సంవత్సరం కూడా వందలాది కోట్లు ప్రత్యేక నిధులు కార్పొరేషన్కు ఇచ్చారన్నారు. దాని ఫలితమే అక్కడక్కడ చిన్న చిన్న రోడ్లు వేస్తున్నారంటే ఆ నిధులే కారణమన్నారు. వీటన్నింటిపై కూడా ఇరుపార్టీలు ఛార్జ్ షీటులు తయారు చేసుకోవడం, ఉమ్మడి నిర్ణయాలతో డిబెట్లు నిర్వహించడం చేయాలన్నారు.

రాష్ట్రం యొక్క భవిష్యత్తు, అభివృద్ధి కోసం ఆది నాయకులు నిర్ణయాలకు అనుగుణంగా చంద్రబాబు-పవన్ కళ్యాణ్ ఆదేశాలను తూచా తప్పకుండా ఎవరికి ఎక్కడ అవకాశం వచ్చినా గెలుపే ధ్యేయంగా పనిచేయాలని గద్దె కోరారు. అనేక కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని లూటీ చేసిన విజయసాయి రెడ్డి లాంటి అక్రమార్జకులు కూడా వినలేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. తూర్పు నియోజకవర్గంలో తాను పర్యటిస్తున్న సమయంలో స్థానిక మహిళలు అయ్యా మా ఏరియాలోని ఖాళీ స్థలంలో కొందరు చేరి గంజాయిలు సేవించి, నానాయాగీ చేస్తున్నారని, ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తున్నారని, మాకు గంజాయి బ్యాచ్ నుంచి విముక్తి కలిగించండి అని అడగడం జరుగుతుందని, అంటే తూర్పు నియోజకవర్గంలో గంజాయి ఏరులై పారుతుందని, దానికి కారణం వైకాపా నాయకులే వారి అవసరాలకు, సంపాదనల కోసం యువతను గంజాయిలకు బానిసలు చేస్తున్నారన్నారు. పురాణాల్లో, రామాయణంలో రాక్షసులు ఉండేవారని చదవడం జరిగిందని, కాని జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ రాక్షస విధానాన్ని కళ్లారా చూపిస్తున్నార న్నారు. చంద్రబాబుపై కావాలనే తప్పుడు కేసులు పెడుతున్నారని, వేయిని రింగ్ రోడ్డు కేసు పెట్టారని, యువతకు తక్కువ ధరకు ఇంటర్నెట్ ఇచ్చినందుకు కేసు పెట్టారని, పేదలకు తక్కువ ధరకు ఇసుక ఇస్తే కేసుపెట్టారని, మద్యాన్ని తక్కువ ధరకు ఇచ్చినందుకు కేసు పెట్టారని ఈ విషయాలను ప్రజలు ఇప్పటికే గ్రహించారన్నారు. ఉమ్మడి ఎజెండాగా ముందుకు సాగాలని, 17వ తేదీన బసవపున్నయ్య స్టేడియంలో జరిగే బి.సి సదస్సును కూడా ఇరుపార్టీల బి.సి సోదరులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. తదుపరి భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో అన్ని ఇళ్ల వద్దకు వెళ్ళి వారికి తేదేపా- జనసేన ప్రభుత్వం వస్తే ఇచ్చే పథకాలపై వివరించడం, అదే సమయంలో ఓటర్ వెరిఫికేషన్ కూడా చేయడం ఎక్కడైనా తెదేపా, జనసేన వారి ఓట్లు తొలగించి ఉంటే గుర్తించి వాటిని నమోదు చేయించుకోవాలన్నారు. తెలుగుదేశం-జనసేన కలయిన రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు కావాలని, తద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దేశంలోనే రాష్ట్రాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు ఒకే కుటుంబంగా కలిసి కట్టుగా ముందుకు వెళ్ళేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.

**జనసేన నాయకులు పోతిన మహేష్ మాట్లాడుతూ..** రాక్షస పాలనను అంతమొందించడానికి ఈరోజు సమావేశం ఏర్పాటు చేసుకుని చర్చిండం జరిగిందన్నారు. జగన్ మాటలను ప్రజలు నమ్మడంలేదని, సంక్షేమ పథకాల్లో అనేక కోతలు జరుగుతున్నాయన్నారు. 2024లో తెలుగుదేశం, జనసేన సంపూర్ణ ప్రజా ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. తూర్పు నియోజకవర్గంలో భవిష్యత్తుకు గ్యారెంటీ, ఓట్ల జాబితాలో అక్రమాలను సరిచేయడం లాంటి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందని, వైసీపీ అవినీతి, అక్రమాలపై ఏవిధంగా ఛార్జిషీటు దాఖలు చేయాలన్న అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో, ఫ్లైవోర్లు రోడ్లు, రిటైనింగ్ వాల్ లాంటి తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, రౌడీయిజం, గూండాయిజం, భూకబ్జాలకు పాల్పడేవారిని చిత్తుగా ఓడించాలని దీనికి ఇరు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారన్నారు.

**ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు మాట్లాడుతూ..** పంచాయతి ఎన్నికల సమయంలోనే రెండు పార్టీలు కలిసి పనిచేయాలన్న ప్రతిపాదన వచ్చిందని, అది ఇపుడు పూర్తి స్థాయిలో రూపుదాల్చిందన్నారు. రాజమండ్రి జైలు బయట పవన కళ్యాణ్ మాట్లాడిన తీరు అద్భుతమని, ఆయన కమిట్మెంట్ అభినంద నీయమని, ఈ సమన్వయ కమిటీల సమావేశాల ముఖ్య ఉద్దేశం క్రింది స్థాయిలో కలిసి పనిచేయాలన్నదే పై నాయకుల కోరిక అన్నారు. ఇరుపార్టీ వారు పై స్థాయిలో కలవడమే కాదు, కార్యకర్తల స్థాయిలో రాజకీయాలపైన, ఉద్యమాలపైన ఎలా ముందుకు వెళ్లాలి అనే విషయాన్ని వారికి తెలియజెప్పాలనేది చర్చించుకోవడంకోసమే ఈ సమావేశాలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఇవాళ ఆంధ్ర ప్రదేశ్లో అభివృద్ధి లేదని, ఉద్యోగ అవకాశాలు లేవని, ప్రభుత్వా నికి వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే జైలు శిక్షలు, బెదిరింపులు జరుగుతున్నాయని, వీటన్నిటికీ విరుగుడు ఈ వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించడమేనన్నారు. అది కూడ ఏ 90 సీట్లతోనో, 100 సీట్లతోనో కాదని, రాజకీయంగా యుద్ధం చేస్తే శత్రుశేషం ఉండకుండా, జగన్ లాంటి నియంత పాలకున్ని రాజకీయంగా రూపుమాపాలంటే 160 సీట్లు గెలిచి తీరాల్సిందేనన్నారు. అందుకు ఏ రకంగా ముందుకు సాగాలి, క్రింది వారిని ఏ విధంగా తీసుకువెళ్ళాలి అనేది అగ్రనాయకులు స్థాయిలో చర్చలు జరుగుతున్నాయన్నారు. అదే విధంగా తూర్పు నియోజకవర్గంలో కూడ స్థానిక సమస్యలపై చర్చలు జరిపి ఉమ్మడి కార్యక్రమాలు నిర్వహించాలని, అందుకు ఇటువంటి చర్చలు మరిన్ని జరగాలని, తద్వారా పూర్తిస్థాయిలో ఇరుపార్టీలు శ్రేణులు కలిసికట్టుగా ముందుకెళ్లాలని కోరారు.

**జనసేన తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ..** జనసేన-తెదేపా కలయిక అధికారం లక్ష్యం కాదని, కేవలం అధికారం కోసమే పొత్తులు పెట్టుకోలేదని, రాష్ట్ర భవిష్యత్తు కోసం పవన్, చంద్రబాబు కలిసివెళ్లాలని నిర్ణయించుకున్నారన్నారు. జగన్ పాలనలో రాష్ట్రానికి రాజధాని లేదని, యువతకు ఉపాధి లేదని, రోడ్లు లేవు, డ్రైనేజీ సమస్యలతో పాటు అనేక సమస్యలు రాష్ట్రంలో తిష్టవేశాయన్నారు. జనసేన, టీడీపీ కలిసి వెళితే ఈ రాష్ట్రానికి మంచి జరుగుతుందని పొత్తు పెట్టుకోవడం జరిగిందని, దానికి అనుగుణంగానే తూర్పు నియోజకవర్గంలో రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు మన: స్ఫూర్తిగా ఇక్కడకు హాజరై సైకో జగన్ను ఎలా ఎదుర్కోవాలో చర్చించడం జరిగిందన్నారు. అందరం ఒక్కటేనని, సీటు ఎవరి కిచ్చినా కలిసి పనిచేస్తామని వైకాపాను ఓడించడమే లక్ష్యంగా ఇరుపార్టీల శ్రేణులు పనిచేస్తామని తెలిపారు. ఇరుపార్టీలకు ఎజెండాలు వేరువేరుగా ఉన్నా, రెండు పార్టీల భవిష్యత్తుకన్నా, ఆరు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం కలిసి పనిచేయడం జరుగుతుందన్నారు. పైన నాయకులే కాక క్రింద అట్టడుగు స్థాయి వరకు ఉన్న కార్యకర్తలంతా కలిసి పనిచేయాలని, పైకి కలిసినట్లు కనిపిస్తూ, నటిస్తూ లోలోపల ఎవరి అజెండాతో వారు పనిచేస్తే మూరు?డికి మరో అవకాశం ఇచ్చినవారం అవుతామన్నారు. అన్ని కులాల వారు, అన్ని వర్గాలవారు జగన్ ప్రభుత్వంలో తీవ్రంగా నష్టపోయారని తూర్పు నియోజకవర్గంలో 2024లో ఎవరికి సీటు వచ్చినా మనందరం కలిసికట్టుగా పనిచేసి, ఈ దుర్మార్గ పాలనను అంతమొంది స్తామన్నారు. 2014లో పవన్ కళ్యాణ్ రాష్ట్రం కోసం మద్దతిచ్చారని అదే విధంగా ఇప్పుడు కూడ రాష్ట్రం కోసమే మద్దతు తెలిపారని, జనసేన-తెలుగుదేశం కలిస్తే తూర్పు నియోజకవర్గమే కాదు ఉమ్మడి కృష్ణా జిల్లాలో అన్ని నియోజకవర్గాలు మనవే కానున్నాయన్నారు.

**తెదేపా జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ..** మొన్ననే ఉమ్మడి మేనిఫెస్టోపై చర్చ జరిగిందని, అక్కడ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని రెండు పార్టీలు కలిసి ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. తూర్పు నియోజకవర్గంలో కూడ భవిష్యత్తుకు గ్యారెంటీ మరియు ఓటర్ల జాబితా పరిశీలన, మార్పులు, చేర్పులపై రెండు పార్టీలు కలిసి పనిచేయాలని ఈ రోజు నిర్ణయించడం జరిగిందన్నారు. ఇక మీదట అన్ని కార్యక్రమాలను రెండు పార్టీలు కలిసి పనిచేయాలని అధినాయకత్వం నిర్ణయించిందని, దానికి అనుగుణంగా తూర్పు నియోజకవర్గంలో వైకాపాను ఓడించి ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరు కోరుకున్న విధంగా తెలుగుదేశం, జనసేన కలిశాయన్నారు.

చంద్రబాబుకు ముఖ్యమంత్రి పదవి కొత్త కాదు అని, అయినా ఆయన నిరంతరం శ్రమించడానికి కారణం రాష్ట్ర భవిష్యత్తు కోసమేనన్నారు. విభజన జరిగిన తర్వాత ఎంతో నష్టపోయిన ఈ రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టడానికి ఆయన ఎంతగానో శ్రమించారని, ఒక్క అవకాశం పేరుతో వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అపార అనుభవం ఉన్న చంద్రాబాబుకే సాధ్యమని, అందుకు మనందరి సహకారం చంద్రబాబుకు ఇవ్వాల్సి ఉంది. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ అంటూ జగన్ మైకుల ముందు చెబుతూ వారిని అత్యంత దారుణంగా హింసించడం మనం అందరం చూసామని, ఈ విధానాలను మనందరం అడ్డుకోవాలన్నారు. తెలుగుదేశం, జనసేన కలయిక ద్వారానే ఇది సాధ్యమని, ఇరుపార్టీల కలయికను సర్వత్రా హర్షిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ఇద్దరం కలిసి సైకో జగను ఇంటికి పంపాలని పవన్ కళ్యాణ్ ఆ రోజు రాజమండ్రిలో ప్రకటించడం, బాబుగారిని కొనియాడిన విధానం ప్రశంశనీయమన్నారు. తనకు పదవులు ముఖ్యంకాదని, రాష్ట్ర భవిష్యత్తే ముఖ్యమని పవన్ కళ్యాణ్ పలుసార్లు ఉద్ఘాటించారన్నారు.

**జిల్లాపరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ..** రెండు పార్టీల కలయిక బంగారానికి పరిమళం అద్దినట్లుందని, చంద్రబాబు అరెస్టయిన వెంటనే పవన్ కళ్యాణ్ స్పందించిన తీరు శ్రీరాముడికి ఆంజనేయుడు అందించిన సహకారంలాగా అనిపించింద న్నారు. పవన్ అంటే గాలిని, చంద్రుడంటే చల్లదనమని అంటే వెన్నలలో వారిద్దరి కలయిక రాష్ట్ర భవిష్యత్తు లాహిరిలాహిరిలో అన్నట్లుగా సాగాలని ఆశిస్తున్నానన్నారు. కొందరు సోషల్ మీడియా వేదికగా వీరిద్దరి కలయికను విడదీయడానికి కొన్ని వర్గాలు ప్రయత్నించడం జరుగుతందన్నారు. లోకేశ్ యువగళం ప్రభంజనాన్ని నిలువరించడానికి, చంద్రబాబుగారిని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. వైకాపా కుయుక్తులను అడ్డుకోవడానికి ఇరు పార్టీలు కలిసి వెళ్లాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. 'దత్తపుత్రుడ'ని వైకాపా వారు రెచ్చగొట్టడానికే ప్రచారం చేస్తున్నారని, పవన్ దత్తపుత్రుడు కాదని అంజనమ్మ సుపుత్రుడు అన్నారు. ధర్మో రక్షిత రక్షిత: అన్నట్లుగా అధర్మం రాజ్యమేలుతున్న ప్రస్తుత సమయంలో మేము ఎన్నిసార్లయినా కలిసే వస్తామని ఒక సంకేతమిస్తూ, ఈ కలయిక ఎన్ని సంవత్సరాలైనా కొనసాగాలని కోరుకుంటున్నామన్నారు. గద్దె రామమోహన్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి అవసరాలను, సమస్యలను తీర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నారని, ఆ కార్యక్రమాలకి జనసేన కార్యకర్తలు కూడ అండగా ఉండాలని కోరారు. మహిళలకు అనేక అవకాశాలతో మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, దీన్ని జనసేనవీర మహిళలు, తెదేపా తెలుగుమహిళలు పెద్ద ఎత్తున మహిళలను చైతన్య పరచాలన్నారు. నిరుద్యోగులకు భృతి, రైతాంగానికి ఆర్థిక సహాయం తదితరాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. లోకేశ్-పవన్ కళ్యాణ్ కలిసి మరిన్ని పథకాలను వీటికి జోడించారని, వాటిని కూడ ప్రజలకు వివరించాలన్నారు. సింహాల్లాంటి పవన్, లోకేశ్ల ప్రయత్నాలను అడ్డుకోవాలని తోడేళ్ళు, నక్కలు ప్రయత్నిస్తున్నాయని వారిని అడ్డుకుని మనం ముందుకెళ్లాలని కోరారు.

ఈ సమావేశంలో జనసేన నాయకులు రావి సౌజన్య, పోతిరెడ్డి అనిత, వెన్నా శివశంకర్, గాదిరెడ్డి అమ్ములు, దోమకొండ అశోక్, వి. హరి ప్రసాద్, చందు శివరామకృష్ణ, యడ్లపల్లి నాగార్జునతో పాటు పలువురు పాల్గొన్నారు.

తెదేపా నాయకులు నందిపాటి దేవానంద్, ఎస్. ఫిరోజ్, జాస్తి సాంబశివరావు, దేవినేని అపర్ణ, ముమ్మనేని ప్రసాద్, రత్నం రమేష్, కొక్కెర తిరుపతయ్య యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త ఉక్కు సంకల్పంతో పని చేయాలి

- చంద్రన్న సీఎంని చేసేవరకు విశ్రమించేది లేదు
- తెలుగుదేశంతోనే రాష్ట్రానికి స్వర్ణ యుగం
- రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం నిరంకుశ పాలన
- ఓడిపోతామనే భయంతో ఓట్ల దొంగతనం
- దళితులకు పథకాలను దూరం చేసిన ఘనత జగన్ దే
- ఇడుపులపాడులో మన పల్లెకు మన ఏలూరికి విశేష స్పందన
- భవిష్యత్తు గ్యారెంటీ పత్రాలు అందజేస్తూ ఎమ్మెల్యే ఏలూరి



బాపట్ల (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి కార్యకర్త ఉక్కు సంకల్పంతో పనిచేయాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పాలనలో రాష్ట్రంలో స్వర్ణ యుగం అన్నారు. నేడు వైసిపి పాలనలో రాష్ట్రం దుర్భిక్షం నెలకొందన్నారు. బుధవారం ఇంకొల్లు మండలం ఇడుపులపాడు లో మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఏలూరి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు విజనరీ, అనుభవం అవసరమన్నారు. చంద్రబాబు దేశంలోనే అత్యంత అనుభవం సమర్ధత కలిగిన నేత అన్నారు. చంద్రబాబు పాలనతో రాష్ట్ర పునర్నిర్మాణం జరుగుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో అరాచకం విధ్వంసం తప్ప అభివృద్ధి లేదన్నారు. దళితుల పథకాలను తొలగించి అధికార మదంతో దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు. చంద్రన్న సీఎంని చేసేవరకు ప్రతి కార్యకర్త నాయకుడు విశ్రమించకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు కాలం చెల్లిందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం ఒక అభివృద్ధి కూడా నోచుకోలేదని ధ్వజమెత్తారు. దోచుకోవడం దాచుకోవడం తప్ప రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు.

ఓడిపోతామనే భయంతో ఓట్ల దొంగతనం చేస్తున్నారన్నారు. అద్దదారుల్లో అధికారం కోసం పర్చూరు నియోజకవర్గంలో 14 ఓట్లకు తొలగించేందుకు కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గెలిచే సత్తా లేక ఓడిపోతామని భయంతో రాష్ట్రవ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయన్నారు.

**సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతూ...**

ఇడుపులపాడు లో ఎమ్మెల్యే ఏలూరి పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తొలుత పోలేరమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయంలో కొబ్బరికాయ కొట్టి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు పూల వర్షం కురిపిస్తూ... గుమ్మడికాయలతో దిష్టి తీశారు. అడుగడుగునా ఏలూరికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అధినేత చంద్రబాబుతో రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ , మన పల్లెకు మన ఏలూరి కరపత్రాలు అందిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. వృద్ధులు మహిళలు చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తూ... జగన్ అసమర్ధ పాలన తీరును ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, వీరయ్య, శంజుద్దీన్, అంబటి మురళి గోరంట్ల సురేష్, ఈదర శ్రీనివాసరావు, పంగులూరి పాపారావు, ఈదర శ్రీను, కనుమూరి శివ, గోరంట్ల బ్రహ్మయ్య, అంబటి రాజ్యలక్ష్మి, పెద్దయ్య, శ్యామ్, అశోక్, అంబటి సింగయ్య, గోరంట్ల సుధాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళపై విచక్షణ రహితంగా ప్రవర్తించిన వారిని శిక్షించాలి

**- రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఎం. ధారు నాయక్**



గుంటూరు (చైతన్యరథం): గిరిజన మహిళలపై విచక్షణ రహితంగా ప్రవర్తించిన వారిని వెంటనే శిక్షించాలని రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఎం.ధారు నాయక్ డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా మిర్చి యార్డులో గత సెప్టెంబర్ 15 తేదీన గిరిజన మహిళ కేతావత్ రోజాబాయిపై స్థానిక ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. రోజాబాయి గుంటూరు నల్లచెరువు వర్కర్స్ కాలనీ 2వ లైన్ లో కుటుంబ సభ్యులతో నివసిస్తూ పొట్టకూటి కోసం మిర్చి యార్డులో కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో అకారణంగా రోజాబాయిపై మిర్చియార్డు ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు ఇష్టమొచ్చినట్లు కొట్టడంతో పాటు కులం పేరుతో దూషించి అవమానించారు. రోజాబాయిపై దాడికి పాల్పడుతున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఎం.ధారునాయక్ బుధవారం రోజాబాయిని పరామర్శించి ధైర్యం చెప్పారు. అధికార పార్టీకి చెందిన మిర్చి యార్డ్ ఛైర్మన్గా ఉన్న నిమ్మకాయల రాజనారాయణ అండదండలతోనే రోజాబాయిపై సెక్యూరిటీ గార్డులు విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారని ధారు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి ఘటనపై విచారణ జరిపి దోషుల్ని శిక్షించాలని లేదంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. బాధితురాలికి న్యాయం జరగాలని కోరుతూ దాడి ఘటనను గురువారం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు ముదవత్ శ్రీను నాయక్, గిరిజన నాయకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### నారా లోకేష్ సహకారంతో

## 50 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

- స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు
- శిక్షణ పొందిన "32"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ



మంగళగిరి (చైతన్యరథం): మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'స్త్రీ శక్తి' పథకం అమలు చేస్తున్నారని తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి వింజమూరి ఆషాబాల అన్నారు. స్త్రీ శక్తి ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో బుధవారం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 32వ బ్యాచ్లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 50 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కుట్టు మిషన్లు అందుకున్న లబ్ధిదారులు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వింజమూరి ఆషాబాల మాట్లాడుతూ స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో నారా లోకేష్ మహిళలకు ఉచితంగా అందిస్తున్న కుట్టు మిషన్లు ఆదాయ మార్గాలుగాను, కుటుంబ అవసరాలను తీర్చేవిగాను ఉంటున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతి మహిళ అభివృద్ధికి కృషి చేస్తున్న నారా లోకేష్ను వచ్చే ఎన్నికలలో మహిళలందరూ కలిసికట్టుగా గెలిపించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో చంద్రబాబు మినీ మేనిఫెస్టోను ప్రకటించారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, అమ్మకు వందనం కింద రూ.15వేలు, ఇంట్లోని మహిళలందరికి నెలకు రూ.1500 చొప్పున ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, నియోజకవర్గ తెలుగు ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, తాడేపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి, మాజీ కౌన్సిలర్ కాటాబత్తిని నిర్మల, తాడేపల్లి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు బొర్రా కృష్ణవందన తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన జగన్‌రెడ్డి

**- టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి**

ఏలూరు (చైతన్యరథం): రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదల ఇళ్ళపై కూడా రుణాలు దిగమింగిందని, భవిష్యత్ లో వీటికి ఎవరు సమాధానం చెప్తారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి ప్రశ్నించారు. పేదలకు మంచి చేస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వం ఈ విధంగా వారికి తెలియకుండానే భారం మోపడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ఏలూరు 14వ డివిజన్ పోణంగి, వైఎస్సార్ కాలనీల్లో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమాల్లో టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి పాల్గొన్నారు. గడచిన నాలుగున్నరేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసగించింది, ప్రతిపక్షాలపై ఏ విధంగా కక్ష తీర్చుకుంటుందో వివరించారు. అనంతరం బడేటి చంటి మాట్లాడుతూ... పేదలకు ఇళ్ళు నిర్మించి ఇస్తామని ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి, వాటిని విస్మరించిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు వారికి కేటాయించిన ఇళ్ళ స్థలాలు, ఇళ్ళపై వారికి తెలియకుండానే రుణాలు తీసుకోవడం ప్రపంచ వింతగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ విషయమై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పోణంగి, పరిసర ప్రాంత ప్రజలకు ప్రాణాంతకంగా మారిన డంపింగ్ యార్డును అక్కడి నుండి తరలించేంత వరకు టీడీపీ పోరాడుతుందని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాజయం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పైడి వెంకట్రావు, డివిజన్ ఇంచార్జ్ గొంగాడి సాంబశివరావు, మాజీ ఎంపీటీసీ మద్రపు ధనుంజయ్, మాజీ ప్రెసిడెంట్ తేర్ల వెంకన్న పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీడీపీ- జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం

**- మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస్**



గురజాల (చైతన్యరథం): గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణంలోని వల్లెల గార్డెన్స్ నందు మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "తెలుగుదేశం - జనసేన పార్టీల ఉమ్మడి ఆత్మీయ సమావేశం" జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస యాదవ్, పల్నాడు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, గురజాల నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన పార్టీల్లో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల/పట్టణ, గ్రామ/వార్డు స్థాయిల్లో వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. రెండు పార్టీలు ఉమ్మడిగా కలసి పోరాటం చేసి రాష్ట్రం నుండి సైకో పాలనను అంతమొందించేంతవరకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని తెలుగుదేశం మరియు జనసేన పార్టీ కార్యకర్తలకు, ముఖ్య నాయకులకు పిలుపునివ్వటం జరిగింది.

## భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కురుగొండ్ల




**వెంకటగిరి (చైతన్యరథం):** బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా.. దిన కలువాయి మండలములోని నూకనపల్లి గ్రామ పంచాయతీ నందు నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ.. బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్ రూపంలో లబ్ధిదారులకు వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, ఇంచార్జి కురుగొండ్ల రామకృష్ణ అందజేశారు. వారు ప్రజా వేదిక ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, 2024లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమాల గురించి కురుగొండ్ల ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు, , క్లస్టర్ ఇంఛార్జీలు జగదల్ నాయుడు, కిషోర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పీర్ల సోమయ్య, యూనిట్ ఇంచార్జీలు, మండల కమిటీ నాయకులు, గ్రామ నాయకులు కండే ప్రసాద్, ముక్కు కృష్ణయ్య స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చింతపర్తి లో టీడీపీ జాతీయనేత నల్లారి కు
# గజమాలతో ఘన స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు.!!

- గ్రామస్థాయిలో ఓటర్ లిస్ట్ ను పరిశీలించండి
- టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చిన నల్లారి
- నిధులు,విధులు లేనికుల కార్పోరేషన్ల కు ఉత్సవ విగ్రహాలుగా చెర్మన్లు, డైరెక్టర్లు.
- మళ్ళీజగన్ ముఖ్యమంత్రి కావాలని వేలిముద్రలు పెట్టిస్తున్న వలంటీర్ల పై ఫైర్




**చింతపర్తి (చైతన్యరథం):** గ్రామస్థాయిలో ఓటర్ లిస్ట్ ముసాయిదాను పరిశీలించివలస వెళ్లిన వారి ఓట్లు తీసేయడంతో పాటు కొత్త ఓటర్ల నమోదు చేసి అవకతవకలను బీఎల్ఓతో కలిసి సరిచేయాలని, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి టీడీపీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. వాల్మీకి పురం మండలం చింతపర్తిలో టీడీపీ జాతీయనేత కిషోర్ కుమార్ రెడ్డికి గజ మాలలతో ఘన స్వాగతం పలుకుతూ బాణాసంచాలు పేల్చారు. ఆయన వాల్మీకిపురం, మండలం చింతపర్తిలో టీడీపీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, గ్రామ అధ్యక్షులు, భూత్ కన్వీనర్లు, ఏజంట్లు, నల్లారి అభిమానులతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని అమడ దూరంలో పెట్టి,వ్యక్తిగత కక్షలతో ప్రతిపక్షాలపై సంబంధం లేని కేసులు నమోదుచేస్తూ తన స్వంత ప్రయోజనాల కోసం రాష్ట్ర భవిషత్తును ఢిల్లీలో తాకట్టుపెట్టిన జగన్మోహన్ రెడ్డి పరాయి పాలనకు, చరిత గుండెల మీద చెక్కిన మూడక్షరాల పోరాటంతో పోరాడి రాష్ట్రంలో రామరాజ్యాన్ని స్థాపించాలని భావితరాల భవిషత్తుకు పునాదులు వేయాలన్నారు. అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చిన వైకాపా రాష్ట్రంలో ఇక స్థానం కోల్పోయిందని, జగన్మోహన్ రెడ్డి పరి పాలించే అర్హత కోల్పో యారని అన్నారు.

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వివిద కార్పోరేషన్ ల నిధులు పక్కదోవ పట్టించి కేవలం కంటి తుడుపు కోసం నిధులు,విధులు లేని కార్పరేషన్ లకు ఉత్సవ విగ్రహాలుగా ఛైర్మెన్లు,డైరెక్టర్ల ను నియమించడం ఏంటని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వైకాపా ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. మళ్ళీ జగన్ ముఖ్యమంత్రి కావాలని సచివాలయంలో వేలిముద్రలు పెట్టిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వలంటీర్లు పై ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో గెలవలేమని తెలిసిన వైకాపా పలురకాలుగా అక్రమాలకు పాల్పడితే ఊర్కోనేదిలేదని భీష్మించారు.

మంచి నాయకులకు ఎన్నుకోవడం ఓటు హక్కు వినియోగించు కోవడం ప్రజల నిర్ణయం అంతేగాని ప్రజల నిర్ణయాన్ని కాదనే హక్కుఎవరికి లేదనిఅన్నారు. బాబు ష్యూరిటీ, భవిషత్తు గ్యారంటీ వచ్చేఎన్నికల్లో చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకోపోవాలని అన్నారు. మహిళల భద్రత,యువతకు ఉద్యోగ అవకాశాలు అవకాశం కల్పిస్తాసమని భద్రత భరోసానిచ్చారని వాటిని వైకాపా వ్యతిరేకిం చడం ఏంటని ప్రశ్నించారు. వైకాపా నాలుగన్నరేళ్ళల్లో వైకాపా చేసిందేమీ లేదని జగన్మోహన్ రెడ్డి ప్రజల ముందుకు రావడానికి భయపడి బస్సుయాత్ర చేపట్టడం సిగ్గుచేటని ఎం సాధించారని బస్సుయాత్ర చేస్తున్నారో చెప్పండి అంటూ ప్రశ్నించారు.

## కోటంరెడ్డి సమక్షంలో 33వ డివిజన్‌లో వైసీపీ నాయకులు,టీడీపీ తీర్థం

**- సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి**



**నెల్లూరు (చైతన్యరథం):** రూరల్ నియోజకవర్గ పరిధిలోని 33వ డివిజన్, వెంగళ రావు నగర్ ఏ,బి,సీ బ్లాక్ లకు చెందిన నాయకులు నేడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి తగు ప్రాధాన్యత ఇస్తామని, తెలుగుదేశం పార్టీ వైపు ప్రతి ఒక్కరు ఆకర్షితులవుతున్నారని, ప్రతి కార్యకర్త ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని కోటంరెడ్డి అన్నారు. నియోజక వర్గంలోని ప్రజలందరికి మనవి చేస్తున్నా వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ కి ఓటు వేసి, నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసు కోవాలని ఆయన కోరారు. ఈ కష్ట కాలం లో ఎంతోమంది ముందుకు విచ్చేసి తెలుగుదేశం పార్టీలో చేరు తున్నారని, టీడీపీకి, చంద్రబాబు నాయుడుకి మరియు నాకు అండగా ఉన్న ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టి చూసుకుంటామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జ్ జలదంకి సుధాకర్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మన్నేం పెంచల నాయుడు,క్లస్టర్ ఇన్చార్జులు సాబీర్ ఖాన్, అల్లాభక్షు, టీడీపీ నాయకులు కరణం హజరత్ నాయుడు, చల్లా భాస్కర్, మారుతీ, కర్నాటి పవన్, చిట్టేటి సురేంద్ర, పి. పెంచలయ్య, చిట్టి బాబు, జానీ, వాసు, దేవి, రాజేష్, నరసింహా, రజాక్, అబ్దుల్, మాబాషా, ఖాదర్, వంశి, ఖాదర్ బాషా, వంశి, రఘు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం



**-గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్**

**గుంతకల్లు (చైతన్యరథం):** నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు శ్రీ ఆర్. జితేంద్ర గౌడ్ ,నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ బాద్యుడు వాసగిరి మణికంఠ తో కలిసి తన క్యాంప్ కార్యాలయం నందు టీడీపీ ,జనసేన పార్టీ ఆత్మీయ సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది...ఈ సమావేశం లో జితేంద్ర గౌడ్‌మాట్లాడతూ టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తల ప్రధాన కర్తవ్యం మీ గ్రామం, వార్డులలో ఓటర్ వెరిఫికేషన్ చేసి నకిలీ ఓట్లు గుర్తించి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం, గత టిడిపి ప్రభుత్వంలో గుంతకల్లు నియోజకవర్గంలో అర్ధాంతరంగా ఆగిపోయిన ఉర్దూ స్కూల్,టిడ్కో నిర్మాణాలు, గుత్తి లో మంచి నీటి ట్యాంక్,గత టీడీపీ హయాంలో గుత్తి కోట, సేవాగడ్,నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంల అభివృద్ధికి కేటాయించిన నిధులు,మూడు మండలలో త్రాగునీటి సమస్య, ఈ ప్రభుత్వం పెంచేసిన ధరలు, పన్నులు ఎన్నో ప్రజా సమస్యలను మండలం నాయకులు కలిసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలియజేశారు...అలాగే రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం మూడు రాజధానులు పేరుతో ఆడుతున్న నాటకాలు, పోలవరం, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, ఈ ప్రభుత్వం తప్పిదాల వల్ల సరైన సమయంలో ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించక అనేకమంది విద్యార్థులు సర్టిఫికెట్ అందక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని, రాష్ట్రంలో ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ ఉన్నత వర్గాలపై దాడులు చేయడం, ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయిందని ఇలాంటి ఎన్నో సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఈ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదామని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గంలోని టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు,క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్చార్జులు అనుబంధ కమిటీ సభ్యులు, మిత్రపక్షమైన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## వైసీపీ ప్రభుత్వ దుబారా ఖర్చులే ప్రజలకు శాపాలుగా మారాయి



**- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్**

**విజయవాడ (చైతన్యరథం):** రంగుల పిచ్చితో ఏడు వందల కోట్ల ప్రజాధనం దుబారా చేసిన జగన్ సర్కారు, పేర్ల పిచ్చితో 6వేల కోట్ల రూపాయల కేంద్ర నిధులు ఆంధ్రప్రదేశ్ కు దక్కకుండా చేశారు. కేంద్ర నిధులతో విద్య, వైద్యం, ఫించన్లు, వ్యవసాయానికి ఇచ్చే నిధులకు పేర్లు మార్చవద్దని కేంద్ర ప్రభుత్వం లిఖిత పూర్వకంగా అభ్యంతరం చెప్పినా తీరు మారని రాష్ట్ర సర్కారు, కేవలం తన పేరు కోసం ప్రజల సంక్షేమాన్ని పణంగా పెట్టిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి. వెయ్యి రూపాయలకే ఆరోగ్యశ్రీ వర్తింప చేస్తానని హామీలు ఇచ్చిన జగన్ రెడ్డి ఈరోజు రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించక పేదవాడికి వైద్యం అందని దయనీయమైన పరిస్థితి నెలకొంది. కేంద్రం ఇచ్చిన కరువు సాయం 900కోట్లు రాష్ట్రంలో ఏ రైతుకైనా ఒక్క రూపాయైనా చేరిందా..? ఏడాది 5లక్షల ఇల్లు కడతానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి 53నెలల్లో ఎన్ని ఇళ్లు పూర్తి చేశాడు..? ఇంటి నిర్మాణం కోసం కేంద్రం ఇచ్చిన 3వేల కోట్లు నిధులు, తాను టిడ్కో ఇండ్లు తాకట్టు పెట్టి తెచ్చిన నిధులు ఎటు పోయాయో తెలియదు కానీ ప్రజలకు మాత్రం బ్యాంకు నోటీసులు మిగిలాయి..!! కాగ్ నివేదిక ప్రకారం లెక్కల్లో చూపని వేల కోట్ల రూపాయలు ఏటు పోయినట్లు..? వాటికి ఏం సమాధానం చెప్తాడు..? జిల్లాలో ఇష్టానుసారం ఇసుక, మట్టి దోపిడితో సహాజ వనరులు దెబ్బతిని ప్రజల ప్రాణాలు కోల్పో తున్నారు. దోపిడీకి అడ్డుకట్ట వేయా ల్సిన బాధ్యత కలిగిన వ్యవస్థలు మౌనం వహిం చడం సమా జానికి ప్రమాదకరం. ఆదాయా న్ని సృష్టించ కుండా అడ్డదిడ్డమైన పన్నులతో ప్రజలపై భారాలు మోపే ఇలాంటి ప్రభు త్వాలు చేసే "సంక్షేమ మోసాలను" గ్రహించి ప్రజా తీర్పుతో బుద్ధి చెప్పాలి.

## కలిసి పోరాడుదాం .. వైసీపీ మెడలు వంచుదాం..

**- నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ**

**బాపట్ల (చైతన్యరథం):** పట్టణం లోని ఎంఎస్ఆర్ కళ్యాణ మండపం లో నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం – జనసేన ఆత్మీయ సమావే శం ను బాపట్ల నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ, జనసేన పార్టీ కోఆర్డినేటర్ నామన శివన్నారాయణ ఇరుపార్టీ నాయకులుతో కలసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రములో అరాచక పాలన కోనసాగి స్తున్న వైసీపీ పార్టీ మెడలు వంచడానికి సమిష్టి గా కృషి చేయాలన్నారు. సానుభూతి తో అధికారం లోకి వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తూన్నారు. ఈ నెల 17వ తేది నుండి భవిష్యత్ గ్యారంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని టీడీపీ – జనసేన పార్టీ నాయకులు సమన్వయతో నిర్వహిస్తాం. జనసేన – టీడీపీలు రాబోయే ఎన్నికల లో కలసి పని చేసి విజయం సాధించాల న్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ తెలుగదేశం పార్టీ మరియు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## 2027 నాటికి..

# మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగల దేశం భారత్

**– కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్**

**ఢిల్లీ:** 2027 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగల దేశంగా అవతరిస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇవాళ ఇండో–ఫసిపిక్ ప్రాంతీయ సమావేశాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. " ఈ ఏడాది భారత్ వృద్ధి రేటు కేవలం 7 శాతం లోపే ఉంటుందని అంచనా వేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఎదురుగాలులు వీస్తున్నప్పటికీ భారత్ ఈ మేర వృద్ధి సాధించడం గొప్ప విషయం. ఆర్థిక వ్యవస్థ ఉజ్వల భవిష్యత్తు దిశగా పయనిస్తోంది. మరో నాలుగేళ్లలో జపాన్, జర్మనీ ఆర్థిక వ్యవస్థలను దాటుకుని దూసుకుపోతుందని ఆశిస్తున్నాం. ఉక్రెయిన్ – రష్యా, ఇజ్రాయెల్ – హమాస్‌ల మధ్య యుద్ధం జరుగుతున్నా.. ఆ ప్రభావాన్ని అధిగమించి వృద్ధి రేటు సాధిస్తున్నాం.

9 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాలు సముద్రతీరాన్ని కలిగి ఉన్నాయి. 12 మేజర్, 200లకు పైగా నాన్–మేజర్ ఓడరేవులు ఉన్నాయి. అంతర్జాతీయ, దేశీయ వాణిజ్యం కోసం విస్తృతమైన సముద్ర నెట్ వర్క్ కలిగి ఉన్నాం. 2020లో అభివృద్ధి చెందుతున్న దేశాలలో సముద్ర ఆధారిత వస్తువులను ఎగుమతి చేసే 2వ అతిపెద్ద దేశంగా భారత్ ఉంది. పేదరికాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది. నేడు ఇండియన్స్ స్వదేశంలో, విదేశాల్లో తలెత్తుకుని నిలబడుతున్నారు. భారత్ విజయాలను సగర్వంగా చాటి చెబుతున్నారు. బ్రౌన్ ఎకానామీ నుంచి బ్లూ ఎకానమీగా మార్చడంపై దృష్టి సారించాం. అనేక గణాంకాలు సూచించే విధంగా వ్యాపారానికి అనుకూలమైన వాతావరణంతో సుపరిపాలన, వినూత్న దేశంగా భారత్ తన స్థానాన్ని కాపాడుకుంటూ వస్తోంది. ఇండో–పసిఫిక్ తీరాన్ని అభివృద్ధి చేయాల్సి ఉంది. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాం. అంతర్జాతీయ ఎగుమతుల పరంగా, భారత్ ర్యాంకు 2014లో 44వ స్థానంలో ఉండగా... 2023 నాటికి ఆ ర్యాంకు 22కు చేరుకుంది. 2022లో ప్రారంభించిన నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ కింద మానిటైజేషన్ కోసం 9 మేజర్ పోర్ట్‌లలో 31 ప్రాజెక్టులను గుర్తించాం. భారత్–



మిడిల్ ఈస్ట్–యూరోప్ కనెక్టివిటీ కారిడార్ అత్యంత ఆశాజనకమైన కనెక్టివిటీ ప్రాజెక్ట్‌లలో ఒకటి. ఈ కారిడార్ ద్వారా రవాణా సామర్థ్యాన్ని పెంచడం, లాజిస్టిక్ ఖర్చులను తగ్గించుకోవచ్చు. కొత్తగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. గ్రీన్‌హౌస్ ఉద్గారాలను తగ్గించవచ్చు. దక్షిణాసియా, పశ్చిమాసియా, యూరప్‌ల ఆర్థిక ఏకీకరణకు దారితీసే ఈ కారిడర్ భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా మారుతుంది. ఆయా ప్రదేశాల మధ్య కనెక్టివిటీని పెంచుతుంది" అని ఆమె పేర్కొన్నారు.

## కాశ్మీర్‌లో లోయలో పడిన బస్సు..

**- 55 మంది మృతి**

**శ్రీనగర్:** జమ్మూ కశ్మీర్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఘోర ప్రమాదానికి గురైంది. కిష్త్వాఢ్ నుంచి జమ్మూ వెళ్తున్న ఓ బస్సు లోయలోకి దూసుకెళ్లిన ఘటనలో 55 మంది మృతి చెందారు. మరో 19మంది గాయపడ్డారు. వీరిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు కేంద్రమంత్రి జితేంద్రసింగ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. జమ్మూలోని డోడా జిల్లాలో బటోత్–కిష్త్వాఢ్ జాతీయ రహదారిపై ఈ ఘోరం చోటుచేసుకుంది. ప్రయాణికులతో బుధవారం ఉదయం కిష్త్వాఢ్ నుంచి బస్సు బయలుదేరింది. ఈ క్రమంలో తృంగాల్–అస్సార్ ప్రాంతానికి చేరుకోగానే దాదాపు 300 అడుగుల లోయలో బస్సు జారిపడింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అక్కడి పరిస్థితులను ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. డోడాలో బస్సు దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతులకు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ.లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.



## నాలుగంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం

**- రెండో ఫ్లోర్ నుంచి కొడుకును విసిరేసిన తండ్రి**



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోని శకార్‌పూర్ ఏరియా లక్ష్మినగర్‌లో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. గత అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో నాలుగంతస్తుల భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో మొదలైన మంటలు క్రమంగా నాలుగో ఫ్లోర్ వరకు పాకాయి. ఈ ఘటనలో ఓ 55 ఏళ్ల వృద్ధురాలు ప్రాణాలు కోల్పోయింది. మరో 9 మంది తీవ్రగాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. భవనంలో చిక్కుకున్న 25 మందిని అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా వెలికి తీసుకొచ్చారు.
అయితే, రెండో అంతస్తులోని కమల్ తివారీ (40) కుటుంబం ఘటన జరిగినప్పుడు గాఢ నిద్రలో ఉంది. వెంటనే తేరుకుని బయటికి వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ మెయిన్‌డోర్ అప్పటికే మంటల్లో చిక్కుకుంది. దాంతో ఇంట్లో ఉన్న నీళ్లు చల్లి తమ పోర్షన్‌లోకి మంటలు రాకుండా అపేందుకు ప్రయత్నించారు. అరగంట ప్రయత్నించినా మంటలు తగ్గకపోగా మరింత పెరిగాయి. దాంతో వేరే దారిలేక కమల్ తివారీ తన మూడేండ్ల కొడుకు బ్లాంకెట్‌లో చుట్టి కిందకు విసిరేశాడు. అనంతరం 12 ఏళ్ల కొడుకును, భార్య ప్రియాంక (36)ను కిందకు దూకమని, ఆఖరికి తను కూడా దూకేశాడు. ఈ ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. కమల్ తివారీకి, అతని కొడుకులు ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, ప్రియాంక స్వల్ప గాయాలతో తప్పించుకుంది. తీవ్రంగా గాయపడిన ముగ్గురిలో కమల్ తివారీ బ్లాంకెట్‌లో చుట్టి విసిరేసిన చిన్న కొడుకు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

## ఢిల్లీ-దర్భంగా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

**- రైలు నుంచి దూకేసిన ప్రయాణికులు**



**లఖ్‌నవూ :** ఉత్తర్ ప్రదేశ్‌లోని ఓ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రాణ భయంతో ట్రైన్‌లో నుంచి బయటకి దూకేశారు. ఈ ఘటనలో ఓ స్లీపర్ కోచ్ పూర్తిగా కాలిపోయినట్లు తెలుస్తోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీ – దర్భంగా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఉత్తర్ ప్రదేశ్‌లోని సరాయ్ భూపత్ స్టేషన్ గుండా వెళుండగా అకస్మాత్తుగా ఓ స్లీపర్ బోగీలో మంటలు చెలరేగాయి. స్టేషన్ మాస్టర్ మంటల్ని గమనించి రైల్వే సిబ్బందికి సమాచారం అందించాడు. అప్రమత్తమైన అధికారులు ఇటావాలో ట్రైన్‌ని నిలిపేశారు. అప్పటికే కోచ్ మొత్తానికి మంటలు అంటుకున్నాయి. ప్రాణ భయంతో ప్రయాణికులు వెంటనే అందులోంచి బయటకి దూకేశారు.

చిక్కుకున్న వారిని సహాయక సిబ్బంది బయటకి తీశారు. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదని అధికారులు తెలిపారు.రైలులో సామర్థ్యానికిమించి ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. అగ్నిమాపకదళ సిబ్బంది మంటల్ని అదుపులోకి తీసుకువచ్చారు. అయితే ఘటనకు కారణాలేంటో ఇంకా తెలియరాలేదు. భారతీయ రైల్వే శాఖలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు ట్రైన్ జర్నీ భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

### ఢిల్లీలో అధికారంలోకి రాగానే

# కులగణనపైనే తొలిసంతకం : రాహుల్ గాంధీ



**బేమేతరా :** దేశవ్యాప్తంగా కులగణన జరగాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈ అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తోంది. దీనిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి స్పష్టత ఇచ్చారు. ఢిల్లీలో తమ ప్రభుత్వం ఏర్పడగానే కులగణనపైనే తొలి సంతకం చేస్తామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తీసుకోనున్న అత్యంత విప్లవాత్మక చర్యగా దీనిని ఆయన అభివర్ణించారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సిద్ధమైన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బేమతరా జిల్లాలో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ, ఛత్తీస్‌గఢ్‌లో తమ ప్రభుత్వం ఏర్పడితే కుల సర్వే జరిపిస్తామని హామీ ఇచ్చారు. "ఓబీసీలకు హక్కులు ఇవ్వాల్సి వచ్చినప్పుడు, ఓబీసీలే లేరని వాళ్లు (బీజేపీ) చెబుతుంటారు. ఓబీసీలు ఉన్నారు. ఎంతమంది ఉన్నారనేది బయటకు రావాలి. అది 10 శాతం, 20 శాతం లేదా 60 శాతం కావచ్చు. జనాభాలో ఓబీసీల పార్టిసిపేషన్ చాలా ఉంది. నరేంద్ర మోదీ చేసినా చేయకపోయినా ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల సర్వేను మేము జరిపిస్తాం. ఢిల్లీలో మా ప్రభుత్వం వస్తే కులగణనపైనే తొలిసంతకం చేస్తాం" అని రాహుల్ అన్నారు. దేశంలో ఓబీసీలు, దళితులు, గిరిజనుల నిజమైన జనాభా ఎంత ఉందే తెలిస్తే, వారి నిజమైన శక్తి ఏమిటో వెలుగు చూస్తే దేశంలో గణనీయమైన మార్పు వస్తుందని, జనగణన చేపడితే స్వాతంత్ర్య వచ్చిన తర్వాత తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం ఇదే అవుతుందని రాహుల్ అన్నారు.

ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ, రాష్ట్రంలోని మహిళలందరికి ఆర్థిక సాయం కింద వారి అకౌంట్లలో ఏటా రూ.15,000 జమ అవుతాయని చెప్పారు. కేజీ నుంచి పీజీ వరకూ విద్యార్థులందరికీ ఉచిత విద్య అందించాలనే చారిత్రక నిర్ణయాన్ని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం తీసుకుందని చెప్పారు. కాగా, ఛత్తీస్‌గఢ్ అసెంబ్ల రెండో విడత పోలింగ్ నవంబర్ 17న జరుగనుంది. తొలి విడత పోలింగ్ ఈనెల 7న ముగిసింది. రాజస్థాన్‌లో నవంబర్ 25న పోలింగ్ జరుగుతుంది. ఈ రెండు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ అధికారంలో ఉంది. గత ఎన్నికల్లో ఛత్తీస్‌గఢ్‌లో 90 స్థానాలకు 68 స్థానాలు కాంగ్రెస్ గెలుచుకుని అధికారంలోకి వచ్చింది. బీజేపీ 15 సీట్లకు పరిమితమైంది. రాజస్థాన్‌లోని 200 స్థానాల్లో కాంగ్రెస్ 99 సీట్లు గెలుచుకుని బీఎస్పీ, స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీజేపీ 73 సీట్లకు పరిమితమైంది.

# సీఎం శివరాజ్ ప్రచారాన్ని నిలిపేసిన కేంద్ర ఎన్నికల సంఘం



**భోపాల్:** మధ్యప్రదేశ్‌లో ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని కేంద్రం ఎన్నికల సంఘం నిలిపేసింది. శుక్రవారం పోలింగ్ ఉన్నందున బుధవారం సాయంత్రం 6 గంటల తర్వాత ప్రచారానికి అనుమతి లేదని ఈసీ నిబంధనలు కచ్చితంగా చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సాయంత్రం 6 గంటలు కావస్తున్నా సీఎం తన ప్రచారాన్ని ఇంకా ముగించకపోవడంతో ఈసీ అధికారులు అడ్డుకుని నిలిపేశారు.

బుధవారం సాయంత్రం 5 గంటలు దాటినా సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ ఇంకా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ నేతలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దాంతో సీఎం ప్రచారం జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్న ఈసీ అధికారులు క్యాంపెయిన్‌ను నిలిపివేయాలని ఆదేశించారు. సాయంత్రం 6 గంటల తర్వాత ప్రచారానికి సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు కనిపించకూడదని ఆదేశాల్లో పేర్కొన్నారు. కాగా, మధ్యప్రదేశ్‌లో ఈ నెల 17న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. మొత్తం 230 స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. గత ఎన్నికల్లో అక్కడ కాంగ్రెస్ పార్టీ గెలిచింది.
కమల్‌నాత్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యింది. అయితే సీఎం పదవిని ఆశించి భంగపడ్డ యువ నాయకుడు జ్యోతిరాధిత్య సింధియా తన వర్గానికి చెందిన 22 మంది ఎమ్మెల్యేలతో కలిసి బీజేపీ పంచన చేరారు. దాంతో కమల్‌నాథ్ సర్కారు కూలిపోయి, శివరాజ్‌సింగ్ చౌహన్ సీఎంగా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటయ్యింది. సింధియాకు మంత్రి పదవికి దక్కింది.

# ఆరేళ్ల తర్వాత అమెరికా పర్యటనలో జిన్‌పింగ్

## బైడెన్‌తో కీలక భేటీ



చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ దాదాపు ఆరేళ్ల తర్వాత అమెరికాలో అడుగుపెట్టారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో జిన్‌పింగ్ అమెరికాకు రావడం ఆసక్తికరమైన పరిణామం అని చెప్పుకోవాలి. శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగే ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్ సమ్మిట్‌లో జిన్‌పింగ్ పాల్గొనున్నారు. ఈ సమ్మిట్ తర్వాత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తోనూ జిన్‌పింగ్ భేటీ కానున్నారు. దాదాపు 4గంటల పాటు ఇరువురు నేతల మధ్య సమావేశం ఉంటుందని, ఇందులో అమెరికా-చైనా మధ్య ఉద్రిక్తతలను తగ్గించడంపై దృష్టి సారించనున్నట్లు వాయిస్ ఆఫ్ అమెరికా తెలిపింది

డ్రాగన్ కంట్రీ అధినేత జిన్ పింగ్ చాలా ఏళ్ల తర్వాత అమెరికా పర్యటనకు వెళ్లారు. శాన్‌ఫ్రాన్సిస్కో వేదికగా ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార మండలి శిఖరాగ్ర సదస్సు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సదస్సుకు యూఎస్ ప్రెసిడెంట్ జో బైడెన్ ఆహ్వానం మేరకు జిన్‌పింగ్ అగ్రరాజ్యం వెళ్లారు. జిన్‌పింగ్‌కు అమెరికా మంత్రులు, ఉన్నతాధికారులు సైనిక లాంఛనాలతో గ్రాండ్ వెల్ కమ్ చెప్పారు. ఇక, అమెరికా- చైనా దేశాల మధ్య సంబంధాలు పతనం అవుతున్న వేళ జిన్‌పింగ్ అమెరికా పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. మంగళవారం సాయంత్రం ఆయన శాన్‌ఫ్రాన్సిస్కోలో అడుగుపెట్టారు. జిన్‌పింగ్ సుమారు ఆరేళ్ల తర్వాత అమెరికా పర్యటకు వెళ్లడం ఇదే మొదటి సారి. చివరిసారిగా ఆయన 2017లో అగ్రరాజ్యంలో పర్యటించారు.

శాన్‌ఫ్రాన్సిస్కోలో జరుగుతున్న ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార సదస్సుకు జో బైడెన్ ఆహ్వానం మేరకు జిన్‌పింగ్ వెళ్లారు. ఈ సమావేశం తర్వాత కాలిఫోర్నియాలో అమెరికా అధినేత జో బైడెన్- చైనా ప్రెసిడెంట్ జిన్‌పింగ్ భేటీ కానున్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం, తైవాన్ అంశాలతో పాటు రెండు దేశాల మధ్య కొనసాగుతున్న వివాదాలపై ఈ ఇద్దరు చర్చించనున్నట్లు తెలుస్తుంది.. అమెరికా, చైనా దేశాల మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు, మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ పోరు నేపథ్యంలో బైడెన్, జిన్‌పింగ్ భేటీ కానుండటం ప్రాధాన్యం సంతరించుకున్నది. అయితే వీరి భేటీలో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం అంశం చర్చకు వస్తుందా..? లేదా..? అనే విషయంలో వైట్‌హౌస్ స్పష్టత ఇవ్వలేదు. కాగా, ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అమెరికా పూర్తి మద్దతు ప్రకటిస్తున్నది. ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతానికి.. అపోహలను తొలగించుకునేందుకు ఈ సమావేశం ఉపయోగపడుతుందని అమెరికా-చైనా దేశాలు భావిస్తున్నాయి. మరోవైపు డ్రాగన్ దేశం చైనా పాలస్తీనీయులకు మద్దతుగా వ్యాఖ్యలు చేసింది. ఇజ్రాయెల్‌కు తమ దేశాన్ని రక్షించుకునే హక్కు ఉందని, అయితే అది అంతర్జాతీయ మానవతా చట్టాల పరిధికి లోబడి మాత్రమే ఉండాలని చైనా సూచించింది. అంతేగాక పాలస్తీనాను స్వతంత్ర దేశంగా మార్చడమే ఈ యుద్ధానికి ఏకైక పరిష్కారమని ఇటీవల డ్రాగన్ పునరుద్ఘాటించింది.

# పాకిస్థాన్‌లో 5.2 తీవ్రతతో మరో భూకంపం..




పాకిస్థాన్‌లో బలమైన భూ కంపం సంభవించింది. ఉద యం 5.35 గంటలకు సంభ వించిన ఈ భూకంపం తీవ్రత 5.2గా నమోదైంది. దీని కేం ద్రం 18 కిలోమీటర్ల లోతులో ఉంది. పాకిస్థాన్‌లో గత నాలుగు రోజుల్లో రెండో సారి భూమి కంపించింది. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు. భూకంపం గురించి తెలిసిన వెంటనే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చారు. పాకిస్థాన్‌లో శనివారం కూడా భూకంపం వచ్చిన సంగతి తెలిసిందే. సాయంత్రం 6:06 గంటలకు సంభవించిన ఈ భూకంపం తీవ్రత 4.1గా నమోదైంది. భూమి లోపల ప్లేట్లు ఢీకొనడం వల్ల భూకంపాలు సంభవిస్తాయి. మన భూమి 12 టెక్టో నిక్ ప్లేట్లపై ఉందని జియాలజీ నిపుణులు చెబుతున్నారు. ఈ పలకలు ఢీకొన్నప్పుడు వెలువడే శక్తిని భూకంపం అంటారు. భూమి కింద ఉన్న ఈ ప్లేట్లు చాలా నెమ్మదిగా తిరుగుతూ ఉంటాయి. ప్రతి సంవత్సరం ఈ ప్లేట్లు వాటి స్థలం నుండి 4-5 మి.మీ. ఈ సమయంలో కొన్ని ప్లేట్లు ఇతరుల నుండి దూరంగా ఉంటాయి. మరికొన్ని వాటి క్రిందకు జారిపోతాయి. ఈ సమయంలో ప్లేట్లు ఢీకొనడం వల్ల భూకంపం సంభవిస్తుంది.

# బంగ్లాదేశ్‌లో జనవరి 7న ఎన్నికలు



2024 జనవరి 7న బంగ్లాదేశ్‌లో ఎన్నికలు నిర్వహిస్తామని ఆ దేశ ప్రధాన ఎన్నికల కమిషనర్ కాజీ హబీబుల్ అవల్ బుధవారం సాయంత్రం ఢాకాలో ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటిం చారు. రాత్రి 7:00 గంటలకు దేశ ప్రజలను ఉద్దేశించి టెలివిజన్ ప్రసంగంలో, CEC ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం, ఎన్నికల ఆశావహులు నవంబర్ 30లోగా తమ నామినేషన్ పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించు కోవడానికి చివరి తేదీ డిసెంబర్ 17న నిర్ణయించబడింది. అభ్యర్థులు డిసెంబర్ 18 నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించవచ్చు అని తెలిపారు. దేశవ్యాప్తంగా 42,103 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం 11,96,91,633 మంది ఓటర్లు 12వ సాధారణ ఎన్నికల్లో తమ ఓటు హక్కును కలిగి ఉంటారు అని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేస్తూ, అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల్లో పాల్గొనాలని అవల్ కోరారు.

# గాజాలో పిల్లలను చంపడం ఆపండి: ట్రూడో



హమాస్-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం విధ్వంసం సృష్టించింది. గాజాలో పిల్లలను చంపడం ఆపండి అని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఇజ్రాయెల్‌పై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఈ యుద్ధంలో చాలా మంది అమాయకులు చనిపోయారు. ఇందులో పిల్లలు కూడా ఉన్నారు. గాజాలో మహిళలు, పిల్లల హత్యలకు ఇజ్రాయెల్ కారణమని ట్రూడో ఆరోపించారు. గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అయిన అల్ షిఫా ఆస్పత్రిని ఇజ్రాయిల్ సైన్యం చుట్టుముట్టింది. అలాగే ఈ హత్యలను వీలైనంత త్వరగా ఆపాలని డిమాండ్ చేశారు. కెనడా ప్రధాని చేసిన ఈ ప్రకటనపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ట్విట్టర్ వేదికగా స్పందించారు. గాజాలో సంభవించిన మరణాలకు హమాస్ బాధ్యత వహి స్తుందని, ఇజ్రాయెల్ కాదన్నారు. యుద్ధ నేరానికి పాల్పడుతోంది హమాస్ అని, ఇజ్రాయిల్ దాని, దీనికి హమాస్ బాధ్యత వహించాలని, పౌరుల వెనక దాక్కుని, ప్రజల్ని లక్ష్యంగా చేసుకుంటున్న హమాస్ అనాగరికతను ఓడించడానికి నాగరిక శక్తులు ఇజ్రాయిల్‌కి మద్దతు ఇవ్వాలని ప్రధాని నెతన్యాహు కోరారు. గాజా స్ట్రిప్ ప్రపంచంలోనే అత్యధిక జనసాంద్రత ఉన్న ప్రాంతం. ప్రస్తుతం ఇజ్రాయిల్ హమాస్ తీవ్రవాదులే లక్ష్యంగా గాజా పై ఇజ్రాయిల్ దాడులు చేస్తోంది. ఇప్పటికే ఈ దాడుల్లో పాలస్తీనియన్లు 11 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. 1.5 మిలియన్ల మంది నిరాశ్రయులయ్యారు. వీటిపై మాట్లాడిన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో, ఇజ్రాయిల్ ప్రభుత్వం సంయమనం పాటించాలని, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, వైద్యులు, కుటుంబసభ్యులు, ప్రాణాలతో బయటపడిన వారి సాక్ష్యాలను మేము వింటున్నాము అని ట్రూడో అన్నారు. ఈ హత్యలని ప్రపంచం చూస్తోందని అన్నారు. హమాస్ చెరలో ఉన్న ఇజ్రాయిల్ పౌరులను వెంటనే వదిలేయాలని కెనడా ప్రధాని కోరారు.

# కెనడాలో మళ్లీ రెచ్చిపోయిన ఖలిస్థానీలు..

### హిందువులే లక్ష్యంగా దీపావళి వేడుకల్లో ఉగ్రవాదుల దాడి

కెనడాలో మరోసారి ఖలిస్థానీ ఉగ్రవాదులు రెచ్చిపోయారు. ఆ దేశ ప్రభుత్వం కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నది. హిందువులే లక్ష్యంగా దీపావళి రోజు వారిపై దాడులకు తెగబడ్డారు. ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్యలో భారత్ ప్రమేయం ఉన్నట్లు కెనడా ప్రధాని ట్రూడో వ్యాఖ్యలు చేయడంతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

కెనడాలో ఖలిస్థానీ తీవ్రవాదం రోజురోజుకు పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే భారత్‌కు వ్యతిరేకంగా ఆ దేశంలో ప్రదర్శ నలు, నిరసనలు, దాడులతో భయోత్పాతాన్ని సృష్టిస్తు న్నారు. ఇటీవల ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య.. ఆ తర్వాత భారత్, కెనడా మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు పెరగడం కూడా ఖలిస్థానీ మద్దతుదారు లకు ఆయుధంగా మారింది. ఈ క్రమంలోనే మరిన్ని దాడులకు పాల్పడుతున్నారు. తాజాగా కెనడాలోని హిందువులు దీపావళి వేడుకలు జరుపుకుంటుండగా.. ఖలిస్థానీ వేర్పాటు వాదులు దాడులకు పాల్పడ్డారు. ఖలిస్థానీ అనుకూల నినాదాలు చేశారు.

కెనడాలోని బ్రాంప్టన్ నగరంలో జరిగిన దీపావళి వేడుకల్లో ఈ ఘటన చోటు చేసుకుంది. గుంపుగా



వచ్చిన ఖలిస్థానీ మద్దతుదారులు హిందువులతో ఘర్షణకు దిగారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఖలిస్థానీ జెండాలతో వచ్చిన ఓ గుంపు దీపావళి వేడుకల్లోకి ప్రవేశించింది.

వారి వద్ద ఉన్న వస్తువులను అక్కడ ఉన్న హిందువు లపైకి విసిరి నానా హంగామా చేశారు. దీనికి సంబం ధించిన దృశ్యాలను అక్కడే ఉన్న కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్‌గా మారింది. ఈ ఘటన మాల్టన్‌లోని వెస్ట్‌వుడ్ మాల్‌లో జరిగింది. ఈ క్రమంలోనే అక్కడ ఉన్న పోలీసులు జనాలను వెనక్కి వెళ్లమని చెప్పడం ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అయితే కెనడాలో ఉన్న భారతీయుల భద్రత, వారిపై జరుగుతున్న దాడులను ఆపేందుకు ప్రయత్నాలు చేయాలని కెనడాకు భారత్‌కు చెప్పిన కొన్ని రోజులకే ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం. భారతీయులపై కొనసాగుతున్న హింస, ప్రార్థనా స్థలాలు, మైనారిటీలపై జాతి పరమైన దాడు లు, ద్వేషపూరిత నేరాలు, ప్రసంగాలు చేయడం భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను దుర్వినియోగం చేయడాన్ని నిరో ధించాలని కెనడాకు భారత్ చెప్పింది. ఇప్పటికే ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య భారత్, కెనడాల మధ్య దౌత్య ఉద్రిక్తలు భారీగా పెరిపో యాయి. ఈ ఘటనతో మరోసారి పరిస్థితులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఖలిస్థానీ జెండాలతో వచ్చిన ఖలిస్థానీలు భారీగా నినాదాలు చేస్తూ విధ్వంసం సృష్టించారు. సంతోషంగా దీపావళి పండుగ చేసుకుంటున్న హిందువులపై రాళ్లు విసిరారు. ఈ ఘటన చూసిన పోలీసులు మౌనంగా ఉండడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. మిసిసాగా సిటీ కౌన్సిలర్ కరోల్ పర్రిష్ మాట్లాడుతూ, పోలీసుల స్పందన దారుణంగా ఉందని, దీన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు.